ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

30-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 360, పేజీలు : 10+4 వెల : 6.50





ఆటలో

అండర్19 మహిళల టి-20 ప్రపంచకప్ విజేత భారత్



## ఎఎస్‌ఐ కాల్పుల్లో ఒడిశా మంత్రి మృతి

### ఛాతీలోకి దూసుకెళ్లిన బుల్లెట్లు

### చికిత్స పొందుతూ కిషోర్‌దాస్ మృతి

**భువనేశ్వర్, జనవరి 29:** ఎఎస్‌ఐ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఒడిశా ఆరోగ్యశాఖమంత్రి నబకిషోర్‌దాస్ మృత్యువుతో పోరాడ్తూ తుదిశ్వాస విడిచారు. ఝార్‌సుగుద జిల్లా బ్రజ్‌రాజ్‌నగర్ లోని గాంధీ స్క్వేర్‌లో ఆదివారం ఉదయం నబ కిషోర్‌దాస్‌పై ఆ రాష్ట్రానికి చెందిన ఎఎస్‌ఐ కాల్పులు జరిపాడు. ఓ సమావేశంలో పాల్గొనేం దుకు మంత్రి కారులో నుంచి దిగగానే ఎఎస్‌ఐ తుపాకీ తీసి నాలుగైదు రౌండ్లు కాల్పులు జరిపా డు. కిషోర్‌దాస్ ఛాతీలోకి బుల్లెట్లు దూసుకుపో యాయి. అధికారులు వెంటనే ఆయణ్ని ఆస్పత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండ టంతో భువనేశ్వర్‌లోని అపోలో ఆస్పత్రికి తర లించారు. అక్కడే ఆయన ఐసియులో చికిత్స పొందుతూ తుదిశ్వాస

≫2

## టాప్ సిఎం నవీన్

### రెండు మూడు స్థానాల్లో కేజ్రీవాల్, మమత..

### తాజా సర్వేలో వెల్లడి



**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశంలోని 30రాష్ట్రాల్లో ఉత్తమ, పరిపాలనా దక్షత కలిగిన సిఎంలను ఎంపికచేసే సర్వేలో ఒడిశాకు చెందిన నవీన్‌పట్నాయక్ ముందువరుసలో ఉన్నారు. ఈ 30 రాష్ట్రాల్లోను 14 రాష్ట్రాలు భారతీయ జనతాపార్టీ సొంతంగాను లేదా మిత్రపక్షా లసాయంతోప్రభుత్వాల్లో నడు స్తోంది. తాజాగా ఇండియా టుడే, సిఓటర్ మూడ్ ఆఫది నేషన్ పోల్ సర్వే లో పందిమంది ముఖ్యమంత్రుల్లో ఆరుగురిపట్ల అత్యంత ఎక్కువ సంతృ ప్తితో ఉన్నట్లు తేలింది. బిజెపి చెందిన రాష్ట్రాల సిఎంల పనితీరుపై సంతృప్తి వ్యక్తం అవుతోంది. ఆ తర్వాత బిజెపి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పాలిస్తున్న మూడు రాష్ట్రాల్లో బిజెపి జూనియర్‌భాగస్వామిగా ఉంది. ఇవి కూడా టాప్ రెండుస్థానాల్లో ఉన్నాయి. ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్ మొదటిస్థానంలో ఉంటే ఆయ న ప్రాంతీయ పార్టీ బిజుజనతాదళ్‌ను కొనసాగిస్తు న్నారు. ఢిల్లీ సీఎం ఆమ్ ఆద్మీపార్టీ సుప్రీమో అరవింద్ కేజ్రీవాల్‌రెండోస్థానంలో ఉన్నాడు. రాష్ట్రంలో ఆయనకు బహుళ మెజార్టీ ఉన్నట్లు తేలింది. 69.2 శాతంమంది ఆయన పనితీరుపట్ల సంతృప్తిని వ్యక్తంచేసారు. అదే కేజ్రీవాల్‌కు ఆగస్టులోనిర్వహించిన సర్వేలో 58.9శాతం మాత్రమే రేటింగ్‌వచ్చింది. ఇక ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో బిజెపి పరంగా యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ పనితీరుపట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం అయింది. పశ్చిమబెంగాల్

≫2

## తాజా బడ్జెట్‌ను ఇంకా ఆమోదించని గవర్నర్!

### తమిళిసైపై కోర్టుకు సర్కార్

### నేడు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి29:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మధ్య ఏర్పడిన గ్యాప్ మరింత పెరుగు తోంది. ఫిబ్రవరి 3న అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఇంకా ఆమోదం తెలుపలేదు. దీంతో గవర్నర్ బడ్జెట్ ప్రవేశపెట్టడాన్ని ఆమోదించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించేందుకు సన్నద్ధమైంది. గవర్నర్ తీరును సవాల్ చేస్తూ సోమవారం హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం లంచ్ మోషన్ పిటీషన్ దాఖలు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు సీనియర్ కౌన్సిల్ దుశాంత్ దవే హైకోర్టులో వాదనలు వినిపించనున్నారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు అనుమతించాలని కోరుతూ 10 రోజుల

≫2

# పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం బహిష్కరణ



ఆదివారం ప్రగతిభవన్‌లో ఎంపీలతో సమావేశమైన ముఖ్యమంత్రి కెసిఆర్

### బిఆర్ఎస్ పార్టీ నిర్ణయం

### గవర్నర్ తీరుపై ఆగ్రహం

### ప్రమాదకర ఆర్థిక విధానాలపై ఉభయ సభల్లో గొంతెత్తాలని పార్టీ ఎంపీలకు పిలుపు

### కేంద్రం చేస్తున్న తప్పులను ప్రజల దృష్టికి తెండి

### విభజన హామీలపై ప్రశ్నించండి

### బిఆర్ఎస్ ఎంపీలకు దిశానిర్దేశం చేసిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి29:** పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దురదృష్టకర విధానాలతో దేశంలో పరిస్థితులు రోజు రోజుకు దిగ జారుతున్నాయని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను,పార్లమెంటరీ బడ్జెట్ సమావేశాల్లో ఎండగట్టాలని బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. పార్లమెంటు జరిగినన్ని రోజులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, రాష్ట్రంతో పాటు దేశంలోని ప్రజా సమస్యలపై గొంతుని వినిపిస్తూ కేంద్రం చేస్తున్న తప్పులను దేశం దృష్టికి తీసుకురావాలని సిఎం అన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామిక పంథాలో వీలయినన్ని అన్ని మార్గా లను అనుసరించి కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టాలని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. ఈ దిశగా బిఆర్ఎస్ పార్టీతో కలిసి వచ్చే పార్టీలను కలుపుకుని కేంద్రాన్ని ఉభయ సభల్లో నిలదీయాలని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. ఆదివారం ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ అధినేత,సిఎం కెసిఆర్ అధ్య క్షతన బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. దాదాపు నాలుగు గం టలకు పైగా సాగిన సమావేశం అనేక అంశాలను చర్చించింది. కేంద్రం అనుస రిస్తున్న నిర్లక్ష్యపూరిత,ప్రమాదకర విధానాల వల్ల దేశ భవిష్యత్తుకు తీరని నష్టం వాటిల్లుతున్నదని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది. సిఎం కెసిఆర్ మాట్లాడు తూ 'కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశ సమగ్రతకు అభివృద్ధికి ఆటంకాలుగా మారినాయి. ఇది దురదృష్టకరం. దేశ ప్రజలు తమ కష్టార్జితంతో కూడబెట్టుకుంటున్న సంపదనంతా అప్పనంగా తమ కార్పొరేట్ స్నేహితులకు కట్టబెడుతున్నారు. తమకు అనుకూల కార్పొరేట్ శక్తుల పట్ల కేంద్ర ప్రభుత్వం ప్రేమ కురిపిస్తూ లక్షలాది కోట్ల రూపాయల రుణాలను రద్దు చేస్తు న్నద'ని వివరించారు. ఎల్ఐసి వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఆదానీ వంటి బడా వ్యాపారవేత్తలకు వాటాలను అప్పనంగా కట్టబెడుతున్నది. వారి కంపె నీల డొల్లతనం బైటపడుతూ వారి షేర్ల విలువ హఠాత్తుగా పడిపోతూ

≫7

## గుజరాత్ పంచాయతీ పరీక్ష పేపర్ లీక్

### హైదరాబాద్‌లో ముగ్గురి అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి29:** గుజరాత్ పంచాయతీ సర్వీస్ సెలెక్షన్ బోర్డు పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంలో ముగ్గురు నిందితులను హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. గుజరాత్ ప్రభుత్వం నిర్వహిస్తున్న పంచాయతీ రాజ్ క్లర్క్ పరీక్ష ప్రశ్నాపత్రం హైదరాబాద్‌లో లీకైంది. సంగారెడ్డి జిల్లా ఐడిఏ బొల్లారంలోని కేఎల్ హైటెక్ ప్రింటింగ్ ప్రెస్ నుంచి పేపర్ లీక్ అయినట్లు పోలీసులు గుర్తించారు. గుజరాత్ పం చాయతీరాజ్ శాఖలో క్లర్క్ నియామకాల కోసం ఆదివారం ఉదయం పరీక్ష నిర్వహించాల్సి ఉం డగా, రెండు గంటల ముందే క్వశ్చన్ పేపర్ బయటకి వచ్చింది. సామాజిక మాధ్యమాల్లో పేపర్ లీక్ అయింది. దీంతో గుజరాత్ ప్రభుత్వం పరీక్షను నిలిపివేసింది. పంచాయతీరాజ్ విభాగం జూనియర్ క్లర్క్ నియామకాల కోసం ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. అయితే, ప్రశ్నా పత్రా ల ముద్రణ బాధ్యతను తెలంగాణ,

≫2



2లో

శ్రీనగర్ లాల్‌చౌక్‌లో జెండా ఎగరేసిన రాహుల్

నేడు భారీ బహిరంగసభతో జోడోయాత్ర ముగింపు



## కేంద్ర కేబినెట్‌లో మార్పులు, చేర్పులు!

### కొందరు కొత్తవారికి అవకాశం!

**న్యూఢిల్లీ, జనవరి 29:** కేంద్ర మంత్రివర్గంలో భారీ మార్పులకు కసరత్తులు జరుగుతు న్నాయి. బడ్జెట్ సమావేశాలకు ముందే ఈ భారీ కసరత్తులు ఉంటాయని బిజెపి శ్రేణు ల్లో భారీ ఎత్తున ప్రచారం జరుగుతోంది. అలాగే మిత్రులను మంత్రి మండలిలోకి ఆహ్వానించే ఆలోచనల్లో పలు శాఖల్లోకూడా భారీ మార్పులు జరుగుతాయని అంచనాలు న్నాయి. నాలుగుశాఖల మినహా మిగతా శాఖల్లోనే మార్పులుంటాయని చెపుతున్నా రు. కొందరు మంత్రులు, సహాయ మంత్రు లకుసైతం ఉద్వాసన తప్పదన్న అంచనా లకు బిజెపి జాతీయ కార్యవర్గంలో గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే వారికి పరోక్షంగా హైకమాండ్ సంకేతాలిచ్చిందని తెలుస్తోంది. త్వరలో అసెంబ్లీఎన్నికలు జరిగే ఐదురాష్ట్రాలకు ఈసారి కేంద్ర కేబి నెట్‌లో ప్రాతినిధ్యం కల్పించేందుకు బిజెపి హైకమాండ్‌యోచిస్తోంది. తెలంగాణనుంచి మరొకిరిక కేబినెట్‌లో ఛాన్స్ తప్పక ఇస్తారని అంచనా. రాష్ట్రంలో ఇపుడు బిజెపి వర్సెస్ బిఆఆర్ఎస్ అన్నట్లుగా

≫2

## ఏడు ప్రశ్నల మార్కులు కలిపిన రాష్ట్ర పిఆర్‌బి

### ఉత్తీర్ణులైన వారికి ఫిబ్రవరి 15 నుంచి దేహదారుఢ్య పరీక్షలు

### హైకోర్టు ఆదేశాల అమలుకు బోర్డు కీలక నిర్ణయం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి29:** ఎస్ఐ,కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్ష ఫలితాల విషయంలో హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని తెలంగాణ స్టేట్ లెవల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు(టిఎస్ఎల్‌పీఆర్‌బి) నిర్ణయించింది. బహుళ సమాధాన ప్రశ్న విషయంలో హైకోర్టు ఆదేశాల ప్రకారం తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఏడు ప్రశ్నల మార్కుల కారణంగా గతంలో ఫెయిల్ అయిన వారు తాజాగా కోర్టు ఆదేశాల ప్రకారం ఉత్తీర్ణులయ్యారు. ప్రిలిమ్స్‌లో 7 ప్రశ్నల విషయంలో కొందరు అభ్యర్థులు హైకోర్టు ను ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎస్ఐ,కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షలో బహుళ సమాధాన ప్రశ్నల విషయంలో అందరికీ మార్కులు కలపాలన్న హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని బోర్డు నిర్ణయించింది. కోర్టు ఆదేశాల ప్రకారం ఉత్తీర్ణులైన వారికి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకోసం అప్పుడు ఉన్న హాల్ టికెట్ నంబర్లతో లాగిన్ అయ్యేందుకు అవకాశం కల్పించారు. ఈనెల 30 నుంచి వెబ్‌సైట్‌లో లాగిన్ అయి దేహదారుఢ్య పరీక్ష కోసం పార్ట్-2 అప్లికేషన్ సబ్‌మిట్ చేయాలని పోలీసు నియామక బోర్డు తెలిపింది. ప్రస్తుతం ప్రిలిమినరీలో ఉత్తీర్ణులై ఇప్పటికే దేహదారుఢ్య పరీక్ష పూర్తి చేసిన వారికి అవసరం లేదని స్పష్టం చేశారు. దేహ దారుఢ్య పరీక్షలో క్యాలిఫై అవ్వని వారి గురించి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పోలీసు నియామక బోర్డు తెలిపింది. కోర్టు ఆదేశాల ప్రకారం ప్రిలిమినరీలో ఉత్తీర్ణులైన వారు ఫిబ్రవరి 1న ఉదయం 8 గంటల నుంచి 5వ తేదీ రాత్రి 10 గంటల వరకు పార్ట్-2 అప్లికేషన్ సమర్పించేందుకు అవకాశం కల్పించారు. ఫిబ్రవరి 8 ఉదయం 8 గంటల నుంచి 12వ తేదీ రాత్రి 10

≫2



ఆదివారం హైదరాబాద్‌లో వైద్య, ఆరోగ్య శాఖ వార్షిక నివేదిక విడుదల చేస్తున్న మంత్రి హరీష్ రావు

## 'ఆరోగ్యం'లో అగ్రస్థానానికి..

### ఎంఎంఆర్‌లో మూడోస్థానం

### జరిగిన తప్పులు మళ్లీ చేయకుండా చర్యలు

### 27,500 పడకలకు ఆక్సిజన్ ఏర్పాటు

### వైద్య, ఆరోగ్య శాఖ వార్షిక నివేదిక విడుదల చేసిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం వైద్య, ఆరోగ్య రంగంలో దేశంలో అగ్రభాగన ఉందని.. 2022లో వైద్యరంగంలో చేపట్టిన పను లకు కేంద్ర సంస్థల ద్వారా అవార్డులను సైతం సొంతం చేసుకున్నామని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ఎంఎంఆర్‌లో దేశంలో 3వ స్థానంలో ఉన్నామని.. దానిని మొదటిస్థానంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నామని మంత్రిస్పష్టం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ 2022కు సంబంధించిన నివేదికను మంత్రి ఆదివారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఐడీసీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిష్ణనర్ శ్వేత మహంతి, పబ్లిక్‌హెల్త్‌డైరక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ నివేదికలు తమ పనితీరుకు నిదర్శనం మాత్రమే కాదని.. సమీక్షించుకుని పనితీరును మెరుగు పరుచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. హెల్త్ ఫర్ ఎవ్రీ ఏజ్..హెల్త్ ఎట్ ఎవ్రీ స్టేట్ నినాదంతో ముందుకు సాగనుననట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీ స్సులతో 2022లో అద్భుతకార్యక్రమం చేపట్టామని..ఆశాలు మొద లు హెల్త్ సెక్రటరీ వరకు టీమ్‌గా పనిచేశామన్నారు. ఈ ఏడాది

≫2

7లో

## అంతర్జాతీయ సమావేశాలకు ఐటి మంత్రి కెటిఆర్



ఆదివారం న్యూఢిల్లీలోని విజయ్‌చౌక్‌లో జరిగిన రిపబ్లిక్ వేడుకల ముగింపులో జవాన్ల బీటింగ్ రిట్రీట్ దృశ్యం



ఆదివారం శ్రీనగర్‌లో కొనసాగిన జోడోయాత్రలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ

## శ్రీనగర్ లాల్‌చౌక్‌లో జెండా ఎగరేసిన రాహుల్

### నేడు భారీ బహిరంగసభతో జోడోయాత్ర ముగింపు

**శ్రీనగర్, జనవరి 29:** భారత్‌జోడో యాత్రముగింపు సందర్భంగా చివరిదశకు చేరుకున్న రాహుల్‌గాంధీ తన జోడోయాత్రలోభాగంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్ ప్రాంతంలో జాతీయ జెండాను ఎగురవేసారు. ఆదివారం తన చిట్టచివరిరోజు పాదయాత్రను కొనసాగించిన రాహుల్‌గాంధీ నగర సరిహద్దుల్లోని పాంథాచౌక్‌నుంచి బయలుదేరి శ్రీనగర్‌కు చేరుకున్నారు. ఉదయం 10.45 గంటలకు తన తెల్లటి టిషర్ట్‌ధరించి వందలాది మంది మద్దతుదారులు మహిళలు, చిన్నారులతో సహా కదిలిన పార్టీ జోడోయాత్ర కాంగ్రెస్ జెండాలతో వీధులన్నీ కళకళలాడాయి. లాల్‌చౌక్‌ప్రాంతంలోను, సమీపపరిసరాలు కూడా బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలుచేసి ఆప్రాంతాలన్నింటినీ పోలీసులు సీల్‌చేసారు. ముందురోజే రాహుల్‌తోపాటు ఇతర సీనియర్ నాయకులు కూడా జమ్ముకాశ్మీర్‌లో జోడోయాత్రకు భద్రతను కల్పించడంలో పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని చెపుతున్నారు. ఖ్వాజిగండ్ పట్టణప్రాంతంలో భద్రతా సిబ్బంది వైఫల్యంస్పష్టం అయిందన్నారు. జాతీయ జెండాను ఎగురవేసిన తర్వాత జోడోయాత్ర నెహ్రూపార్క్‌కు చేరుకుంటుంది. దాల్‌లేక్ ఒడ్డున ఉన్న నెహ్రూపార్క్‌తోనే 4080 కిలోమీటర్ల పాదయాత్ర ముగింపునుప్రకటిస్తారు. సెప్టెంబరు ఏడవ తేదీనుంచి 75 జిల్లాలమీదుగా దేశవ్యాప్తంగా నడిచిన పాదయాత్ర శ్రీనగర్‌తోముగుస్తోంది. సోమవారం రాహుల్ ఎంఎరోడ్డులోనికాంగ్రెస్ కార్యాలయంలో జాతీయపతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం ఎస్‌కెక్రికెట్ స్టేడియంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలోప్రసంగిస్తారు. ఈసభకు 22 రాజకీయ పార్టీలకు ఆహ్వానాలు పంపించారు. అయితే ఇప్పటివరకూ 12 మంది విపక్ష నాయకులు సదస్సుకు హాజరవుతున్నట్లు ప్రకటించారు. టిఎంసి, సమాజ్‌వాదిపార్టీ, తెలుగుదేశం పార్టీలు ఈ సభకు హాజరుకావడంలేదు. తమిళనాడులోని కె స్టాలిన్ ఆధ్వర్యంలోని డిఎంకె శరద్‌పవార్ ఎన్‌సిపి, తేజస్వియాదవ్‌ఆర్జేడి, నితీష్‌కుమార్ జనతాదళ్‌యునైటెడ్, ఉద్ధవ్‌థాకరే శివసేన,సిపిఎం, సిపిఐ, విడుదలై చిరుత్యాగల్‌కట్చి, కేరళ కాంగ్రెస్, ఫరూక్ అబ్దులా ఆధ్వర్యంలోని నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ పిడిపి, శిబుసోరెన్ జార్ఖండ్ ముక్తిమోర్చా పార్టీలు జోడోయాత్రముగింపు సభకు హాజరవుతారని పార్టీ వర్గాలు చెప్పాయి. అయితే నితీష్ కుమార్ ఈసభకు రాలేకపోతున్నందుకు విచారం వ్యక్తంచేస్తూ ప్రకటన ఇచ్చారు.

## ఏడు ప్రశ్నల మార్కులు కలిపిన రాష్ట్ర పిఆర్‌బి

>> గంటల వరకూ దేహదారుఢ్య పరీక్షల హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని బోర్డు తెలిపింది, ఫిబ్రవరి 15 నుంచి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్షల కోసం హైదరాబాద్, సైబరాబాద్, వరంగల్, కరీంనగర్,మహబూబ్‌నగర్, నల్లగొండ, ఆదిలాబాద్ ప్రాంతాల్లోని మైదానాల్లో 10 రోజుల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు టిఎస్‌ఎల్‌పీఆర్‌బి కసరత్తు చేస్తోంది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:29/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 173649
2nd Prize Rs.7000/- 58525
3rd Prize Rs.3500/-
06267 13293 35203 49372 66050
68465 73053 87388 98430 99096
4th Prize Rs.200/-
0283 2522 3044 3346 5593 6451 7239
7531 8380 9944
5th Prize Rs.100/-
1692 3464 3579 3910 4244 4612 5212
5236 5366 8715
6th Prize Rs.50/-
0058 1141 2636 4073 5902 7035 9046
0172 1149 2655 4128 6052 7160 9071
0219 1387 2874 4145 6054 7501 9291
0334 1481 3079 4213 6135 7593 9427
0338 1521 3113 4386 6255 7630 9548
0394 1528 3115 4584 6309 7706 9638
0395 1653 3121 4657 6376 7977 9719
0550 1744 3266 4780 6463 8038 9880
0675 1801 3507 4943 6507 8359 9957
0806 1869 3510 5228 6612 8439 9995
0874 1881 3525 5303 6697 8674
0878 1925 3708 5610 6772 8685
0908 1999 3754 5648 6819 8768
1045 2263 3872 5663 6944 8896
1108 2567 3959 5762 7017 8985

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 936482
2nd Prize Rs.7000/- 37477
3rd Prize Rs.3500/-
02287 08089 18483 23057 66932
68745 68772 69111 70789 83382
4th Prize Rs.200/-
2080 2809 4668 5646 6163 6479 6588
8502 8634 9774
5th Prize Rs.100/-
2741 2955 3250 4358 5160 6735 7025
8379 8399 9308
6th Prize Rs.50/-
0058 1549 3129 4300 6493 8302 9174
0071 1570 3218 4451 6730 8323 9426
0109 1575 3348 4583 6771 8420 9434
0120 1613 3476 4710 6913 8436 9452
0161 1844 3551 4819 7115 8477 9541
0176 1858 3615 4849 7164 8520 9566
0250 1963 3754 4999 7278 8542 9604
0519 2109 3766 5187 7325 8589 9686
0616 2386 3825 5199 7601 8606 9820
0701 2446 3838 5390 7621 8693 9927
0793 2463 3957 5492 7783 8873
0907 2767 4052 5547 7802 8991
1103 2796 4140 6029 7903 9032
1121 2820 4181 6139 7941 9113
1309 3004 4206 6377 8272 9127

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:29/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 364894
2nd Prize Rs.7000/- 55083
3rd Prize Rs.3500/-
02684 13664 16602 32617 39180
60641 62667 64412 68516 71474
4th Prize Rs.200/-
0092 0152 0171 2548 3840 4850 5381
6239 7537 7881
5th Prize Rs.100/-
0204 0751 1177 2540 2739 3413 3414
5782 6594 8279
6th Prize Rs.50/-
0199 1670 3009 4803 6294 7442 8838
0272 1721 3125 4994 6483 7516 8996
0348 1785 3200 4999 6537 7668 9093
0351 1810 3647 5065 6681 7771 9150
0379 2411 3669 5236 6685 7791 9215
0394 2459 3682 5239 6716 7861 9424
0663 2547 3700 5292 6972 7962 9428
0749 2597 3724 5306 7056 8092 9455
0913 2642 3808 5340 7086 8121 9491
1034 2681 3847 5384 7174 8446 9561
1089 2688 3910 5528 7213 8636
1091 2755 3975 6070 7286 8644
1182 2863 4346 6122 7299 8700
1517 2923 4472 6170 7302 8717
1524 2939 4584 6214 7418 8721

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 863125
2nd Prize Rs.7000/- 62129
3rd Prize Rs.3500/-
00028 25812 31231 32357 37878
38275 41339 43869 55101 87263
4th Prize Rs.200/-
1186 2014 2808 3219 3222 4056 4147
5027 9039 9192
5th Prize Rs.100/-
0448 1229 2588 3491 3688 4899 5667
6784 6853 8531
6th Prize Rs.50/-
0080 1653 2871 4451 6307 7593 9081
0124 1657 2887 4597 6541 7697 9215
0176 1696 2915 4637 6542 8038 9225
0196 2054 2930 4845 6553 8114 9233
0231 2075 3248 4908 6573 8153 9299
0451 2097 3345 4978 6669 8159 9609
0568 2273 3530 4990 6728 8209 9648
0726 2334 3619 5042 6747 8220 9701
0800 2411 3895 5168 6794 8280 9724
0946 2429 3928 5322 7101 8329 9749
1176 2515 3943 5592 7195 8352
1329 2673 4058 5637 7217 8390
1415 2745 4132 5680 7330 8433
1526 2775 4320 5872 7344 8792
1564 2813 4349 6071 7436 9036

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:29/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 234267
2nd Prize Rs.7000/- 33270
3rd Prize Rs.3500/-
05482 23208 27463 43106 63215
68809 73395 73985 76504 97945
4th Prize Rs.200/-
0584 0785 4229 4857 5578 5665 6367
8523 9351 9883
5th Prize Rs.100/-
1367 1408 1930 3169 3250 4749 5133
5568 5687 6312
6th Prize Rs.50/-
0013 1856 3565 4605 5619 6799 9141
0091 1947 3571 4632 5796 6840 9147
0217 1973 3679 4707 5875 6960 9377
0235 2264 3718 4764 6037 7182 9419
0403 2363 3889 4890 6123 7347 9493
0547 2554 3896 4906 6161 7408 9557
0571 2665 3963 5049 6240 7577 9580
0659 2771 4022 5071 6408 7822 9669
1052 2824 4087 5199 6420 8089 9853
1175 3185 4234 5217 6555 8141 9890
1195 3187 4260 5297 6581 8256
1261 3246 4287 5406 6720 8470
1582 3257 4344 5497 6739 8588
1602 3272 4513 5515 6780 8848
1836 3559 4543 5541 6796 9037

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 457328
2nd Prize Rs.7000/- 14759
3rd Prize Rs.3500/-
26270 30790 30966 33346 50887
65469 68600 74404 77855 78323
4th Prize Rs.200/-
0010 0256 0924 1164 1606 1697 4770
5599 8916 9017
5th Prize Rs.100/-
0029 0505 1116 2784 5353 6618 6654
7143 8338 8781
6th Prize Rs.50/-
0200 1632 3662 4826 6602 7557 9047
0235 1633 3778 4986 6759 7625 9297
0384 1796 3813 5455 6802 7877 9363
0552 1853 3821 5458 6836 7897 9409
0565 2553 3939 5496 6837 8059 9435
0737 2591 3999 5554 6850 8139 9442
0769 2623 4117 5778 6874 8177 9619
1137 2911 4150 5784 6895 8189 9626
1187 3185 4194 5871 7154 8233 9636
1315 3193 4220 6108 7161 8442 9902
1389 3235 4338 6225 7176 8557
1481 3387 4525 6345 7193 8559
1573 3426 4581 6449 7233 8610
1615 3515 4784 6543 7311 8891
1620 3599 4812 6569 7433 8912

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:29/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 341811
2nd Prize Rs.7000/- 81010
3rd Prize Rs.3500/-
09234 16093 20297 34363 44151
64395 65231 84642 92911 95354
4th Prize Rs.200/-
0816 1131 1238 1573 1616 2854 4658
6891 6983 9025
5th Prize Rs.100/-
0728 0885 1053 2466 4499 5121 5148
5960 9222 9361
6th Prize Rs.50/-
0115 1368 3227 4889 5998 7549 8924
0265 1457 3359 4937 6064 7649 8925
0424 1459 3363 4974 6156 7704 8940
0440 1708 3737 5126 6202 7805 9013
0579 1840 3826 5138 6242 7816 9028
0592 2316 3953 5368 6415 7842 9212
0635 2365 3988 5451 6567 7866 9580
0745 2425 4035 5665 6782 8117 9871
0754 2429 4141 5698 6796 8172 9923
0887 2586 4183 5714 7064 8209 9968
0896 2653 4184 5772 7092 8217
0969 2661 4331 5847 7100 8251
1019 2699 4353 5873 7244 8352
1128 2785 4386 5884 7313 8395
1340 3120 4854 5985 7383 8753

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 983443
2nd Prize Rs.7000/- 10735
3rd Prize Rs.3500/-
05008 10532 18191 28837 39691
52284 56478 73633 80976 86016
4th Prize Rs.200/-
0009 1882 3177 3286 5095 5815 7793
9144 9699 9799
5th Prize Rs.100/-
0619 1617 3272 5602 5816 6193 7402
8238 8479 9926
6th Prize Rs.50/-
0414 1836 3069 4772 7063 8861 9399
0617 1900 3338 5035 7191 8890 9442
0792 2080 3399 5071 7200 8981 9446
0838 2211 3691 5131 7223 8987 9498
0874 2234 3718 5239 7260 9010 9552
0926 2332 3757 5615 7283 9060 9658
0988 2396 3829 5797 7390 9152 9663
1095 2425 3832 6131 7486 9182 9730
1096 2507 4131 6373 7599 9211 9744
1208 2684 4135 6420 7829 9214 9993
1357 2718 4299 6506 8040 9221
1482 2792 4324 6533 8216 9241
1524 2847 4374 6678 8509 9298
1544 2976 4588 6870 8589 9333
1832 3029 4619 6985 8637 9393

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:29/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 728722
2nd Prize Rs.7000/- 53450
3rd Prize Rs.3500/-
06197 15386 44431 45592 64117
68244 70696 73817 92914 96795
4th Prize Rs.200/-
1411 1805 4096 6394 7358 7526 7531
7658 8504 8984
5th Prize Rs.100/-
0513 0673 2033 2345 3831 5734 5812
7394 7725 9206
6th Prize Rs.50/-
0262 1283 2507 4396 5954 7711 9103
0429 1440 2520 4436 6281 7764 9228
0485 1529 2561 4639 6287 7878 9322
0796 1585 2726 4708 6539 8012 9420
0814 1631 2896 4860 6738 8053 9427
0829 1641 3176 4940 6781 8203 9497
0924 1675 3447 5057 6810 8237 9761
0938 1711 3559 5151 6933 8407 9909
0946 1717 3724 5157 7130 8500 9940
1010 1812 3886 5250 7316 8618 9960
1061 1818 3891 5260 7422 8715
1128 1993 3971 5511 7479 8851
1182 2257 3977 5568 7555 8895
1237 2378 4250 5595 7564 8937
1239 2443 4281 5640 7585 8940

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 847327
2nd Prize Rs.7000/- 63731
3rd Prize Rs.3500/-
17999 26123 31146 58290 75837
77827 82559 84720 87849 94945
4th Prize Rs.200/-
1908 2368 2937 4431 5865 6569 7681
9136 9518 9649
5th Prize Rs.100/-
0086 3567 3643 4311 7355 8130 8256
8342 8884 9262
6th Prize Rs.50/-
0034 1406 2835 5068 6167 7835 9298
0057 1528 2873 5168 6269 7880 9456
0155 1620 2965 5322 6290 7924 9480
0165 1817 3077 5383 6605 8086 9610
0190 1819 3385 5494 6645 8106 9643
0320 1880 3423 5541 6730 8233 9670
0359 1902 3472 5554 6808 8251 9693
0482 2255 3479 5596 6903 8413 9786
0835 2264 3668 5605 6913 8446 9904
1007 2332 3719 5828 7046 8605 9973
1010 2469 3727 5936 7114 8679
1011 2650 3900 5961 7297 8741
1082 2719 4246 5981 7598 8919
1243 2731 4693 6022 7718 9223
1353 2804 4993 6068 7784 9279

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:29/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 351760
2nd Prize Rs.7000/- 84221
3rd Prize Rs.3500/-
16882 27103 27935 38202 49439
51324 62475 73627 84579 95912
4th Prize Rs.200/-
4479 5293 5404 5518 5537 6630 7664
8006 8866 9768
5th Prize Rs.100/-
1117 2902 4089 4198 4853 4872 6384
8127 8286 9861
6th Prize Rs.50/-
0155 1271 3273 4629 5929 7274 8620
0157 1596 3436 4658 5953 7554 8663
0249 1608 3447 4699 6176 7563 8829
0452 1674 3537 4741 6195 7630 9078
0458 1681 3606 4796 6336 7667 9317
0527 1926 3634 4879 6350 7785 9563
0538 2111 3728 4901 6490 7847 9637
0544 2118 3849 4994 6703 7856 9745
0570 2192 3909 5084 6851 7894 9808
0710 2233 3963 5129 6878 7927 9895
0869 2253 4042 5223 6883 8144
0936 2298 4295 5479 6976 8374
0991 2415 4452 5499 6987 8477
1142 2696 4526 5735 7041 8548
1217 3078 4558 5848 7238 8602

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 237148
2nd Prize Rs.7000/- 72958
3rd Prize Rs.3500/-
15436 26243 37539 48512 59159
59459 61735 72482 83336 94367
4th Prize Rs.200/-
0770 1889 2116 2492 5440 6028 6838
7390 7652 9321
5th Prize Rs.100/-
2869 2932 4898 4916 6743 6791 8573
8619 8779 9795
6th Prize Rs.50/-
0752 2079 3024 4719 6447 7611 8930
0788 2146 3090 4944 6595 7674 9021
0907 2181 3252 4994 6633 7887 9221
0922 2211 3273 5118 6673 7904 9285
0948 2217 3483 5277 6682 7963 9597
1060 2357 3598 5550 6693 8110 9606
1174 2370 3672 5577 6862 8165 9634
1235 2478 3673 5656 6915 8332 9744
1534 2484 3795 5828 6919 8408 9822
1721 2691 3837 5920 7028 8590 9930
1760 2762 3945 5944 7122 8600
1762 2804 4277 5966 7287 8656
1844 2843 4554 6102 7497 8723
1869 2972 4601 6317 7585 8749
1875 3021 4636 6444 7605 8910

### మార్చి రెండో వారంలో

## ఎపి అసెంబ్లీ సమావేశాలు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు మార్చి రెండో వారంలో ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. తొలుత ఈ సమావేశాలను ఫిబ్రవరి నెలాఖరుకు ప్రారంభించి మూడు వారాలకుపైగా నిర్వహించాలని భావించారు. ఈ క్రమంలో మార్చి3.5 తేదీల్లో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ జరుగనుంది. ఈ హడావిడిలో ప్రభుత్వ అధికార యంత్రాంగం ఉంటుంది. ఈ క్రమంలో ఫిబ్రవరిలో సమావేశాలకు కొంత అధికారికపరమైన సహకారంలభించకపోవచ్చు. అందువలన గ్లోబల్ సమ్మిట్ తరువాతనే శాసన సభ సమావేశాలను పూర్తిస్థాయిలో చేపట్టాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందంటున్నారు. మార్చి రెండవ వారంలో సమావేశాలను మొద లు పెట్టి నెలాఖరు వరకు కొనసాగించాలని ప్రభు త్వం అభిప్రాయడుతుంది. ఇందుకుఅనుగుణంగా తాజా కార్యచరణను రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి ప్రభుత్వరంగశాఖల నుంచి నివేదికలను సీఎస్ కోరినట్లు సమాచారం ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో న్యాయశాస్త్ర సూచనలకు అనుగుణంగా రూపొందించిన పరిపాలనా వికేంద్రీకరణ బిల్లులతో సహా పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నది.

## ఆమోదించని గవర్నర్!

>> క్రితమే గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. శుక్రవారం నుంచే రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. శుక్రవారమే ఉభయ సభల్లో బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. న్యాయపరంగా ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత కొద్దిరోజులుగా గవర్నర్,కెసిఆర్ ప్రభుత్వానికి బహిరంగంగానే వివాదం జరుగుతోంది. రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం తనను దూరంగా ఉంచుతున్నారని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆరోపిస్తుంటే... గవర్నర్‌గా పనిచేస్తూ ఒక పార్టీకి చెందిన వ్యక్తిగా ఆమె... తమ బాధ్యతను మరిచి ప్రవర్తిస్తున్నారని ప్రభుత్వ పెద్దలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఈ వివాదం రాష్ట్రంలో రాబోయే కాలంలో ఏ పరిస్థితులకు దారి తీస్తాయో చూడాలి.

## 'ఆరోగ్యం'లో అగ్రస్థానానికి..

>> వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 11,440 కోట్లను కేటాయించామన్నారు. తలసరి హెల్త్ బడ్జెట్‌లో దేశంలోనే మొదటిస్థానంలో నిలిచామన్నారు. నీతి ఆయోగ్ ర్యాంకింగ్స్‌లో 3వ స్థానంలో నిలిచామన్నారు. 2022లో ఒకేసారి 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించామని.. దేశచరిత్రలోనే ఇదో రికార్డని అన్నారు. ఈ ఏడాది మరో 9 కాలేజీలు ప్రారంభించే పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. 2022లో అదనంగా 8 మెడికల్ కాలేజీల్లో 150 సీట్ల వారీగా కేటాయించామని.. అదనంగా 200 పీజీ సీట్లను కూడా కేటాయించామన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఈ ఏడాది 8200 పడకలు అందుబాటులోకి తెచ్చేలా 2022లో పనులు ప్రారంభించామన్నారు. రూ. 1100 కోట్లతో 2000 పడకలతో వరంగల్‌లో హెల్త్ సిటీ నిర్మిస్తున్నామన్నారు. హైదరాబాద్ నలుమూలల నాలుగు టిమ్స్ హాస్పిటల్స్‌కు సీఎం కేసీఆర్ శంఖుస్థాపన చేశారని మంత్రి చెప్పారు. ఈ ఏడాది కిడ్నీ రోగుల డయాలసిస్ కొత్త 61 కొత్త కేంద్రాలు మంజూరు చేశామని.. 515 మిషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఔట్‌పేషంట్ల(ఓపీ) గత ఏడాది కంటే పెరిగిందన్నారు. గత ఏడాది 4.23 కోట్ల మంది ఓపీకి రాగా.. ఈ ఏడాది 4.83 కోట్ల మంది వచ్చారని తెలిపారు. ఇన్‌పేషంట్లు గత ఏడాది 14.16 లక్షలు ఉండగా.. ఈ ఏడాది 16.97 లక్షలు ఉందన్నారు. ఇక సర్జరీల విషయంలో గత ఏడాదిలో 2.57 లక్షలు జరగగా.. ఈ ఏడాదిలో 3.04 లక్షల సర్జరీలు జరిగాయన్నారు. కేసీఆర్ కిట్స్ ఇచ్చినట్లుగానే గర్భిణీలకు ఈ ఏడాది నుంచి కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్‌ను ఇస్తున్నామన్నారు. ఇప్పటికే 9 జిల్లాల్లో ప్రారంభించామన్నారు. కంటి వెలుగు రెండో దశను ఈ ఏడాదిలో ప్రారంభించామన్నారు. 2022లో 926 మంది డాక్టర్ల నియామకం చేపట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 61 శాతం డెలివరీలు జరిగాయని చెప్పారు. 5.40 లక్షల డెలివరీలు జరగగా.. వాటిలో 3.27 లక్షల డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగాయని మంత్రి తెలిపారు. ఆసుపత్రి ప్రసవాలు ఈ ఏడాదిలో 99.99 శాతం జరిగాయన్నారు. గత ఏడాది 97 శాతం జరిగాయని గుర్తు చేశారు. సీ సెక్షన్లను తగ్గించి.. నార్మల్ డెలివరీలు పెంచిన వారికి ఇన్సెంటివ్ ఇస్తున్నామన్నారు. కేవలం 2 నెలల్లో 44 ఆసుపత్రుల్లో 56 టిఫా మెషీన్లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కొన్ని సంఘటనలను ఆధారంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇన్ఫెక్షన్ కంట్రోల్ మెకానిజం ఏర్పాటు చేశామన్నారు. డైట్ ఛార్జీలను రూ. 40 నుంచి రూ. 80కి పెంచామన్నారు. రోగి సహాయకుల కోసం కూడా 18 ప్రభుత్వ ఆసుపత్రుల్లో రూ. 5 భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పీహెచ్‌సీల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్యశ్రీలో గతంలో పరిమితి రూ. 2 లక్షలు ఉంటే దానిని కాస్త రూ. 5 లక్షలకు పెంచారని తెలిపారు. గత ఏడాదిలో వైద్య, ఆరోగ్య శాఖలో 12,755 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇవ్వగా.. వాటిలో ఇప్పటికే 5 నెలల్లో 969 పోస్టులను భర్తీ చేశామని.. మరో 1147 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అలాగే 5204 స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు చెప్పారు. మూడంచెల వైద్య వ్యవస్థను 5 అంచెల వ్యవస్థకు మార్చామన్నారు. నీటి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్‌లో 3వ స్థానంలో ఉన్నామని.. డబుల్ ఇంజన్ రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్ చివరిస్థానంలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మిడ్‌వైఫరీ వ్యవస్థకు కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ నుంచి టాప్ పర్ఫార్మింగ్ స్టేట్ అవార్డు దక్కిందన్నారు. అవార్డులు వచ్చాయని ఉప్పొంగిపోవడం లేదని.. మరింత బాధ్యతగా పనిచేస్తామని మంత్రి హరీష్ రావు తెలిపారు. 2023 కోసం పెద్ద లక్ష్యాలు పెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. అన్ని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను 2023లో అందుబాటులోకి తీసుకురావాలని.. అలాగే ఈఎన్‌టీ, సరోజినీ కంటి ఆసుపత్రులను మరిత పటిష్టం చేయనున్నట్లు మంత్రి హరీష్ రావు మీడియాకు తెలిపారు.

## ఎఎస్‌ఐ కాల్పుల్లో ఒడిశా మంత్రి మృతి

>> విడిచారు. ఆయన గుండెతోపాటు ఎడమ ఊపిరితిత్తిలో రక్తస్రావమైందని, దాంతో ఆయణ్ని బతికించేందుకు చేసిన చివరి ప్రయత్నాలు విఫలమయ్యాయని వైద్యులు తెలిపారు. ఎఎస్‌ఐ జరిపినకాల్పుల్లో మంత్రి పక్కన ఉన్న ఓ పోలీస్ అధికారితోపాటు ఓ యువకుడికి కూడా బుల్లెట్ గాయాలైనట్లు తెలుస్తోంది. మంత్రిపై కాల్పులు జరిపిన ఎఎస్‌ఐ పేరు గోపాల్‌దాస్ అని అధికారులు తెలిపారు. అతడు యూనిఫాంలో ఉండి కాల్పులు జరిపాడని అధికారులు పేర్కొన్నారు. అయితే, అతడు కాల్పులు జరిపిన కారణమేమిటన్నది ఇంకా తెలియదు. ఎఎస్‌ఐని స్థానిక ప్రజలుపట్టుకొని పోలీసులకు అప్పగించారు.
ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై క్రైంబ్రాంచ్‌లోని సీనియర్ అధికారులతో దర్యాప్తునకు ఆదేశించారు. కిషోర్‌దాస్ కుటుంబానికి ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. కిషోర్‌దాస్ 2019 ఎన్నికల్లో ఝార్సుగుడ నుంచి బిజెడి తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతకుముందు కిషోర్‌దాస్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. ఎన్నికలకు కొన్ని రోజులముందే ఆయన బిజెడిలో చేరారు.

## టాప్ సిఎం నవీన్

>> ముఖ్యమంత్రి మమంతా బెనర్జీ ఢిల్లీ, సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌లకు రెండుమూడుస్థానాలు లభించాయి. ఉత్తమ ముఖ్యమంత్రిగా వరుసగా నాలుగోసారి సిఎం యోగి నిలిచినట్లు బిజెపి నేత సత్యకుమార్ ట్వీట్‌చేసారు. తర్వాతస్థానాల్లో నితీష్‌కుమార్ కూడా నిలిచారు. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే యుపిలో మొత్తం 70స్థానాలను బిజెపి గెలుచుకుంటుందని కూడా సర్వేలో తేలింది.



బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్

## చికిత్సకు స్పందిస్తున్న తారకరత్న

### బెంగళూరు నారాయణ.. నిమ్‌హాన్స్ వైద్యుల పర్యవేక్షణలో తారకరత్న

### ఆస్పత్రికి చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్.. కల్యాణ్‌రామ్

### కర్ణాటక ఆరోగ్యశాఖమంత్రి సుధాకర్.. వైద్య నిపుణులతో భేటీ!

**కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త:** సినీనటుడు నందమూరి తారకరత్న బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో తీవ్ర గుండెపోటుకు గురై చికిత్స పొందుతున్న విషయం విదితమే. ఆదివారం ఉదయం తారకరత్న సోదరులు నటులు జూనియర్ ఎన్టీఆర్, నందమూరి కళ్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ సతీమణి నందమూరి ప్రణీత, నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణిలు బెంగళూరుకు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. అక్కడ నుంచి నేరుగా నారాయణ హృదయాలయ ఆస్పత్రికి కర్ణాటక సిఎం బొమ్మై సూచనలతో కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి సుధాకర్‌తో సహా జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు చేరుకున్నారు. నారాయణ హృదయాలయ వైద్యులతో చర్చించారు. తారకరత్నకు నారాయణ హృదయాలయ వైద్యులతో పాటు నిమ్‌హాన్స్‌కు చెందిన వైద్య నిపుణులు చికిత్స అందిస్తున్నారు. తారకరత్నను కలసిన అనంతరం జూనియర్ ఎన్టీఆర్ బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. కుటుంబ సభ్యుడిగా అన్నను చూశానన్నారు. అన్న తారకరత్న చికిత్సకు సహకరిస్తున్నారని అయితే ప్రమాదం నుంచి బయట పడినట్లు చెప్పలేమన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దామని పేర్కొన్నారు. నారాయణ, ఎన్‌హెచ్ హాస్పిటళ్ల వైద్యులు అన్నకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన కూడా పోరాడుతున్నారు. వైద్యంతో పాటు ఆయన ఆత్మబలం , మనోబలంతో పాటు అభిమానులు, తాతగారి ఆశీర్వాదాలు ఉన్నాయన్నారు. త్వరలోనే అన్న త్వరగా కోలుకుని ఇదివరకు లాగే అందరితో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నామన్నారు. నటుడు కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ అందరి అభిమానంతో తమ్ముడు త్వరగా కోలుకుని అందరి ముందుకు రావాలని మీరంతా దేవుణ్ని ప్రార్థించాలని కోరారు. కాగా చిన్నపేగునుంచి అధికరక్తస్రావం అవుతుండడంతో పలుశరీర భాగాలకు రక్త ప్రసరణ ఆగినట్లు వైద్యులు పేర్కొన్నట్లు తెలిసింది. మరోపక్క మెదడుకు సంబంధించి సైతం తారకరత్నకు నిమ్‌హాన్స్ వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. అంతకు ముందు ఆదివారం ఉదయం నటుడు బాలకృష్ణ సైతం మీడియాతో మాట్లాడారు. ఇంటర్నల్ బ్లీడింగ్ కారణంగా స్టంట్ వేయడం లేదని వైద్యులు చాలా జాగ్రత్తగా మానిటరింగ్ చేస్తూ చికిత్స అందిస్తున్నారన్నారు. నిన్నటితో పోల్చితే ఇవాళ్టికి తారకరత్న మెరుగయ్యాడని మీ ప్రార్థనలు ఫలించి తారకరత్న త్వరగా కోలుకుంటాడని పేర్కొన్నారు.

**తారకరత్న ఆరోగ్యంపై కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక చొరవ**

తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై కర్ణాటకరాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. స్వయంగా కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ మంత్రి సుధాకర్ ద్వారా తారకరత్నకు అందిస్తున్న వైద్యంపై ఆరా తీస్తున్నారు. ఆదివారం తారకరత్న సోదరులు, నటులు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు బెంగళూరుకు ప్రత్యేక విమానంలో చేరుకోగా కర్ణాటక సిఎం ఆదేశాలతో కర్ణాటక ఆరోగ్య మంత్రి సుధాకర్ వారికి స్వాగతం పలికి వారితో పాటు నారాయణ హృదయాలయ ఆస్పత్రికి వెళ్లారు. తారకరత్న ఆరోగ్యంపైవైద్యులతో చర్చించారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తారకరత్న ఆరోగ్యంకు కర్ణాటక ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. సిఎం బసవరాజ్ బొమ్మై ఎప్పటికప్పుడు తారకరత్న ఆరోగ్యంపై తెలుసుకుంటూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. నిమ్‌హాన్స్ నుంచి ప్రత్యేక వైద్యులను రప్పించి మంచి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**30-1-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
నవమి మ.01-50; కృత్తిక రా.01-23
వర్జ్యం మ.12-58 ల 02-37
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**వృషభం:** కుటుంబ ఖర్చులు అధికం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**మిథునం:** భూ వివాదాలు తీరుతాయి. ప్రారంభించిన పనులు పూర్తవుతాయి.

**కర్కాటకం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆదాయానికి మించిన ఖర్చులు.

**సింహం:** సాహస నిర్ణయం అమలు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కన్య:** చిరు వ్యాపారులకు పోటీ వున్నా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**తుల:** స్థిరాస్థి కొనుగోలు చేసే సూచనలు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**వృశ్చికం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు.సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** సోదరుల మధ్య ఐక్యత లోపిస్తుంది. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** చిన్ననాటి మిత్రులకు ఆర్థిక చేయూతనిస్తారు. ప్రయాణం లాభిస్తుంది.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## పంచాయతీ పరీక్ష పేపర్ లీక్

>> ఏపీలోని ప్రింటింగ్ ప్రెస్‌లకు అప్పగించారు. పేపర్ లీకైన నేపథ్యంలో, హైదరాబాద్ శివారు ఐడీఎం బొల్లారంలోని కేఎల్ ప్రింటింగ్ ప్రెస్‌లో గుజరాత్ ఏటీఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కేఎల్ ప్రింటింగ్ ప్రెస్ లోనే గుజరాత్ పంచాయతీరాజ్ పరీక్ష ప్రశ్నా పత్రాలు ముద్రించారు. సంగారెడ్డికి చెందిన జీతూ నాయక్‌తో కలిసి సర్దార్ రోహత్(ఒడిశా) పేపర్ లీక్ చేసినట్లు గుర్తించారు. సర్దార్ రోహ ప్రింటింగ్ ప్రెస్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. లీక్ నేపథ్యంలో,గుజరాత్ పోలీసులు జీతూ నాయక్, సర్దార్ రోహత్‌తో పాటు మరొకరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ కేసులో 16 మందిని అరెస్ట్ చేసినట్లు గుజరాత్ ఏటిఎస్ పోలీసులు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో 1181 పోస్టుల భర్తీకి సెలెక్షన్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేయగా... 9.5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,995 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రశ్నాపత్రం లీక్‌పై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నిక సమయంలో ప్రశ్న పత్రాల లీక్ ప్రధాన అంశంగా తెరమీదకు వచ్చింది. దీన్ని అరికట్టేందుకు కఠిన చట్టం తీసుకొస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ హామీ కూడా ఇచ్చారు, తాజాగా ఆయన స్పందిస్తూ... గుజరాత్‌లోనే అలా ఎందుకు జరుగుతుందో అని ట్విట్టర్ వేదికగా సందేహం వ్యక్తం చేశారు.

## కేంద్ర కేబినెట్‌లో మార్పులు, చేర్పులు!

>> పొలిటికల్ వార్ నడుస్తున్న సంగతి తెలిసిందే. పతాకస్థాయికి చేరుతున్న ఈ రాజకీయాల్లో బిజెపి పార్టీపరంగా మరింతశక్తివంతం అయ్యేందుకుగాను తెలంగాణనుంచి మరొకరికి ఛాన్స్ ఇస్తారని ప్రముఖంగా వినవస్తోంది. ఇప్పటికే కేంద్రమంత్రివర్గంలో కిషన్‌రెడ్డి కేబినెట్‌ర్యాంక్ మంత్రిగా కొనసాగుతుండగా అసెంబ్లీ ఎన్నికలతో శ్రేణులకు మరింత ఊపునిచ్చేలా రాష్ట్రానికి రెండో బెర్త్‌కూడా కేటాయించే అవకాశాలున్నాయి. ఈ మధ్యే రాజ్యసభకు ఎన్నికైన లక్ష్మణ్ ఈరేసులో ముందున్నారు. ఆదివాసీల పోడు భూముల అంశం కొద్దినెలలుగా రగులుతున్న క్రమంలో సిఎం కెసిఆర్‌ను మరింత ఇరుకున పెట్టేందుకు అదిలాబాద్‌ఎంపిని చేర్చుకునే అంశాన్ని బిజెపి హైకమాండ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. కేంద్ర మంత్రివర్గవిస్తరణజరిగి సుదీర్ఘకాలం అయింది. ఇపుడు ఐదు రాష్ట్రాల అసెంబ్లీఎన్నికలపరంగా కర్ణాటక, త్రిపుర, మేఘాలయ, మిజోరామ్, నాగాలాండ్, మణిపూర్‌రాష్ట్రాలకు ఎక్కువప్రాతినిధ్యం ఇస్తారా లేక ఈశాన్యప్రాంతానికి మొత్తంగా ఒకరికి ప్రాతినిధ్యం కల్పిస్తారా అన్నదే తేలాల్సి ఉంది.

# ఫిబ్రవరి 1న 'మన ఊరు- మన బడులు' ప్రారంభం

## ఏర్పాట్లు కోసం కలెక్టర్లకు విద్యా శాఖ మంత్రి సబిత ఆదేశం



**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనులు పూర్తయిన మన ఊరు- మన బడులను ఫిబ్రవరి 1న ప్రారంభించనున్నట్టు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఇందుకు జిల్లా కలెక్టర్లు తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. కార్పొరేట్ స్కూల్స్ కి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను రూపుదిద్దేందుకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన మన ఊరు- మన బడి మొదటి విడతలో పనులు పూర్తయిన పాఠశాలలను ఫిబ్రవరి 1న ప్రారంభించనున్నట్టు మంత్రి తెలిపారు. 12 రకాల సదుపాయాలను ప్రభుత్వ స్కూల్స్ లో ఏర్పాటు చేయడానికి ఈ పథకానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 1200పైగా పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే పనులన్నీ పూర్తి చేసుకున్న పాఠశాలలు ఎక్కువ సంఖ్యలో ఉంటే కొన్నింటి తదుపరి రోజుల్లో చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీ, ఎంపీలు, జిల్లా పరిషత్ చైర్మన్లతో సమన్వయం చేసుకొని ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని 26,055 స్కూల్స్ ను మూడేళ్లల్లో మూడు దశల్లో రూపురేఖలు మార్చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. మొదటి విడతలో 9123 స్కూల్స్ లో రూ. 3497. 62 కోట్లతో ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ఏ పనిలో కూడా నాణ్యత విషయంలో రాజీ పడకుండా ప్రతి వస్తువును పది కాలాలపాటు ఉండేలా ప్రభుత్వం బ్రాండెడ్ వస్తువులను సమకూర్చుతుందన్నారు. పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతుందని మంత్రి పేర్కొన్నారు. ఫిబ్రవరి 1 తేదిన గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను మంత్రి సబిత ఆదేశించారు.

# నేడు బ్యాంకుల సమ్మె లేదు

## యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా ఈ నెల 30, 31వ తేదీల్లో నిర్వహించ తలపెట్టిన బ్యాంకుల సమ్మె నిలిచిపోయింది. తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేయాలని యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ తీసుకున్న నిర్ణయాన్ని తాజాగా వెనక్కి తీసుకున్నట్లు శనివారం ప్రకటించాయి. సమ్మె తలపెట్టిన జనవరి సోమ, మంగళవారాల్లో ( జనవరి 30, 31 తేదీల్లో) ఎప్పటి లాగానే బ్యాంకులు పనిచేస్తాయని వెల్లడించింది. బ్యాంకు బ్రాంచ్‌లలో సర్వీసులు, ఏటీఎం లావాదేవీలు యధావిధగానే ఉంటాయని యూనియన్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రధానంగా వారానికి ఐదు రోజుల పని, పెన్షన్ అప్‌డేట్, నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) రద్దు, వేతన సవరణ, నియామకాల విషయమై తక్షణమే చర్చలు ప్రారంభించడం వంటి డిమాండ్ల కోసం అచల భారత బ్యాంకు యూనియన్లు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. అయితే ఈ డిమాండ్లపై డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్‌తో సమావేశం అయిన తర్వాత యునైటెడ్ ఫోరమ్ ఆప్ బ్యాంక్ యూనియన్స్ సమ్మె నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించాయి.

# నిత్యపెళ్లికొడుకుపై కేసు నమోదు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 29, ప్రభాతవార్త:** మ్యాట్రిమోని ద్వారా యువతులను పెళ్లి చేసుకొని మోసానికి పాలుపడుతున్న ఓ వ్యక్తిపై కేసు నమోదు అయిన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హైటెక్‌సిటీ మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న వంశీకృష్ణ(39) గతంలో రెండు పెళ్లిళ్లు చేసుకొని విడాకులు తీసుకున్నాడు. నెల్లూర్ జిల్లాకు చెందిన డా.మీనారెడ్డి(40) భర్త మరణించడంతో తన కుటుంబసభ్యుల అనుమతితో నగరంలో ఓ మ్యాట్రిమోనిలో తన వివరాలను నమోదు చేసుకుంది. దీంతో వీరిద్దరికి పరిచయం ఏర్పడింది. ఇద్దరు మాట్లాడుకోవడంతో వంశీకృష్ణ నెల్లూరుకు వెళ్లి మీనారెడ్డిని కలిశాడు. ఇద్దరు జనవరి 5న నగరానికి వచ్చిన మీనారెడ్డిని వంశీ తన ఇంట్లో పెళ్లి చేసుకున్నట్లు బాధితురాలు తెలిపింది. కొద్దిరోజుల క్రితం పనిమీద స్వంత గ్రామం వెళ్లి వచ్చిన మీనాతో వంశీకృష్ణ కాపురం చేయడానికి నిరాకరించడంతో తన భర్త తనను మోసం చేశాడని బాధితురాలు బోయిన్‌పల్లి పిఎస్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఈసారి ప్రజారంజక బడ్జెట్!

**వ్యవసాయ, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత**

**అంచనా రూ.2.73 నుండి 2.79 లక్షల కోట్లు!**

**వ్యవసాయ, అనుబంధాలకు రూ.30 వేల కోట్లు**

**మొత్తం సంక్షేమానికి రూ.36 వేల కోట్లు**

**'దళితబంధు'కు రూ.22 వేల కోట్లు**

**ఎస్టీ సంక్షేమానికి రూ.13 వేల కోట్లు**

**ఫైనల్‌కు చేరిన 2023-24 అంచనా బడ్జెట్ కసరత్తు**

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** వచ్చే వారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర 2023-24 వార్షిక అంచనా బడ్జెట్ కసరత్తు దాదాపు పూర్తయింది. రైతుల రుణ మాఫీ, దళిత బంధు వంటి పధకాలకు ఈ బడ్జెట్‌లో అగ్రస్థానం కల్పిస్తున్నారు. ఈ కొత్త బడ్జెట్ 2.73 లక్షల కోట్ల రూపాయల నుండి 2.79 లక్షల కోట్ల రూపాయల వరకూ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. అయితే తెలంగాణకు ఎంత మేర కేంద్రం ఆర్ధికంగా సహకారం అందిస్తుందనేది ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌లో వెల్లడి కానుంది. అందుకు అనుగుణంగా రాష్ట్ర కొత్త వార్షిక బడ్జెట్‌లో స్వల్పమార్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించి ప్రభుత్వ శాఖల నుండి మొత్తం 3 లక్షల కోట్ల రూపాయలకు పైగా ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ప్రధానంగా విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయ, నీటిపారుదల, రోడ్లు, భవనాలు, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖల నుండి భారీగా ప్రతిపాదనలు వచ్చాయి. అయితే కేంద్రం నుండి వచ్చే నిధులుతో పాటు, రాష్ట్ర ఆదాయం, వ్యయం, బేరీజు వేసుకుని శాఖల వారీగా జరిపిన కసరత్తులో ఆ మొత్తాన్ని 2.79 లక్షల కోట్ల రూపాయల వరకూ కుందించినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. ప్రస్తుత 2022-23 వార్షిక అంచనా బడ్జెట్ 1.89 లక్షల కోట్ల రూపాయల మేర ఆదాయం, వ్యయం కాగా, 29,728.44 కోట్ల రూపాయల మూలధన వ్యయంతో సహా మొత్తం 2.56 లక్షల కోట్ల రూపాయలను ప్రతిపాదించింది. దీని కన్నా 2023-24 బడ్జెట్‌లో 17 వేల నుండి 23 వేల కోట్ల రూపాయల వరకూ అదనంగా ఉండే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోపక్క కొత్త బడ్జెట్‌లో వ్యవసాయ, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ముఖ్యంగా ఎన్నికల ఏడాది కావడంతో రుణ మాఫీని ఈ ఏడాదిలోనే పూర్తి చేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయానికి దాదాపు 26 వేల కోట్ల రూపాయల వరకూ కేటాయిస్తున్నట్లు సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి. రైతు బంధుకు 15 వేల కోట్ల రూపాయల మేర కేటాయింపులు ఉండనున్నాయి. ప్రస్తుత 2022-23 అంచనా బడ్జెట్‌లో వ్యవసాయానికి 22,139 కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటి వరకూ 18,780 కోట్ల రూపాయలను విడుదల చేసింది. మరోపక్క ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల సంక్షేమానికి సుమారు 36 వేల కోట్ల రూపాయల వరకూ కేటాయిస్తున్నారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు అమలు చేయనున్న నేపథ్యంలో ఈ సారి 19 వేల కోట్ల రూపాయల వరకూ కేటాయింపులు జరిపే వీలున్నట్లు సమాచారం. ప్రస్తుత బడ్జెట్‌లో దళిత బంధుకు 17 వేల కోట్ల రూపాయలు కేటాయించగా, కొత్త బడ్జెట్‌లో దీనికి అదనంగా దాదాపు మరో 2 వేల కోట్ల రూపాయలకు పెంచుతున్నారు. అలాగే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కోసం బడ్జెట్‌లో 3 వేల కోట్ల రూపాయల వరకూ కేటాయించనున్నారు.

# 2 వేల మంది వైద్యులతో యశోద హాస్పిటల్స్

# అంతర్జాతీయ పల్మనాలజీ సదస్సు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైద్య, ఆరోగ్య, శాఖ మంత్రి హారీశ్‌రావు




**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో 2వేల మంది వైద్యులతో అంతర్జా తీయ పల్మనాలజీ సదస్సును యశోద ఆసుపత్రి నిర్వహించింది. ఆదివారం ప్రారంభమైన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ప్రాంరంభించారు. ఈ సదస్సులో యశోద గ్రూప్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ జీఎస్‌రావు, డైరక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటి, యశోద పల్మనాలజీ వైద్యులు డాక్టర్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఆధునికతను సంతరించుకుంటూ తన పరిధిని విస్తరించుకుంటున్న ఊపిరితిత్తుల వైద్య విభాగం వైద్య విజ్ఞాన శాస్త్రంలో చోటుచేసుకుంటున్న సరికొత్త ఆవిష్కరణలపై దృష్టిసారించేందుకు వివిధ దేశాల వైద్య నిపుణుల మధ్య వైద్య విజ్ఞానాన్ని పంచుకోవడానికి వేదికగా నిలిచిందన్నారు. యశోద హాస్పిటల్స్ బ్రాంకస్-2023 దేశంలోనే వరుసగా మూడోసారి అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన అత్యాధునిక ప్రపంచస్థాయి అంతర్జాతీయ పల్మనాలజీ సదస్సు మరియు లైవ్ వర్క్ షాప్ ఇదే మొట్టమొదటిదన్నారు. నానాటికి పుట్టుకొస్తున్న కొత్తకొత్త మహమ్మారులు ఊపిరితిత్తుల వ్యాధులు, సుదీర్ఘకాలంగా వేధించే ఉబ్బస వ్యాధి నుంచి ప్రస్తుత కరోనా వైరస్ వరకు అనేక ఊపిరితిత్తుల వ్యాదులకు ఉపశమనం కలిగించే బ్రాంకి యాల్ థర్మో ప్లాస్టీ మరియు ఇంటర్వేషనల్ బ్రాంకోస్కోపిక్ థర్మల్ వెపార్ అబ్లేషన్(బీవీటీఏ) లాంటి అత్యాధునిక వైద్య విధానాలను దక్షిణాదిలో తొలిసారిగా ప్రవేశపెట్టిన ఘనత యశోద వైద్యులకు దక్కిందని యశోద ఆసుపత్రుల ఎండీ డాక్టర్ జీఎస్ రావు తెలిపారు.

# 31న మరో రూ.1,000 కోట్ల రుణం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మరో 1,000 కోట్ల రూపాయల మేర రుణం సేకరించనుంది. దీనికి సంబంధించి ఈ నెల 31వ తదీన రిజర్వ్ బ్యాంక్ బహిరంగ మార్కెట్‌లో బాండ్లను వేలం వేయనుంది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ద్వారా రాష్ట్ర ఆర్థిక శాఖ బాండ్లను జారీ చేసింది. రెండు సార్లుగా 500 కోట్ల రూపాయల చొప్పున రుణాన్ని సమీకరించనుంది. 19 యేళ్ల కాలానికి, 21 ఏళ్ల కాలానికి ఈ సొమ్మును సేకరించనుంది. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 31,500 కోట్ల రూపాయల మేర రుణాలను సమకూర్చుకోగా, తాజాగా జారీ చేసిన బాండ్లతో ఇది 32,500 కోట్ల రూపాయలకు చేరనుంది.

# ఇంటర్ ద్వితీయ విద్యార్థులకు 100 శాతం ప్రాక్టికల్స్: బోర్డు కార్యదర్శి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ చదువుతున్న ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులకు 100 శాతం సిలబస్‌కు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అయితే వీరికి నిర్వహించే మొదటి సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలను మాత్రం 70 శాతం సిలబస్‌కే నిర్వహించనున్నట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. మే, జూన్‌లో నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నట్టు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించి థియరీ పరీక్షలను మాత్రం 100 శాతం సిలబస్‌కే నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. అయితే ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకు నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు నిర్వహించే సిలబస్‌పై మాత్రం స్పష్టత ఇవ్వలేదు.

# స్పౌజ్ బదలీలు కొందరికే

**ఎస్‌జిటి, పండిట్, పిఇటి స్పౌజ్‌లకూ ఇవ్వాలి**

**తెలంగాణ స్టేట్ స్పౌజ్ ఫోరమ్**

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్పౌజ్ బదలీలు కొందరికి ఇచ్చి.. మిగిలిన వారిని ఆపడం బాధాకరమని తెలంగాణ స్టేట్ స్పౌజ్ ఫోరమ్ పేర్కొంది. ఎస్‌జీటీ, పీఈటీ, పండిట్ స్పౌజ్‌లకు అవకాశం ఇవ్వాలని స్పౌజ్ ఫోరమ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తెలంగాణ స్టేట్ స్పౌజ్ ఫోరమ్ ఆదివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. నిలిచిపోయిన ఉపాధ్యాయ దంపతులకు బదలీల ఉత్తర్వులు ఇప్పించిన ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు ఫోరమ్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం తీసుకున్న ఈ నిర్ణయంతో స్పౌజ్ బదలీల కోసం ఎదురు చూసిన ఉపాధ్యాయ కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. 13 జిల్లాల్లో స్పౌజ్ బదలీ కోసం 2100 కుటుంబాలు సంవత్సర కాలంగా ఎదురు చూస్తున్నాయని.. ప్రభుత్వం కేవలం 615 మందికి మాత్రమే బదలీలకు అవకాశమిచ్చిందని.. అదీ కూడా స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌లో మాత్రమే అనుమతించారని స్పౌజ్ ఫోరం సభ్యులు విమర్శించారు. ఎస్‌జీటీ కేడర్ ప్రతి జిల్లాలోనూ ఖాళీలు ఉన్నాయని.. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్ ప్రక్రియ ద్వారా ఎస్‌జీటీ పోస్టులు పెద్దసంఖ్యలో ఖాళీలు ఏర్పడనున్నాయన్నారు. ఎస్‌జీటీ, భాషా పండితులు, పీఈటీ కేడర్‌లోని స్పౌజ్ బదలీలకు అనుమతించి న్యాయం చేయాలని సీఎం కేసీఆర్, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావును ఫోరమ్ నేతలు అభ్యర్థించారు. 13 జిల్లాల్లో మిగిలిపోయిన ఎస్‌జీటీ, భాషా పండితులు, పీఈటీల స్పౌజ్ అప్పీళ్లు అన్నింటినీ వెంటనే క్లియర్ చేయాలని ఫోరమ్ నేతలు తెలిపారు.

# మాజీమంత్రి వట్టి వసంత్‌కుమార్ కన్నుమూత

- పలువురు ప్రముఖుల నివాళులు



వట్టి వసంత్‌కుమార్ (ఫైల్)

**తాడేపల్లిగూడెం, జనవరి 29, ప్రభాతవార్త:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రాష్ట్ర మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ (70) శనివారం అర్ధరాత్రి విశాఖ పట్నం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూసారు. ఆదివారం ఉదయం ఆయన మృత దేహాన్ని స్వగ్రామమైన భీమ డోలు మండలం పూళ్ల సమీపంలోని పల్లపూరు గ్రామానికి తీసుకువచ్చారు. పలువురు ప్రముఖులు, అభిమానులు వసంత్ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వసంత్ కుమార్ పశ్చిమగోదావరి జిల్లాలోని సుప్రసిద్ధమైన రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన తాత పసల సూర్యచంద్రరావు 1952 లో అలంపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతిగా పని చేసారు. ఆంధ్రప్రదేశ్ సంగీత,నాటక అకాడమీ అధ్యక్షునిగా, ఎమ్మెల్సీగా సేవలు అందించారు. వసంత్ తండ్రి వట్టి వెంకటరంగ పార్థసారధి డిసిసిబి ఛైర్మన్‌గా సేవలందించారు. అగ్రికల్చర్ బి.ఎస్.సి., ఎం.బి.ఏ. పూర్తి చేసిన వసంత్ కొంతకాలం అధ్యాపకునిగా పని చేసారు. రాజశేఖర్‌రెడ్డి సహచరునిగా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో కొనసాగారు. 2004 నుంచి 2014 వరకు పది సంవత్సరాల పాటు ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి మంత్రివర్గాలలో అనేక కీలక శాఖలకు మంత్రిగా వట్టి వసంత్ కుమార్ పని చేసారు. గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటక శాఖ, యువజన సర్వీసులు శాఖ మంత్రిగా పదవులు నిర్వర్తించారు.

**ఎపి డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ దిగ్భ్రాంతి**

మాజీ మంత్రి వసంత కుమార్ మృతి పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు వసంత్ ఎనలేని సేవలు అందించారని సంతాప సందేశంలో పేర్కొన్నారు. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఉంగుటూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది అనేక కీలక శాఖలకు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి జిల్లా అభివృద్ధికి విశేషమైన కృషి చేసారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఆయనతో కలిసి పనిచేసిన అనుభవం తనకుందన్నారు. వసంత్ మృతితో తాను వ్యక్తిగతంగా మంచి మిత్రుడిని కోల్పోయానని విచారం వ్యక్తం చేసారు. జిల్లా రాజకీయాలకు ఆయన మృతి తీరని లోటని నివాళులు అర్పించారు. వసంత్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.

## వినియోగదారులు కోరితే..

# సోలార్ పవర్ సరఫరా బాధ్యత డిస్కంలదే

- కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ స్పష్టీకరణ

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** పూర్తిగాను లేక నిర్ణీత యూనిట్ల మేరకు సోలార్ విద్యుత్‌యే కావాలని వినియోగదారులు కోరితే ఆ మేరకు వాటిని సరఫరా చేసే బాధ్యత విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) దేనని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు వీటికి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేసింది.

బహిరంగ మార్కెట్లో కర్బన ఉద్గారాలు లేని పర్యావరణానికి మేలు చేసే గ్రీన్ ఎర్జీని (సోలార్ విద్యుత్) కొనుగోలు చేస్తే ట్రాన్స్‌మిషన్, క్రాసన సబ్సిడీ సర్‌చార్జి, వీలింగ్, స్టాండ్ బై చార్జీలు, బ్యాంకింగ్ చార్జీలతో పాటుగా, లోడ్ డిస్పాచ్ సెంటర్ చార్జీలు వసూలు చేసుకోవచ్చని పేర్కొంది. అయితే మున్సిపాల్టీల్లోని వ్యర్థాలతో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను బహిరంగ మార్కెట్లో (ఓపెన్ యాక్సెస్) కొనుగోలు చేస్తే అదనపు సర్ చార్జీ, క్రాస్ సబ్సిడీ సర్‌చార్జి వసూలు చేయకూడదని వెల్లడించింది. కాగా ఏదైనా సంస్థ తమ అవసరాల్లో కొంత శాతం మేరకు లేదా పూర్తిగా పునరుత్పాదక విద్యుత్‌ను కొనుగోలు చేసి వారుకునే వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు సోలర్ విద్యుత్‌ను సమీకరించి సరఫరా చేయాలని పంపిణీ సంస్థలకు విజ్ఞప్తి చేయవచ్చు. కాయప్టివ్ విద్యుత్ ప్లాంట్ లేదా ఓపెన్ యాక్సెస్ ద్వారా అందుబాటులో ఉన్న సోలార్ విద్యుత్‌ను రెవన్యూవబుల్ ఎనర్జీ సర్టిఫికెట్లను కొనుగోలు చేసుకోవచ్చు.

ఓపెన్ యాక్సెస్‌లో సోలార్ విద్యుత్ కొనుగోళ్లకు వచ్చే దరఖాస్తులన్నింటినీ 15 రోజుల్లోగా పరిష్కరించాల్సి ఉంటుంది. 100 కిలోవాట్స్, ఆపై కాంట్రాక్టెడ్ లోడ్, శాంక్షన్ లోడ్ ఉన్న వినియోగదారులకు మాత్రమే ఓపెన్ యాక్సెస్ అనుమతి ఉంటుంది. మరోపక్క ఓపెన్ యాక్సెస్‌లో పునరుత్పాదక విద్యుత్ కొనుగోళ్లకు అనుమతులు నేరుగా కేంద్రం నుండి లభించేలా చర్యలు చేపట్టింది. కేంద్రం ఏర్పాటు చేసే నోడల్ ఏజెన్సీ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి సింగిల్ విండో విధానం ద్వారా సంబంధిత విద్యుత్ నియంత్రణా మండళ్లకు (ఈఆర్సీ) వాటిని పంపిస్తుంది. ఈఆర్సీ అనుమతులు ఇస్తుంది.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

ఆదిలాబాద్ (13-02-23): PV97GOL3634639, 3577954, 3644638, 3564625, 3535854 ఆర్మూర్ జిఎల్ (13-02-23): PB56GOL3521820, 3502114, 3541292, 3564462 భోధన్ (13-02-23): P90HGOL3551095, 3565317, 3500907, 3546543, 3501819, 3555068, 3551141, 3653630, 3632295, 3660218, 3533793, 3538749, 3618061, 3573223, 3539275, 3620517, 3618038, 3533023, 3533166, 3618248, 3558003 భోంగీర్ (13-02-23): P93HGOL3499595 భూపాలపల్లి (13-02-23): PZ34GOL3574174, 3595120, 3573566, 3573482, 3595712 చౌటుప్పల్ (13-02-23): P56MGOL3516262, 3523259, 3574124, 3518550, 3606953, 3529003 గద్వాల్ (14-02-23): P4J7GOL3500645 గజ్వేల్ (14-02-23): P99CGOL3621412, 3527669, 3634493 హాలియా (14-02-23): P96UGOL3518853, 3612883, 3586086, 3518287, 3651684 హుస్నాబాద్ (14-02-23): P59MGOL3521393, 3505911, 3517070 ఇబ్రహీంపట్నం (14-02-23): P19WGOL3500601, 3571293, 3625615 జగిత్యాల (14-02-23): PU61GOL3555041, 3552195, 3557902, 3574408, 3601818, 3619826 జమ్మికుంట (14-02-23): P6V1GOL3605827, 3619603 జనగాం (15-02-23): PZ29GOL3517611, 3521500 కాగజ్‌నగర్ (15-02-23): P71MGOL3640778, 3619829, 3651585, 3606563, 3632356 కామరెడ్డి జిఎల్ (15-02-23): P86QGOL3505988, 3506450, 3618885, 3633231, 3529283, 3638628, 3535720, 3528882, 3630333, 3535746, 3566572, 3505195, 3515801, 3521703, 3506961, 3585871, 3636202, 3521562, 3567071, 3599533, 3496828, 3584134, 3580987, 3572607, 3540953, 3648110, 3552581, 3612062, 3552900, 3644649, 3502010, 3502228, 3521421 కరీంనగర్ (15-02-23): P565GOL3608637 ఖమ్మం (15-02-23): P546GOL3614631, 3638867, 3501473, 3612739, 3566502, 3552066, 3565604, 3566283, 3564917, 3586441, 3500360, 3571617, 3557450, 3553688, 3612666, 3526867, 3522026, 3584803 ఖమ్మం జిఎల్ (15-02-23): PB54GOL3512165, 3541572, 3517728, 3594008 కోరుట్ల (15-02-23): PV44GOL3509648, 3660115, 3626355, 3652148, 3598929, 3578271 కొత్తగూడెం (15-02-23): P7B6GOL3502294 మధిర (16-02-23): P6K8GOL3572684 మహబూబ్‌నగర్ (16-02-23): P551GOL3613741, 3658359, 3611848, 3638993, 3499245, 3533043 మంచిర్యాల (16-02-23): P544GOL3592587, 3648041, 3620192, 3535382, 3594861, 3614789, 3612265, 3567149, 3502404 మణుగూరు (16-02-23): P21QGOL3535562 మెదక్ టిఎల్ (16-02-23): P92HGOL3564507, 3535571, 3633378, 3634268, 3593646 మిర్యాలగూడ (16-02-23): P7B7GOL3606038, 3632047 నాగర్‌కర్నూల్ (16-02-23): P21DGOL3518163, 3522765, 3499592, 3504356, 3561647, 3653761, 3619067, 3564319, 3647869, 3625949, 3545230, 3567873 నల్గొండ (16-02-23): P558GOL3572877, 3632077, 3609180, 3609115, 3571897, 3608096 నర్సంపేట (16-02-23): P23DGOL3572616, 3605573 నిర్మల్ (17-02-23): PU60GOL3647810, 3598797, 3538487 నిజామాబాద్ (17-02-23): P561GOL3601206, 3611936, 3527667, 3600354, 3659483, 3565128, 3632918, 3560828, 3640455, 3638450, 3632675, 3611925, 3626208, 3660418, 3564962, 3540896, 3534144, 3534924, 3613099, 3626782, 3554008, 3638699 నిజామాబాద్ జిఎల్ (17-02-23): PB94GOL3559652, 3524028, 3527373, 3517030, 3635135, 3640908, 3584348, 3552044, 3559155 పటన్‌చెరు (17-02-23): PY29GOL3645136 పెద్దపల్లె (17-02-23): PZ33GOL3592795, 3593048, 3501811 రామగుండం (18-02-23): P6W4GOL3533839, 3659373, 3634872, 3517731, 3607761, 3500454 సదాశివపేట (18-02-23): P91HGOL3500447, 3586467, 3560242, 3595444, 3647338 సహదనగర్ (18-02-23): P22DGOL3505351, 3564573, 3505287, 3560342 సంగారెడ్డి (18-02-23): P4D3GOL3518114, 3612268, 3640839, 3558184, 3621028, 3511550, 3574578, 3571430, 3585075, 3546917, 3547193 సతుపల్లి (18-02-23): P94HGOL3524615, 3621385, 3506348, 3632386, 3634277, 3599674, 3595528, 3600452, 3651275 శంషాబాద్ (18-02-23): PY30GOL3532865, 3618387, 3578583 సిద్దిపేట్ (18-02-23): PU57GOL3515921, 3539725, 3606252 వనపర్తి (20-02-23): PU55GOL3627010, 3638505, 3633204, 3585819 వరంగల్ (20-02-23): P592GOL3529552, 3565053, 3600906, 3529800, 3618819 వరంగల్ జిఎల్ (20-02-23): P04IGOL3564897, 3593666, 3620165, 3584485, 3599827, 3579587 వరంగల్ జిఎల్ రెండు (20-02-23): PB55GOL3601240, 3566116 యెల్లందు (20-02-23): P20QGOL3534315, 3564995, 3585301

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ముఖం ముడతలు పడినా,
హృదయం ముడతలు పడనీయకు.

-తోరుదత్

# దేవుడిపై భారం వేసిన పాకిస్థాన్!

ప్రభుత్వాల నిర్వాకమో,లేక పాలనాపరంగా ఉన్న వైఫల్యాలైనా కావచ్చు. అదీకాదనుకుంటే పెచ్చుమీరిన అవినీతి, అక్రమాలు,ఆశ్రిత పక్షపాతమైనా కావచ్చేమోకాని ప్రస్తుతం పొరుగుదేశం పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో కూరుకునిపోయిఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సైతం ఆంక్షలు ప్రకటించి పరిమితులు విధించడంతో బెయిలౌట్ ప్యాకేజి అందుతుందన్న ధీమా కూడా ఎక్కడా కనిపించడంలేదు. నిత్యావసర వస్తువులు చుక్కలనంటా యి.పెట్రోలు,డీజిల్ ఇలా ఒకటేమిటి అన్నింటికి చెల్లింపుల్లో డాలర్‌నిధులు లేకపోవడంతో పాక్‌ఇపుడు ఇతరదేశాల ఉదారతపైనే ఆధారపడింది. అంతేకాకుండా పాకిస్థాన్ ఆర్థికమంత్రి అయితే ఏకంగా అల్లాపైనే భారం వేసి ముందుకుపోతున్నామని చెప్పారు. సంస్థాగత లోపాలను సవరించుకుంటూ, సమతుల్యం చేసుకుంటూ ముందుకు పోవాల్సిన తరుణంలో తమదేశం అల్లాపేరుమీద ఏర్పడినందున భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలంటే అల్లాయే ఏదో ఒకటి చేయకపోరని మరీ చెప్పుకొచ్చారు. అదికూడా ఒక కీలకమైన ముఖ్యులు, పలువురు మేధావులు వివిధ రంగాల నిపుణులు పాల్గొన్న సమావేశంలో ఆర్థిక మంత్రి ఇషాక్‌ధర్ చేసిన వ్యాఖ్యలు అందరినీ నివ్వెరపోయేలా చేసాయి. పాకిస్థాన్‌ను అభివృద్ధిపథంలోకి తీసుకురావడం అల్లాదే బాధ్యత అనిఅన్నారు. ప్రపంచంలో ఒక్కపాకిస్థాన్ మాత్రమే ఇస్లామ్‌పేరిట ఏర్పాటయిందని అందువల్ల అల్లా అనుగ్రహంతో వచ్చినందున దేశ అభివృద్ధికూడా ఆయనదే బాధ్యత, ఆయనపైనే భారం వేసామని చెప్పుకొచ్చారు. అల్లాపాకిస్థాన్ సృష్టించినట్లయితే ఆయనే పరిరక్షిస్తారని, అభివృద్ధిచేసి ప్రకాశింపచేస్తారని మరీ ఆర్థికమంత్రి కుండ బద్దలుకొట్టినట్లు చెప్పారు.ఒక ప్రభుత్వ కేబినెట్‌లో అత్యంత కీలకమైన ఒకవిధంగా చెప్పాలంటే నెంబర్‌టూ స్థానంలో ఉన్నమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రపంచం యావత్తూ నివ్వెరపోయేలాచేసింది. ప్రస్తుత ప్రభుత్వం ముందు అనేక సవాళ్లున్నాయని చెపుతూ ఇమ్రాన్‌ఖాన్‌పై విమర్శల దరువువేసారు. పనామా కుంభకోణాలపేరుతో నవాజ్‌షరీఫ్‌ప్రభుత్వాన్ని కూలదోసివచ్చిన ప్రభుత్వంఅనేక లోపభూయిష్ట విధానాలు అమలుచేయడంతో నేటి ఆర్థిక సంక్షోభానికి కారణమైందంటూ చెప్పుకొచ్చిన ఆర్థికమంత్రి తమ ప్రభుత్వం ఏంచేస్తుందన్నది మాత్రం స్పష్టంచేయలేదు.దక్షిణాసియాలో అద్భుత పనితీరు చూపిచేపాకిస్థాన్ స్టాక్ మార్కెట్‌లో స్టాక్స్ అన్నీ కుప్పకూలుతున్నాయి. నవాజ్‌షరీఫ్ కాలంలో ప్రపంచంలోనే ఐదోర్యాంకు సాధించింది. దిగుమతులు చెల్లింపులకు సైతం డాలర్‌కరెన్సీలేని పాకిస్థాన్ తీవ్ర ఆర్థికసంక్షోభంలో ఉంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు 923 మిలియన్ డాలర్లు క్షీణించి 3.68 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. పాకిస్థాన్ ఐఎంఎఫ్ నుంచి 2019లో ఆరుబిలియన్ డాలర్లు బెయిలౌట్ ప్యాకేజిని అందుకోగలిగింది. మరో 1.1 బిలియన్ డాలర్లను గత ఏడాదే సాధించుకున్నప్పటికీ వరదల రూపంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో పరిస్థితిలో ఎంతమాత్రం మార్పు రాలేదు. ఆర్థిక పునరేకీకరణలో విఫలం కావడంతో పాకిస్థాన్‌కు నిధులు పంపిణీని ఐఎంఎఫ్ నిలిపివేయడంతో మరోసారి దాయాది పరిస్థితి దిక్కుతోచని విధంగా తయారయింది. ప్రస్తుతం డాలర్‌తో రూపాయి మారకం విలువలు 200కి చేరిందంటేనే పాకిస్థాన్ సంక్షోభ పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు. ఒక్కరోజులోనే 12 రూపాయలు క్షీణించింది. ఇంటర్‌బ్యాంక్ మారకం విలువల రేటులో అన్ని కరెన్సీల కంటే అత్యంత తక్కువస్థాయికి పడిపోయింది. చుట్టుముడుతున్న పరిస్థితులవల్లనేమో ఏమోకాని ఆర్థిక మంత్రి ప్రస్తుతం పాకిస్థాన్‌ను అల్లాయే కాపాడతాడంటూ వ్యాఖ్యలు చేసారనిపిస్తోంది. ప్రపంచంలో తమ దేశం మాత్రమే ఇస్లాం పేరిట స్థాపితం అయిందని, అందువల్ల అల్లా తమ దేశంపట్ల ప్రత్యేక శ్రద్ధతో చూస్తారన్న ధీమాను వ్యక్తం చేయడం చూస్తుంటే పాలకుల వైఫల్యాల నుంచి గట్టెక్కేపరిస్థితులు కనిపించక, తీవ్ర అసహనంతోనే ఈ వ్యాఖ్యలు చేసారనిపిస్తున్నది. అందులోనూ ఆర్థిక మంత్రిత్వశాఖ లాంటి కీలక శాఖను పర్యవేక్షిస్తున్న మంత్రి స్వయంగా ఈ వ్యాఖ్యలు చేయడాన్ని చూస్తుంటే ఎంతో చేయాలని తపనఉన్నా ఏమీ చేయలేని పరిస్థితిని, నిస్సహాయతను స్పష్టంచేసినట్లుగా కనిపిస్తోంది. అదేమి దురదృష్టమోకానీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం కింద పాలనాపగ్గాలు చేపట్టిన మరుసటిరోజు నుంచి పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి పెనుసవాళ్లు చుట్టుముట్టాయి. గల్ఫ్‌దేశాలనుంచి కానీ ఇస్లామిక్ దేశాల కూటమి నుంచి కూడా ప్రస్తుత పాలక ప్రభుత్వానికి అంతంతమాత్రంగానే సాయం అందుతోంది. నిన్నమొన్నటివరకూ పెద్దన్నగా అండగా నిలిచిన సౌదీ కూడా ఇపుడు ఆశించిన స్థాయిలో ఉదారతను చూపించడంలేదనే ఆక్రోశం పాక్ పాలకుల్లో కనిపిస్తోంది. మరోపక్క పెద్దదిక్కుగా నిలిచి ప్రాజెక్టులకు నిధులు సాయం చేస్తూ, భారీ ప్రాజెక్టులను ఆధునీకరించుకుంటూ స్వామికార్యంతోపాటు స్వకార్యాన్ని కూడా చైనా చక్కబెట్టేసుకుంటున్నది. ఇచ్చిన రుణం, నిధులు ముక్కుపిండి మరీ వసూలు చేస్తోంది. ఈతరుణంలో అలిసి సొలిసిన ఆర్థిక మంత్రికి దేవుడుగుర్తుకురావడం సహజపరిణామమే. అందువల్లనే పరిస్థితులకు అనుగుణంగా తీవ్ర అసహనం, సవాళ్లకు ఎదురీత వంటి వాటితో పాకిస్థాన్‌ను అల్లాయే పరిరక్షించకపోతాడా అంటూ ఆర్థికమంత్రి తన వింతవైఖరిని బయటపెట్టుకున్నారు. అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడంతోపాటు అగ్రరాజ్యాల నుంచి రుణసమీకరణ పెట్టుబడుల సమీకరణతో దేశాన్నిగట్టెక్కించాల్సిందిపోయి అంతాఆయనే అన్నీఆయనే అంటూ దేవుడిపై భారంవేసి చేతులుదులిపేసుకుంటే పాలక ప్రభుత్వ మనుగడకు చివరిరోజులు దాపురిస్తాయని గుర్తెరగాలి.

కాలం మారినా, స్థలం మారినా
మనసు మారదు. దాని స్థలంలోనే
అది ఉంటుంది.



మిల్టన్

పాలు విరిగితే ఎంత చిలికినా
వెన్నరాదు. అలానే మనసు విరిగిన
మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

## ప్రజావాక్కు



### అధికారులపై దురుసు ప్రవర్తన?

ప్రభుత్వ పాలనలో ప్రజాప్రతినిధులు, అధికారుల పనితీరు ఎంతో ముఖ్యం. ఇరువురి సమన్వయంతోనే ప్రజాసమస్యలు, సర్కారు అభివృద్ధి పనులు ముదుకు సాగుతాయి. అయితే అక్కడక్కడ వీరిసమన్వయ లోపంతో అధికారులపై ప్రజాప్రతినిధులు దురుసుగా ప్రవర్తిస్తూ అవమానిస్తున్నారు. అందులో ఎక్కువగా మహిళా ప్రజాప్రతినిధుల భర్తలు ఉండడం గమనార్హం. దీనికి గణతంత్ర దినోత్సవం రోజున కరీంనగర్ జిల్లా మానుకొండూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఏఇ తిరుపతిపై ఎంపిపి సులోచన భర్త శ్రీనివాస్ రెడ్డి దురుసుగా ప్రవర్తించి నీటిసీసా విసరడమేనిదర్శనం.పిహెచ్‌సి నిర్మాణ భూమిపూజ గురించి ఎఇని ఎంపిపి భర్త అడిగే హక్కు ఎక్కడిది. ఇది అధికారపార్టీ ప్రజాప్రతినిధుల దురహంకారంగా భావించవచ్చు. అధికారుల స్థాయిని మరచి చిల్లరగా ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థలో ఇది ఎంతవరకు సమంజసం. వారి పట్ల దురుసు ప్రవర్తనా? అధికారుల విధులకు ఆటంకం కలిగించినా, దూషించిన సామాన్యులపై కేసులు మోపుతున్నారు. మరి ప్రజప్రతినిధులపై ఎందుకు చర్యలు తీసుకోరు?

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ఎరువుల కొరత పట్టదా?

ముఖ్యమంత్రి సొంత జిల్లాతోసహా రాష్ట్రవ్యాప్తంగా రబీ పంటలకు కావల్సిన ఎరువులు లభించక రైతులు ఇబ్బందిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో ఆర్‌బికెలు చేష్టలుడిగి చోద్యం చేస్తున్నాయి. వ్యవసాయశాఖలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో సమస్య మరింత జటిలమయింది. పాలకుల నిష్క్రియాప్రియత్వంతో రైతులు అన్నివిధాలా నష్టపోతున్నారు. ఈ ప్రభుత్వంలో ఎక్కువగా నష్టపోతున్నది రైతాంగం అని చెప్పకతప్పదు. 70శాతం మంది వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్న రాష్ట్రంలో ఇలాంటి దుస్థితి రావడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రహస్యం ఎందుకు?

ఆంధ్రప్రదేశ్‌కు జిఎస్టీ ఇతర రూపాల్లో వచ్చిన రూ.982 కోట్లు కేంద్రం వెనక్కి తీసుకోలేదని మంత్రి బుగ్గన వివరణ ఇచ్చారు. ఉద్యోగుల జీతాలు,పెన్షన్లు సాంకేతిక సమస్యల వలన వారం, పది రోజులు ఆలస్యమవుతున్నాయని చెప్పారు. పనిలో పనిగా గత ప్రభుత్వంపై బురద జల్లి, తాను తక్కువ వడ్డీకి అప్పు తీసుకువస్తున్నట్లు సమర్థించుకున్నారు. అయితే తీసుకువస్తున్న అప్పుల నుండి, విడుదల చేస్తున్న జి.ఓల వరకు ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారు.

-కె. అశోక్‌కుమార్, విజయవాడ

### ప్రాతిపదిక ఏది?

జనసేనతో పొత్తు కొనసాగుతుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. అయితే జనసేన పార్టీతో ఏ సందర్భంలోనూ రాష్ట్ర బిజెపి వారు కలిసిపాల్గొన్న దాఖలాలు లేవు. పొత్తుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ లేదు.కనీస ఉమ్మడి కార్యాచరణ లేదు. అలాగే బిజెపి వారు తెలుగుదేశంతో పొత్తు లేదంటుంటే అందుకు విరుద్ధంగా జనసేన పావులు కదపడం చూస్తున్నాం.ఈ పోకడ ఇరు పార్టీలకు మంచిదికాదు. ప్రజా క్షేత్రంలోస్పష్టత,పారదర్శకత లేకుండా ప్రజావిశ్వాసాన్ని పొందలేరు. బిజెపి విషయానికి వస్తే వారు అధికార పార్టీతో లాలూచీ రాజకీయం నెరుపుతున్నారన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. జనసేన పార్టీ వారు ఈ వాస్తవం పరిగణనలోకి తీసుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అహర్నిశలు శ్రమించాలి

భారత్‌లోని మొత్తం సంపదలో 40 శాతం కేవలం ఒక్క శాతం ధనవంతుల దగ్గరే ఉన్నదని, అట్టడుగున ఉన్న 50 శాతం జనాభా వద్దకేవలం మూడు శాతం సంపద మాత్రమే ఉన్నదని ప్రముఖ హక్కుల సంస్థ ఆక్స్ ఫామ్ ఇంటర్నేషనల్ భారత్‌లోని ఆర్థిక అసమానతలపై సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం సందర్భంగా నివేదికను వెల్లడించింది. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా భారత్‌లో పరిస్థితి ఇంత దారుణంగా ఉండటం, ధనవంతులు మాత్రమే బాగుపడడం మిక్కిలి శోచనీయం. మేము అదిచేసాం, ఇదిచేసాం అని గొప్పలు చెప్పుకునే నాయకులు ఇకనైనా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఒట్టి మాటలు కట్టిపెట్టి, గట్టిమేలు తలపెట్టాలి. అట్టడుగున ఉన్న వారి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ప్రచార సాధనంగా రేడియో

మోడీ పాల్గొనే ప్రతి ఒక్క కార్యక్రమాన్ని తప్పనిసరిగా ప్రత్యక్ష ప్రసారం చేస్తుంటుంది ఆల్ ఇండియా రేడియో. జాతీయ వార్తల్లోనే కాక ప్రాంతీయ వార్తలు, గంట గంటకు ప్రసారమయ్యే వార్తల ముఖ్యాంశాల్లోనూ మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చెబుతుంటుంది. ఇవి చాలక ప్రత్యేక కార్యక్రమాలను కూడా ప్రసారం చేస్తుంటుంది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకేమో అంతగా ప్రాధ్యాత ఇవ్వడం లేదు. నామ్‌కే వాస్తేగా చెప్పి ఊరుకుంటోంది. మోడీ ప్రధాని అయ్యాక అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టిపోయాయి. విశ్వసనీయతను కోల్పోయాయి. ఆల్ ఇండియా రేడియో వాటిల్లో ఒకటిగా ఉంది.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యా ప్రగతిలో మన ప్రస్థానం?

స్వాతంత్య్రంవచ్చిన తొలినాళ్లలో కేవలం 12శాతంఅక్షరాస్యత, 2.10లక్షల పాఠశాలలతో ప్రారంభించిన ప్రయాణం నేడు 77.70 శాతం అక్షరాస్యత, 15,09,136 లక్షల బడులతో విరాజిల్లుతుంది. నేటికి మనదేశం విద్యాప్రగతి పథంలో పయనిస్తున్నప్పటికీ, ఇంకా వేగాన్ని పెంచుకొని ప్రపంచ దేశాలకు మనదేశం విద్యా ప్రధాన కేంద్రంగా బాసిల్లేలా పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి. ప్రపంచ జనాభాలో చైనాదేశాన్నిమించి మనం మొదటిస్థానం చేరుతున్నట్టు తెలుస్తుంది.అలాంటివేళ పాలకులు ఇంకా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమకాలీనసవాళ్లకు ధీటైనవిధాన నిర్ణయాలతోపాలన సాగించాలి. ఇదే తక్షణ కనీస బాధ్యతనేది విస్మరించరాదు.



మేకిరి దామోదర్

ఆది మానవ దశ నుంచి ఆధునిక మానవుని సమకాలీన వికాసానికి, శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి, చైతన్యానికి ప్రధాన కారణం విద్య. లోకాలు నశించినా విద్యనశించదు. నిజంగా చెప్పాలంటే సంపద అంటే విద్య మాత్రమే. దీనిని పాలకులు, వారసులకు బాధ్యతతో అందించాల్సి ఉంది. మిగిలినది ఏది అసలైన సంపద కానేకాదు. అలా పూర్వ కాలం నుండే మన భారతదేశం ప్రపంచ దేశాలకు విద్యాధామంగా విరాజిల్లింది. గణితం, ఖగోళం, ఆయుర్వేదం, తత్వశాస్త్రం వంటి వాటికి కేంద్రబిందువు.ఆ కాలంలో చైనా,ఇండోనేషియా, కొరియా, జపాన్, పర్షియా, మయన్మార్, టర్కీ మొదలగు దేశాల విద్యార్థులు ఇక్కడే విద్య నేర్చుకున్నారు. నాటి నుండి భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా మనదేశం నిలిచింది. స్వాతంత్య్రానికి ముందే ఆంగ్లేయులు మద్రాస్, బొంబాయి, బెంగాల్ తదితర ప్రాంతాల్లో ఓ సర్వే చేశారు. ప్రాంతీయ భాషల్లో పాఠశాలలు విరివిగా ఉన్నాయని, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఆ సర్వేలో తెలుసుకున్నారు. అంతేకాదు ఐరోపా ఖండంలోని పాఠశాలలన్నీ కలిపినా భారతదేశంలోని బడులకు సరిపోవని ఆ సర్వే నిర్ధారించింది. ఒకసారి బ్రిటిష్ పార్లమెంట్‌లో 1835 ఫిబ్రవరి రెండున మైకేల్ అనే పార్లమెంటేరియన్ ప్రసంగిస్తూ నేను భారతదేశమంతటా పర్యటించాను, అక్కడ దారిద్య్రమే లేదు. ఆ దేశంలో మహత్తర సంపద ఉండుటకు కారణం ఆదేశ విద్యావిధానమే అన్నారు. భారతీయ విద్యావిధానాన్ని ధ్వంసం చేయకపోతే దానిని బానిసగా మార్చలేం అన్నారు. అలా మొదలైన ఆంగ్లేయ పాలకుల కుట్రలు, కబంధహస్తాల్లో మన సంపద దోపిడీతోపాటు దేశంలో మెకాలే విద్యావిధానాన్ని ప్రవేశపెట్టి గురుకుల విద్యను ధ్వంసం చేశారు. ఆనాటి నుండి మొదలైన విద్యావిధ్వంసంతో మన చదువుల రూపురేఖలు మారిపోయి, భారతీయ సమాజాన్ని బానిస బతుకులుగా మార్చబడినాయి. మనదేశానికి స్వాతంత్య్రం వచ్చాక విద్యావ్యవస్థను సరిదిద్దే క్రమంలో అనేక ఆటుపోటులు ఎదుర్కొని నిలదొక్కుకుంటుంది.ఓనమాల దశ నుంచి విశ్వవిద్యాలయ, సాంకేతిక విద్యల వరకు ఎన్నో విజయాలు సాధించాం. మేధాసంపత్తి, నైపుణ్యాలలో మన భారతీయులే ప్రముఖులై నేడు వారు ప్రపంచ దిగ్గజ సంస్థలకు, కంపెనీలకు అధిపతులైనారు. వారంతా మన దేశంలోనే విద్య నేర్చుకున్నారు, మనవారే. మనదేశంలో విద్యాభివృద్ధి కొనసాగుతున్నప్పటికీ, ఇంకా చేరుకోవలసిన గమ్యాలు, ఛేదించాల్సిన సవాళ్లు చాలానే ఉన్నాయి. స్వాతంత్య్రం అనంతరం దేశ విద్యారంగంలో మార్పుల కోసం విద్యాకమిషన్లు వేశారు. భారత ప్రభుత్వచట్టం 1935 ప్రకారం విద్యను అందించే బాధ్యత రాష్ట్రాలది. అలా కాకుండా దేశవ్యాప్తంగా ఒకే విద్యావిధానం ఉండాలని జాతీయ విద్యావిధానం నిర్దేశించడంతో 1976లోరాజ్యాంగ సవరణ చేపట్టి, విద్యను ఉమ్మడిజాబితాలో చేర్చారు. జాతీయ చట్టాల స్ఫూర్తి దెబ్బతినకుండా రాష్ట్రాలు తమ అవసరాల మేరకు వాటిని మార్పులతో అమలు చేస్తున్నాయి. ఇలా కేంద్ర,రాష్ట్రాల ఉమ్మడి కృషితో విద్యాభివృద్ధి కొనసాగుతున్నది. 1947లో విద్యకు కేంద్ర బడ్జెట్ రూ.1.38 కోట్లు కేటాయించగా నేడు రూ. 1.04 లక్షల కోట్లు. నాడు అక్షరాస్యత 12 శాతం ఉంటే నేడు 77.70 శాతం. విద్యార్థుల సంఖ్య నాడు (పాఠశాల, ఉన్నత విద్య కలిపి) 39.50 లక్షలుంటే నేడు అది30.29 కోట్లు. మనకు స్వాతంత్య్రం వచ్చేనాటికి 20 విశ్వవిద్యాలయాలుగా ఉండగా ఇప్పుడు అవి 1,055కు పెరిగినాయి. అలాగే నాడు ఇంజినీరింగ్ కళాశాలలు



కేవలం 33 ఉండేవి. ఇప్పుడవి ఏకంగా 3,600లకు చేరాయి. దేశంలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్య 44.50 కోట్లకు చేరినారు. ఇది రష్యా, పాకిస్థాన్, బ్రిటన్ల మొత్తం జనాభాతో సమానం. అలాగే 1947 లో కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి చేసిన ఖర్చు రూ.1.38 కోట్లు. అదే నేడు రూ.1.04 లక్షల కోట్లు. అమెరికా తర్వాత ప్రపంచంలో అత్యధికంగా ఆంగ్లం మాట్లాడుతుంది మన భారతీయులే. మనదేశం తర్వాత స్వాతంత్య్రం పొందిన దేశాలు విద్యాపరంగా మనకంటే ముందున్నాయి. విముక్తిలో వెనుక, విద్యలో ముందు 1948లో విముక్తి పొందిన దక్షిణ కొరియా 100 శాతం అక్షరాస్యతకు చేరుకుంటుంది. ప్రతిష్టాత్మకంగా క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్ పొందిన తొలి వంద యూనివర్సిటీల్లో ఏకంగా ఆరు వీరివే. పరిశోధనలకు అత్యధికంగా జిడిపిలో 4.91 శాతం ఖర్చు చేస్తున్న రెండవ దేశం ఇదే. 1948లో విముక్తి పొందిన ఇజ్రాయిల్, బర్మా అలాగే 1961లో విముక్తి పొందిన దక్షిణాఫ్రికా దేశాలు సంపూర్ణ అక్షరాస్యత దిశగా పయనిస్తున్నాయి. పరిశోధనలపై జిడిపిలో అత్యధికంగా ఇజ్రాయిల్ 4.95 శాతం ఖర్చు చేస్తుంది. 19-24మధ్య వయసు భారతీయుల్లో ఐదుశాతం మంది వృత్తి విద్యను నేర్చుకుంటుండగా అదే అమెరికాలో 52 శాతం, జర్మనీలో 75శాతం, దక్షిణ కొరియాలో 96 శాతం మంది శిక్షణ పొందుతున్నారు.2021గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 132దేశాల్లో భారతదేశం 46వస్థానం. ఇలా ప్రపంచస్థాయిలో మనకంటే వెనుకకు విముక్తి పొందిన దేశాలు ముందడుగు వేయడం గమనార్హం. వారి విధానాల నుండి స్ఫూర్తి పొంది, మనం ముందుకు వెళ్లాల్సి ఉంది. భారతదేశానికి స్వాతంత్య్రం సిద్ధించి 75వసంతాల అమృతోత్సవాలు జరుపుకున్నాం.వందశాతం అక్షరాస్యత సాధనలక్ష్యంగా సాగుతున్న దశాబ్దాల విద్యాకృషిలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాం. సమర్థులైన బోధకులు, మౌలిక వసతులు, నిధుల కొరత వేధిస్తూనే ఉంది.అయినా దృఢ సంకల్పంతో మనదేశం ముందడుగు వేస్తుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యాకేంద్రంగా మనదేశం పరిఢవిల్లుటకు నిపుణులు కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వాలు విద్యకు బడ్జెట్‌లో జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాలి. విద్యావ్యవస్థలో అన్ని స్థాయిల్లో సమర్థులైన బోధకులను తయారు చేసుకోవాలి. అత్యుత్తమ పాఠ్యప్రణాళికలు, మూల్యాంకన పద్ధతులను పాటించాలి. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల్ని, నైపుణ్యాల్ని మెరుగుపరచాలి. శాస్త్ర,సాంకేతిక, ఇంజినీరింగ్, గణిత, సైన్స్ రంగాల్లో బోధన, పరిశోధనల్లో బలోపేతం చేయాలి. యువతను ఉపాధి, ఉద్యోగ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే సంస్కృతిని చదువుల్లో భాగం చేయాలి. ఇంటర్ విద్యలోని 27శాతం మందే ఉన్నతవిద్యలో అడుగుపెడుతున్నారు. దాన్ని 2035 నాటికి 50 శాతానికి పెంచాలి. అందరికీ విద్యను అందుబాటులోకి తెచ్చి 100 శాతం అక్షరాస్యత పాటించాలి. ప్రతి విద్యార్థికి ఉద్యోగ, ఉపాధులు లభించేలా దేశంలో వృత్తి విద్యల ప్రాధాన్యతపెంచాలి. దేశంలో పరిశోధన అభివృద్ధి పత్రాల సమర్పణకే పరిమితం కాకుండా ఉత్పత్తి దశకు తీసుకెళ్లేలా పారిశ్రామిక ఆధారిత పరిశోధనలను ప్రోత్సహించాలి. ప్రపంచ ర్యాంకింగ్‌లో పటిష్ట ప్రణాళికలతో సమర్థ ఆచరణతో అంతర్జాతీయ సహకారం తీసుకొని విద్యానాణ్యత ప్రమాణాలు గణనీయంగా పెంచుకోవాలి. ప్రపంచదేశాల్లో విద్యాప్రగతి పథంలోని దేశాలస్ఫూర్తిని, విధానాలను, నిపుణుల సూచనలమేరకు మన పాలకులు అనేక సవాళ్లను అధిగమిస్తూ, మనదేశ విద్యారంగం గణనీయమైన ప్రగతిని సాధించాలి.స్వాతంత్య్రంవచ్చిన తొలినాళ్లలో కేవలం 12శాతంఅక్షరాస్యత, 2.10లక్షల పాఠశాలలతో ప్రారంభించిన ప్రయాణం నేడు 77.70 శాతం అక్షరాస్యత, 15,09,136లక్షల బడులతో విరాజిల్లుతుంది. నేటికి మనదేశం విద్యాప్రగతి పథంలో పయనిస్తున్నప్పటికీ, ఇంకా వేగాన్ని పెంచుకొని ప్రపంచ దేశాలకు మనదేశం విద్యా ప్రధాన కేంద్రంగా బాసిల్లేలా పాలకులు చిత్తశుద్ధితో కృషిచేయాలి. ప్రపంచ జనాభాలో చైనాదేశాన్నిమించి మనం మొదటిస్థానం చేరుతున్నట్టు తెలుస్తుంది.అలాంటివేళ పాలకులు ఇంకా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమకాలీనసవాళ్లకు ధీటైనవిధాన నిర్ణయాలతోపాలన సాగించాలి. ఇదే తక్షణ కనీస బాధ్యతనేది విస్మరించరాదు. ●

# ఆర్థిక మాంద్యం ముంగిట యావత్ ప్రపంచం

ఐ.ప్రసాదరావు


ఈ సంవత్సరంలో, 2008 ఆర్థిక మాంద్యాన్ని మించిన మాంద్యం ప్రపంచాన్ని చుట్టనుందని ఐక్యరాజ్య సమితి, ఐ.ఎమ్.ఎఫ్ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రపంచంలో పేరుపొందిన టెక్ కంపెనీలు వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నాయి.తాజాగా గూగుల్ సంస్థ 12వేల మందికి ఉద్వాసన పలకడంతో యావత్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇటీవలకాలంలో మెటా, ట్విట్టర్, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్, బైజుస్, అమెజాన్, సిగ్వీ వంటి సంస్థలు వేల సంఖ్యలో ఉద్యోగస్తులను ఇంటికి పంపుతున్నాయి.ఇప్పటికే అనేక మందిని క్యాంపస్ సెలక్షన్‌ద్వారా సెలక్షన్ చేసినా, కాల్ లెటర్స్,నియామక ఉత్తర్వులు ఇవ్వడం లేదు. చాలా మంది నిరాశలో ఉంటూ, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి. 2025 వరకూ ఈ ఆర్థిక సంక్షోభం కొనసాగుతుందని వివిధ అంతర్జాతీయ సంస్థలు అంచనా వేయడం జరిగింది. దీనికి ప్రధాన కారణం కొవిడ్‌కాలంలో అన్ని పరిశ్రమలు మూతపడ్డా, సాఫ్ట్‌వేర్ రంగం మాత్రం అన్నిదేశాల్లో ఊపందుకుంది. అన్ని పనులు ఆన్‌లైన్‌లో జరగడంతో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగినాయి. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు కూడా భారీగా పెరిగాయి. ఆన్‌లైన్ ద్వారా విద్య,మెడిసిన్, మీటింగ్‌లు, రకరకాల సేవలు,వ్యాపారాలు భారీఎత్తున జరగడంతో ఉవ్వెత్తున సేవారంగం ఎగిసింది. ప్రస్తుతం సామాన్య పరిస్థితులు నెలకొనడంతో మిగిలిన వ్యవసాయం,పారిశ్రామిక రంగాలు యధావిధిగా పనిచేయడంతో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు తీసేపనిలోవివిధ కంపెనీలు నిమగ్నమై ఉన్నాయి.దశలవారీగా ఇంటికి పంపే పనిలో ఉన్నాయి. దీనికితోడు ద్రవ్యోల్బణం, అధిక ధరలు, బ్యాంక్ వడ్డీరేట్లు, నిర్వహణాభారం పెరుగుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా ఉద్యోగాల కోతకు కారణం అని గుర్తెరగాలి. ఇక రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కూడా సప్లయ్ చైన్‌కు ఆటంకం, ధరలు పెరుగుదలకు కారణం అవడంతో చాలా టెక్ కంపెనీలు, ఖర్చుతగ్గించుకునే క్రమంలో వేలసంఖ్యలో ఉద్యోగులను ఇంటికి సాగనంపుతున్నాయి. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ముప్పై లక్షల ఉద్యోగాలు గాలిలో కలిశాయి.దీంతో నిరుద్యోగం పెరిగి, కొనుగోలు శక్తి పడిపోతుంది. వస్తు ఉత్పత్తి తగ్గి, పారిశ్రామిక రంగం కుదేలైపోతుంది. ఈ విధంగా ఎగుమతులు తగ్గి దాదాపు అన్ని దేశాలు విదేశీ మారక ద్రవ్యం కోల్పోయి, ఆర్థికాభివృద్ధి రుణాత్మక దిశగా పయనించి, అనేక దేశాలు మరెన్నో శ్రీలంకలుగా కళ్లముందు కదలాడే పరిస్థితి దాపురించనుంది. ఈ ఆర్థిక సంక్షోభం ప్రస్తుతం యూరోప్ దేశాల్లో చురుగ్గా దావానలంలా చుట్టుముడుతుంది. ఈ పరిస్థితి మనకు కూడా ఈ సంవత్సరం జూన్ నెల తర్వాత నుంచి కనపడుతుంది అని పలువురు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే మనదేశంలో స్వాతంత్య్రం అనంతరం నాలుగుసార్లు 1956,1966, 1973, 1980 సంవత్సరాల్లో వచ్చి, దేశ ఆర్థికాభివృద్ధి మైనస్‌లో పడినట్లు దేశ ఆర్థిక చరిత్ర చెబుతుంది. తస్మాత్ జాగ్రత్త. ప్రస్తుతం రాబోయే ఆర్థికమాంద్యాన్ని తట్టుకోవడానికి ప్రజలు తమవద్దఉన్న ధనాన్ని అనవసర, అనుత్పాదక, విలాస వస్తువులపై ఖర్చు చేయరాదు అని పలువురు ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ●

# తలరాతలు మార్చిన వరదాత గాంధీ!



రమాప్రసాద్ ఆదిభట్ల

'అహింసా పరమో ధర్మః' అనేది ఉపనిషత్ వాక్యం. ఈ మహత్తర ధర్మాన్ని తన జీవితంలో ఆచరించి, మానవాళిని పరిపుష్టం చేసిన మహోన్నత వ్యక్తి, మహత్తర శక్తిమహాత్మాగాంధీ. ఆయన జీవన తత్వం, జీవితతత్వం సర్వులకు స్ఫూర్తివంతం. దీప్తివంతం. అందుకే 'చరకా యంత్రం చూపించి / స్వదేశీ సూత్రం నేర్పించి/ గుప్పెడు ఉప్పుని పోగేసి/ నిప్పుల ఉప్పెనగా చేసి' అని కవితాత్మకంగా గాంధీజీని ఆవిష్కరించేరు సినీ గేయకవి సిరివెన్నెల సీతారామశాస్త్రి. గాంధీ పథాన్ని, విధాన్ని, విధానాన్ని, తత్వాన్ని, తాత్వికతను వివరిస్తూ 'రామనామమే తలపంత/ ప్రేమ ధామమే మనసంతా/ కర్మయోగమే జన్మంత/ధర్మక్షేత్రమే బతుకంతా' అంటూ కవితాత్మకతతో, తాను గాంధీజీని దర్శించి లోకానికి దర్శనం చేయించేరు సీతారామశాస్త్రి. 'భరతమాత తలరాతను మార్చిన విధాతరా గాంధీ. తరతరాల యమ యాతన తీర్చిన వరదాతరా గాంధీ' అని గాంధీజీని అభివర్ణించేరు సిరివెన్నెల. 'ఆంగ్లేయుల రాక్షస అణచివేతకు వ్యతిరేకంగా గాంధీజీ ప్రదర్శించిన త్యాగనిరతి,అంకితభావం, దక్షిణాఫ్రికాకు, యావత్ ప్రపంచానికి గొప్ప వారసత్వం అని గాంధీజీని ప్రశంసించేరు నెల్సన్ మండేలా. అంతేకాకుండా 'లోకానికి మోహన్ దాస్ కరంచంద్ గాంధీని భారతీయులు ఇచ్చేరు. మహాత్మాగాంధీజీని లోకానికి దక్షిణాఫ్రికా వాసులు అందించేరు' అని శ్లాఘించారు మండేలా. అవును దక్షిణాఫ్రికా వెళ్లిన తర్వాతే కదా గాంధీజీలో విభిన్నమైన పెనుమార్పు వచ్చింది. నాయకత్వ పటిమ, కార్యదీక్ష, స్వాతంత్య్రకాంక్ష, పరివర్తనా క్రమం వెళ్లానుకుంది.'గాంధీజీ కళ్ల వెనుక ఏముందో, ఏ సుదూర నేల ఆ కళ్లను బంధించిందో తెలుసుకునేందుకు మేం ప్రయత్నిస్తూనే ఉన్నాం.ఆయన మాకు తరచూ అవగాహన అవుతుండురు. గాంధీజీతో మేం వాదిస్తాం. ఒక్కొక్కప్పుడు గాంధీజీపై కోపగిస్తాం కూడా.సమచిత్తం కోల్పోయినందుకు ఆ తర్వాత మేం చాలా సిగ్గుపడుతుంటాం అని అనంటారు గాంధీజీ గురించి చెబుతూ పండిట్ జవహర్‌నెహ్రూ. గాంధీజీ ఋజు వర్తనాన్ని, అంతర్గతశక్తిని, అంకితభావాన్ని, మనోధైర్యాన్ని, ఇతరులపైన వేసిన బలమైన ముద్రను, ఇతరులను ప్రభావితం చేసిన తీరును నెహ్రూజీ చెప్పిన ఈ మాటలు చెప్పకనే చెబుతాయి. ఆటంకాలు ఎన్ని ఎదురైనా ఒక దీక్షగా, మనో తపస్సుగా, సంకల్పబలంతో ముందుకు కదిలేరు గాంధీజీ. మానవాళికి ఆయన అందించిన విలువలు అప్పటికీ,ఇప్పటికీ, ఎప్పటికీఅందరికీ ఆరాధ్యనీయమైనవే. 'గాంధీ సమస్త మానవ కోటికి చెందినవారు. బుద్ధుని తర్వాత సకల మానవ సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిన మహాపురుషుడు గాంధీ ఒక్కరే. గాంధీజీ విధానం, గాంధీజీ జీవన తత్వం, జీవిత తత్వాలు, జాతికి అందించిన సందేశం, సమస్త ప్రపంచానికి, సర్వమానవ కోటికీ మార్గదర్శకమే అనంటారు రాహుల్ సాంకృత్యాయన్. 'పిడుగు పడితే పాడయ్యేది ఒక ఊరో ఒక వాడో. అగ్ని పర్వతం బద్దలైతే బూడిదయ్యేది ఒకటి, రెండు పరగణాలే.భూకంపం సంభవిస్తే ఒకరాష్ట్రమో ఒక దేశమో. ప్రకృతి ప్రదర్శించిన, ఈ భయానక రూపాల కంటే శతాధికంగా, సహస్ర విధాలుగా భయానకమైనది మహాత్మాగాంధీ హత్య అనంటారు గాంధీజీ హత్యమీద రాసిన సంపాదకీయంలో ప్రముఖ సంపాదకులు కీ.శే నార్ల వెంకటేశ్వరరావు గారు. సత్యం ధర్మం శాంతి ప్రేమ అహింసలు,మానవ రూపం లో ఈ ధరాతలంలో నడయాడి, సమస్త మానవాళికి ఓ సందేశంలా నిలిస్తే, ఆ రూపం పేరు మహాత్మా గాంధీ. జీవితాన్ని సత్యం అహింసల జీవన వ్రతంగా సాగించి, తన జీవితమే తన సందేశమని, లోకానికి చాటి చెప్పిన జగజ్జేత మహాత్మాగాంధీ. అహింస అనేది ఓ తిరుగులేని బలమైన ఆయుధంగా,ప్రపంచానికి తెలిసి వచ్చింది గాంధీజీవలనే. అలాగే గాంధీజీ అస్పృశ్యత నివారణా ఉద్యమం చేపట్టిన తర్వాతే అంటరాని తనం అమానుషమైన సాంఘిక దురాచారంగా అంత గమనించేటంతటి స్థాయిన ప్రజల దృష్టిలో పడింది. బాల్య వివాహాలను ఎదిరించేరు గాంధీజీ. వితంతు వివాహాలను ప్రోత్సహించారు. బోధించిన ప్రతి విషయాన్ని ఆచరించి చూపించేరు గాంధీజీ. గాంధీజీ జీవించిన కాలంలోనే షిర్డీ సాయిబాబా, భగవాన్ రమణ మహర్షి, యుక్తేశ్వర బాబా మొదలైన ఆధ్యాత్మిక మహనీయులు జీవనం సాగించేరు. ఆధ్యాత్మిక జ్యోతులను మానవాళికి అందించేరు.కానీ వారిని ఎవ్వరినీ ఎప్పుడూ గాంధీజీ కలిసినట్లు కానీ, వారి సహకారం తీసుకున్నట్లు గానీ మనకు కనపడదు. అయితే రమణమహర్షి, గాంధీజీ ఇద్దరి ప్రయత్నాలు సంపూర్ణ విముక్తి కోసమే. సంపూర్ణ వికాస సమున్నత కోసమే అని చెప్పుకోవాలి. ఇద్దరూ బంధరహిత సత్య మార్గాన్ని అన్వేషించడం కోసమే తపించేరు.తేడా ఏంటంటే రమణ మహర్షిది అంతర్ముఖ యత్నం. గాంధీజీది దేశవ్యాప్త బహిర్ముఖ ప్రయత్నం అని పెద్దలు అంటారు. దీనికి రుజువుగా ఓ దృష్టాంతాన్ని చెబుతారు కొందరు పెద్దలు. అదేంటంటే ఓ పర్యాయం బాబూ రాజేంద్రప్రసాద్‌గారో, జమ్నాలాల్ బజాజ్‌గారో రమణ మహర్షిని కలిసి, గాంధీగారు చేస్తున్న పోరాటానికి ఆధ్యాత్మిక సహకారం ఇమ్మని అడిగేరట. దానికి రమణులు 'నేను ఇక్కడ చేస్తున్నదే, గాంధీజీ అక్కడ చేస్తున్నారని' అన్నారనేది. గాంధీజీ వ్యక్తిత్వంలో, జీవనంలో, సేవకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సేవకుడు కానివాడు నాయకుడు కాలేడు. కింకరుడు కానివాడు శంకరుడు కాలేడు. సేవే సర్వం.సేవే సకలం. సేవే సర్వస్వం అని ఆచరించి చూపేరు గాంధీజీ. నువ్వెలా జీవించేవో నీ చేతులు చెప్పాలి. నువ్వెలా మరణించేవో ఇతరులు చెప్పాలి అనంటారు గాంధీజీ. సామాజిక న్యాయం మార్గంలో అవరోధాలుగా మారే అనైతికమైన ఈ యేడు అంశాలను ఏడు సామాజిక పాపాలని చెప్పేరు గాంధీజీ. నియమాలు, నిజాయితీ నిష్ఠలు లేని రాజకీయాలు, మానవత లేని శాస్త్ర విజ్ఞానం, అంతఃకరణ లేని ఆనందం, త్యాగం లేని పూజ, నీతిలేని వాణిజ్యం, పనిలేని సంపద, శీలం లేని విద్య. మహాత్మాగాంధీ జీవనంలో రామనామానికి, నామస్మరణకు ఎంతో ప్రాముఖ్యత కనిపిస్తుంది.రామనా స్వరణతో సత్యశోధనా విధంలో, ఆత్మదర్శనాపథంలో, జీవితాన్ని పరిపూర్ణం చేసుకున్నారు గాంధీజీ. మానవతా మూర్తిత్వంగా ఎదగగలిగేరు. సందేశ స్వరూపంగా నిలబడగలిగేరు. భగవద్గీతాసారం, భారతీయత, మానవత,దేశభక్తి, సత్యసంధత,జాతీయ భావాల కలబోత గాంధీతత్వం. 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్బందర్లో కరంచంద్ గాంధీ, శ్రీమతి పుత్లీబాయి పుణ్యదంపతులకు గాంధీజీ జన్మించేరు. పూర్తిపేరు మోహన్‌దాస్ కరంచంద్‌గాంధీ. కస్తుర్బా గాంధీ గాంధీజీ సతీమణి. న్యాయవాద విద్యలో పట్టభద్రులయ్యేరు.1893లో దక్షిణాఫ్రికా వెళ్లి 21ఏళ్లు అక్కడే ఉన్నారు.తెల్లవాడు కాని కారణంగా దక్షిణాఫ్రికాలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1921లో జాతీయ కాంగ్రెస్‌కు నాయకునిగా ఎన్నికయ్యేరు. 1948 జనవరి 20న ఢిల్లీలో నాథూరాం గాడ్సే చేతిలో 78 ఏళ్ల వయసులో హత్యకు గురయ్యేరు. 1914లో దక్షిణాఫ్రికాలో గాంధీజీని మొదటిసారి 'మహాత్మ' అని అన్నారు. మహాత్ముడు అనే బిరుదుతో రవీంద్రనాథ్ ఠాగూర్ భారత్‌లో మొదటగా గాంధీజీని ప్రస్తావించేరు.అలాగే అందరికన్నా ముందుగానే నేతాజీ గాంధీజీని 'జాతిపిత' అని సంబోధించేరు. వెరసి గాంధీ మహాత్ముని లాంటి నరుడు ఒక్కరు ఈ ధరాతలంలో నడయాడిన యీనాటి సంగతి, భావి తరాలకు నమ్మశక్యం కానిదిగా అనిపించవచ్చు అని గాంధీజీ గురించి ఐన్‌స్టీన్ మహాశయుడు చేసిన వ్యాఖ్య గాంధీజీ మహోన్నత వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనం. ●



నేడు మహాత్మాగాంధీ వర్ధంతి

# ప్రజల భాగస్వామ్యంతోనే 'గణతంత్ర'వ్యవస్థ శక్తిమంతం

**మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశ ప్రజలు గణతంత్ర స్ఫూర్తిని మరింతపటిష్టంచేసేందుకు నిరంతరం కృషిచేయాలని, ప్రజల భాగస్వామ్యంతోనే మరింతగా శక్తివంతం అవుతుందని ప్రధానిమోదీ పేర్కొన్నారు. నెలవారీ 97వ మన్‌కీబాత్‌లో మోదీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని, దేశం కోసం ప్రతి ఒక్కరూ పని చేసినప్పుడే మన గణతంత్రవ్యవస్థ శక్తివంతం కాగలదని అన్నారు. ఇటీవల పద్మా అవార్డులు సాధించిన విజేతలను స్మరించారు. వారంతా కూడా 'మొదట దేశం' అన్న స్ఫూర్తితోనే ముందుకు నడిచారని గుర్తుచేసారు. పద్మా విజేతల్లో ఈసారి గిరిజన ప్రాంతాలనుంచి ఎక్కువమంది స్థానంకున్నారని ఇది ఎంతో గర్వకారణమన్నారు. తోతో, హోకుల్లు, కువి, మండా తెగల గిరిజనులకు పద్మా అవార్డులు లభించడం దేశంలో వారుచేస్తున్న నిరంతర కృషికి నిదర్శనమన్నారు. దేశప్రజలందరికీ ఎంతో గర్వకారణం అన్నారు.వారి జీవితాలను మొత్తం 'మొదట దేశం' అన్న నినాదంతోనే అంకితంచేసారని అంకితభావంతో పనిచేసే ఎన్నడూ అవార్డులు రివార్డు లకోసం పోటీపడలేదని మోదీ అన్నారు. తాము చేపట్టిన పని పూర్తి అయిన తర్వాత లభించే సంతృప్తినే వారు పెద్ద అవార్డుగా పరిగణించారని గుర్తుచేసారు. ఇలాంటి గర్వకారణమైన ప్రముఖులను గౌరవించుకోవడం ద్వారానే దేశప్రతిష్ట కూడా మరింత ఇనుమడిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అదేవిధంగా 1200 ఏళ్లనాటి గ్రామంలో మినీ రాజ్యాంగ పీఠికను ఈసందర్భంగా ప్రస్తావించారు. తమిళనాడు లోని ఉతిర్మేరూర్ గ్రామంలో 1200 ఏళ్లనాటి మినీ రాజ్యాంగం ఉందని, గ్రామ సభను ఎలా నిర్వహించాలి, సభ్యులను ఎలా ఎంపిక చేయాలి అన్నవి వీటిలో పూర్తిగా వివరించిన శిలాశాసనం అక్కడ ఇప్పటికీ దర్శన మిస్తుందన్నారు. అదే విధంగా 12వ శతాబ్దంనాటి బసవేశ్వరుని అనుభవమండపం కూడా చరిత్రాత్మకమని అన్నారు. స్వేచ్ఛగా వర్చలు జరిగేవని గుర్తుచేశారు. కాకతీయ రాజుల కాలంలోని వరంగల్‌రాజులు కూడా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పశ్చిమదేశాలలో భక్తిమార్గాలు దేశ సంస్కృతిని మరింత ప్రతిబింబించేలా చేస్తున్నారు. యోగా, చిరుధాన్యాలకున్న ప్రాధాన్య తలను వివరించిన మోదీ మనం చేసిన విస్తృతప్రచారంవల్లనే నేడు అంతర్జాతీయంగాప్రజలు యోగాను అనుసరిస్తున్నారని, ఫిటినెస్ అనేది వారి జీవితాల్లో భాగంగా మారిందన్నారు. అదేవిధంగా చిరు ధాన్యాలను కూడా భారీ ఎత్తున వినియోగిస్తున్నారన్నారు. వారి ఆహారంలో చిరుధాన్యాలు ఒక భాగం అయ్యాయన్నారు. వీటివల్ల ఇపుడు సన్న చిన్నకారు రైతులకు ఎంతో మేలుజరుగుతున్నదన్నారు. నూడిల్స్,తృణధాన్యాలు, చిరుధాన్యాలనుంచి తయారయిన ఆరోగ్య రసాలు ఇపుడు జి20 వేదికల్లో ప్రదర్శనకు ఉంచుతున్నట్లు మోదీ వివరించారు. రీసైకిల్ అండ్ రీయూజ్ వ్యవస్థలో ఇవేస్ట్ ఇపుడు కీలకంగా మారుతోందన్నారు. ఇ వ్యర్థాలద్వారా 17 రకాల విలువైన ఖనిజాలను వెలికి తీస్తున్నారని, వాటిని విభిన్న పద్ధతుల్లోకి ఉపయోగిస్తున్నారన్నారు. వాటిలో బంగారం, వెండి, రాగి, నికెల్ వంటివికూడా ఉన్నాయని గుర్తుచేసారు. కరోకో కంచనగా నేడు ఇవేస్ట్ మారిందన్నారు. ఫిబ్రవరి రెండవ తేదీన ప్రపంచ చిత్తడినేలల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, ఈ భూములుఇపుడు అంతర్జాతీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి న్నారు. రామ్‌సర్ సైట్లుగా ప్రకటించినవి పెరిగాయని, స్థానిక ప్రజల భాగస్వామ్యంతోనే వీటిని పరిరక్షించడంలో ముందున్నామని, విభిన్నవైవిధ్యాలతో కూడిన ఈ చిత్తడి నేలల పరిరక్షణ ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యతను సంతరించుకున్నదన్నారు.



## పాకిస్థాన్‌లో లోయలో పడిన బస్సు, 42మంది మృతి

**ఇస్లామాబాద్, జనవరి 29:** పాకిస్తాన్ నైరుతిప్రాంతంలో ఓవంతెనపైనుంచి బస్సు లోయలో పడిన ఘటనలో 42మంది మృతి చెందారు. ప్రమాదం అనంతరం బస్సులో మంటలు లేవడంతో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని లస్బెల్లా జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ముగ్గురు సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో 48మంది ప్రయాణీకులున్నారు. మృతదేహాలను గుర్తించేందుకు డిఎన్ఎ పరీక్షలు చేయిస్తామని లస్బెల్లా జిల్లా అసిస్టెంట్ కమిషనర్ హమ్జా అంజుమ్ తెలిపారు. బస్సు క్వెట్టా నుంచి కరాచీకి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వంతెనపై ఓ స్తంభాన్ని ఢీకొట్టి లోయలో పడిందని చెబుతున్నారు. అతివేగం కూడా ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.

# 62మందితో సమాజ్‌వాది జాతీయ కార్యవర్గం

## అధ్యక్షుడుగా అఖిలేష్, ప్రధానకార్యదర్శిగా శివ్‌పాల్ యాదవ్




**లక్నో, జనవరి 29:** సమాజహవాది పార్టీ కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. 62మందిసభ్యులున్న జాతీయ కార్యవర్గ సమావేశంలో మాజీ సిఎం అఃలేష్‌యాదవ్‌ను జాతీయ అధ్యక్షుడుగాను, ఆయన మేనమామ శివపాల్ యాదవ్‌ను ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకుంది. ఆదివారం మొత్తం జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. 14 మంది ప్రధాన కార్యదర్శుల్లో స్వామిప్రసాద్ మౌర్య, సీనియర్‌నాయకుడు అజామ్‌ఖాన్‌లు కూడా ఉన్నారు. శివపాల్, అఃలేష్ యాదవ్‌లు 2016లోనే వేరుకుంపట్లు పెట్టుకున్నారు. తర్వాత మైయిన్‌పురి లోక్‌సభ ఉప ఎన్నికల సందర్భంగా మళ్లీ ఒక్కటి అయ్యారు. పార్టీ వ్యవస్థాపకులు ములాయంసింగ్‌యాదవ్ మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నిక సందర్భంగానే ఆయనమళ్లీ అఃలేష్‌యాదవ్‌ను కలిసారు. 62 మంది సభ్యుల జాతీయ కార్యవర్గాన్ని పార్టీ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై ప్రకటించింది. 2016లో శివపాల్‌యాదవ్ పార్టీ యుపి యూనిట్ అధ్యక్షుగా పనిచేసారు. ముఖ్యమంత్రి అఃలేష్‌యాదవ్‌పై బహిరంగంగానేయుద్ధంప్రకటించారు. దీనితో యుపి కేబినెట్‌నుంచి ఉద్వాసనకు గురయ్యారు. ఆ తర్వాత శివ్‌పాల్‌యాదవ్ ప్రగతిశీల్‌సమాజ్‌వాదిపార్టీ (లోహియా)ను 2018లో స్థాపించారు. ఫిరోజాబాద్ నుంచి తన మేనల్లుడు అక్షయ్‌యాదవ్‌పై పోటీచేసారు. మోయిన్‌పురిలో ఐక్యతా రాగం వినిపించారు. మళ్లీ ఆయనకు పార్టీలో ప్రవేశం కల్పిస్తారని అప్పుడే వినిపించింది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో మాజీ మంత్రిగాపనిచేసిన మౌర్య బిజెపినుంచి ఎస్‌పిలోకి 2022 యుపి ఎన్నికల సందర్భంగానే వచ్చారు. అంతే కాకుండా ఫాజిల్‌నగర్‌స్థానం నుంచి ఓటమి పాలయ్యారు. ఇతర ప్రధాన కార్యదర్శులపరంగా రవిప్రకాష్ వర్మ, మల్‌రామ్‌యాదవ్, విశ్వబంర్‌ప్రసాద్ నిషాద్, అవధేష్‌ప్రసాద్; ఇంద్రజీత్‌సరోజ్, రాంజీలాల్ సుమాన్, లాల్జీవర్మ, రామ్ అచల్ రాజ్‌బర్; జె ఆంథోని, హారేంద్రమాలిక్, నీరజ్‌చౌదరిలున్నారు. అఃలేష్ జాతీయ అధ్యక్షుడుగానే కొనసాగుతారు. కిరణ్మయినందా జాతీయ ఉపాధ్యఓఉలుగాను, రామ్‌గోపాల్‌యాదవ్ జాతీయ ప్రధాన ప్రత్యేకకార్యదర్శిగాను కొనసాగుతారు. సుదీప్ రంజన్‌సేన్ పార్టీ కోశాధికారిగా ఉంటారు. అలాగే 19 మంది జాతీయ కార్యదర్శులుంటారు. వారిలో మధు గుప్తా, కమల్ అఖ్తర్, రాజేంద్రచౌదరి, రాజీవ్‌రాయ్, అభిషేక్‌మిశ్రాలుంటారు. జయాబచ్చన్, అబూసిమ్ అజ్మి, రామ్‌గోవింద్‌చౌదరి, పవన్‌పాండే, లీలావతి కుష్వాహా, ఉజ్వల్‌రమణ్‌సింగ్, అక్షయ్‌యాదవ్, తేజ్‌ప్రతాప్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, రాజ్‌కుమార్‌మిశ్రాలు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

# ఆస్పత్రిపై ఉక్రెయిన్ రాకెట్ దాడి, 14మంది మృతి



**మాస్కో, జనవరి 29:** ఉక్రెయిన్ జరిపిన రాకెట్‌దాడిలో 14మంది చనిపో యారని రష్యా రక్షణశాఖ వెల్లడించింది. లుగాన్స్క్ పీపుల్స్ రిపబ్లిక్‌లోని ఓ ఆస్పత్రిపై ఈదాడి జరిగిందని తెలిపింది. అమెరికాలో తయారైన హిమార్స్ రాకెట్ లాంఛర్లతో ఈ దాడి జరిపినట్లు పేర్కొంది. భారీగా పేలుడు పదార్థా లున్న రాకెట్లను ఉపయోగించడంతో ఆస్పత్రిలోని రోగులు, వైద్య సిబ్బందిలో మరో 24మంది గాయపడ్డారని రష్యా తెలిపింది.

**మూడో ప్రపంచ యుద్ధం వస్తే మిగిలేది బూడిదే : మరోసారి హెచ్చరించిన రష్యా**

మూడో ప్రపంచమనేది వస్తే అది యుద్ధ ట్యాంకులతోనో, విమానాలతోనో మొదలు కాదని, అదే జరిగితే ప్రపంచంలోని ప్రతిదీ బూడిదవుతుందని రష్యా భద్రతామండలి డిప్యూటీ చైర్మన్ మెద్వెదేవ్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తున్న దేశాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన టెలిగ్రాం అకౌంట్‌లో మెద్వెదేవ్ ఈ హెచ్చరికల్ని పోస్ట్ చేశారు. ఇటలీ రక్షణ మంత్రి గైడో క్రోసెట్టో చేసిన ప్రకటనను ఉటంకిస్తూ మెద్వెదేవ్ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం. రష్యా యుద్ధ ట్యాంకులు కీవ్‌నుగానీ, యూరప్ సరిహద్దుల్నిగానీ చేరుకుంటే మూడో ప్రపంచ యుద్ధం వస్తుందని అంతకుముందు గైడో వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలకు కౌంటర్‌గానే మెద్వెదేవ్ తాజా వ్యాఖ్యలు చేశారన్నది గమనార్హం.

# హురియత్ కేంద్రకార్యాలయానికి ఎన్ఐఎ సీల్!



**శ్రీనగర్, జనవరి 29:** జాతీయ చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద శ్రీనగర్‌లో ఉన్న హురియత్ కేంద్ర కార్యాలయాన్ని ఎన్ఐఎ అధికారులు ఆదివారం సీల్‌వేసారు. ఢిల్లీకోర్టు యుఎపిఎ పరిధిలో ఈ కార్యాలయం జప్తునకు ఆదేశించడంతో ఎన్ఐఎ అధికారుల బృందం వెనువెంటనే శ్రీనగర్‌చేరుకుని సీల్ వేసింది. అంతేకాకుండా రాజ్‌బాగ్‌లోని బహుళ అంతస్తుల భవనంలో ఉన్న కేంద్రకార్యాలయం ముందుభాగంలో ఎన్ఐఎ బృందం ఒక నోటీసును అంటించింది. ఉగ్రనిధుల సమీకరణ, సాయం అభియోగాలపై ఎన్ఐఎ అధికారులు నమోదుచేసినకేసుల్లో అన్ని వేర్పాటువాద సంస్థల కూటమి హురియత్ కాన్ఫరెన్స్ కేంద్ర కార్యాలయాన్ని ముందు సీల్‌చేయాలని ఎన్ఐఎ అధికారులు భావించారు. ఇందులోభాగంగానే ఢిల్లీ కోర్టును సంప్రదించి కేసు విచారణలోభాగంగా ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. శ్రీనగర్ ప్రధాన కార్యాలయంలోని గేటుకు ఒక జప్తు నోటీసును అంటించారు. 2017 జులై 24వ తేదీ అరెస్టు చేసిన నయీమ్‌ఖాన్ దేశీయంగాను, విదేశాలనుంచి వివిధ మార్గాల్లో నిధులు సమీకరించారని, విరాళాలు వసూలు చేసారని హవాలా మార్గంలోకూడా వేర్పాటువాదుల కోసం ఆందోళనకోసం ఉగ్రవాద కార్యకలాపాలకోసం నిధులు సమీకరించినట్లు ఎన్ఐఎ అభియోగాలు నమోదుచేసింది. మహ్మద్ హాఫీజ్‌సయీద్ ఇతరులకేసులకు సంబంధించి కూడా ఇలాంటికేసులే నమోదయ్యాయి. అయితే నయీమ్‌ఖాన్‌కు సంబధించి పూర్తి ఆధారాలున్నాయని తేల్చింది. ఎన్ఐఎ హురియత్ ఇతర మిలిటెంట్ సంస్థల నిధుల సమీకరణ కార్యకలాపాలను దర్యాప్తుచేస్తోంది. 1993లో స్థాపించిన హురియత్ కాన్ఫరెన్స్ 26 వేర్పాటు వాద సంస్థలకూటమిగా ఏర్పడింది. 2019 ఆగస్టునుంచి ఈ హురియత్ కార్య కలాపాలు నిలిచిపోయాయి. అంతేకాకుండా కార్యాల యాన్ని కూడా మూసివేసారు. హురియత్‌కాన్ఫరెన్స్ వ్యూహాత్మక నిరసనలకు దిగుతూనే సెక్యూరిటీ దళాలపై రాళ్లు రువ్వడం, నిరుద్యోగ యువ తను రిక్రూట్‌చేసుకుని వారిని చట్టవ్యతిరేక కార్యకలాపాలవైపు ప్రోత్సహించడం,ఉగ్ర కార్యక లాపాలవైపు ప్రోత్సహించడం, భారత ప్రభుత్వంపై పాత జమ్ము కాశ్మీర్‌వైపు నుంచి యుద్ధం ప్రకటించడం వంటిచర్యలు చేపట్టిందని వీటికి హురియత్ ఆజ్యం పోసిందని కేంద్ర స్థావరంగా నిలిచిందని ఎన్ఐఎ వాదించింది. ఐపిసి, యుఎపిఎ చట్టాలకింద పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న హాఫీజ్, ఎపిహెచ్‌సి సభ్యులు, నిషేధిత మిలిటెంట్‌సంస్థలు హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తాయిబా వంటి సంస్థలనుంచి నిధులు సమీకరణ, నిధుల అందచేత కూడా చేపట్టినట్లు కేసులు నమోదుచేసారు. జమ్ముకాశ్మీర్‌లో వీరు ఉగ్రకార్యకలాపాలకు ఊతం ఇచ్చారని చెపుతూనే యుఎపిఎ చట్టంలో సెక్షన్ 33 (1)కింద హురియత్ ఆస్తుల జప్తునకు కూడా చర్యలు తీసుకుంది.

# ఢిల్లీకి ఖలిస్థాన్ సంస్థల నుంచి ముప్పు

## ఇంటెలిజెన్స్‌వర్గాల నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశ రాజధాని ఢిల్లీకి ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థల నుంచి ముప్పు ఉన్నదని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఉగ్ర సంస్థలకు చెందిన స్లీపర్ సెల్స్ చురుగ్గా పని చేస్తున్నాయని ఇంటెలిజెన్స్ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీలోని చాలా చోట్ల ఖలిస్థాన్ అనుకూల పెయింటింగ్‌లు, గోడలపై రాతలు కనిపిస్తున్నాయి. వికాశ్‌పురి, జనక్‌పురి,పశ్చిమ్ విహార్, పీరాగర్హ, పశ్చిమ ఢిల్లీలోని ఇతర ప్రాంతాల్లో ఇలాంటి రాతలు కనిపించగా పోలీసులు తొలగించారు. రిపబ్లిక్ డే రోజున ఢిల్లీలోని చాలాచోట్ల ఖలిస్థాన్ పోస్టర్లు వెలిశాయి. సిక్ ఫర్ జస్టిస్, ఖలిస్థానీ జిందాబాద్, రెఫరెండం 2020 నినాదాలతో ఇవి ఉన్నాయి. వీటిని అంటించినవారిని ఇప్పటివరకు గుర్తించలేదు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆ మార్గాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచి, సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముందు సిక్ ఫర్ జస్టిస్(ఎస్ఎఫ్‌జె)కు చెందిన గురుపత్వంత్‌సింగ్ విడుదల చేసిన వీడియో కలకలం సృష్టించింది. రిపబ్లిక్ డే రోజున ఉగ్ర దాడులకు పాల్పడ్తామని ఆ వీడియోలో హెచ్చరించారు. జనవరి 26న ఇళ్లల్లోనే ఉండండి. లేదంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఢిల్లీనే మా లక్ష్యం. అదే రోజున ఖలిస్థాన్ జెండాను ఆవిష్కరిస్తాం అని గురుపత్వంత్‌సింగ్ ఆ వీడియోలో హెచ్చరించాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 109, మృతి ఒకరు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,82,639

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 109 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు, ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,639కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50, 057మంది కోలుకోగా 1842 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,740కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,120కి చేరగా, 79,88,619 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,632కి చేరింది. అందులో 67,56,874మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,861 చేరింది.అందులో 40,32,371మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,647కి చేరింది. అందులో 35, 56,549 మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా పూర్ణా-తిరుపతిల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 29 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పూర్ణా-తిరుపతి-పూర్ణాల మధ్య ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. పూర్ణా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07607 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఫిబ్రవరి 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 12:40 గంటలకు పూర్ణానుంచి బయల్దేరి, నాందేడ్ 1:10/15, ముద్ఖేడ్ 01:58/2:00, ధర్మాబాద్ 02:50/51, బాసర్ 3:00/01, నిజామాబాద్ 3:20/22, కామారెడ్డి 04:10/12, మేడ్చల్ 05:30/31, సికింద్రాబాద్ సాయంత్రం 6:35/50, నల్గొండ రాత్రి 8:39/50, మిర్యాలగూడ 08:58/59, నడికూడి 9:29/30, సత్తెనపల్లి 10:09/10, గుంటూరు 11:00/05, తెనాలి 11:55/57, బోపట్ల అర్ధరాత్రి 12:38/40, ఒంగోలు 1:38/40, నెల్లూరు 03:25/27, గూడూరు 04:20/22, శ్రీకాళహస్తి 06:19/20, రేణిగుంట 6:58/7:00, తిరుపతికి మంగళవారం ఉదయం 7:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి పూర్ణా వెళ్లే నెంబర్ 07608 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఫిబ్రవరి 07, 14, 21, 28 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, రేణిగుంట 8:28/30, శ్రీకాళహస్తి 8:54/55, గూడూరు 9:48/50, నెల్లూరు 10:40/42, ఒంగోలు అర్ధరాత్రి 12:10/12, బాపట్ల 01:18/20, తెనాలి 02:00/02, గుంటూరు 02:30/35, సత్తెనపల్లి 3:05/06, నడికూడి 4:00/01, మిర్యాలగూడ 04:50/51, నల్గొండ 05:25/27, సికింద్రాబాద్ ఉదయం 07:30/50, మేడ్చల్ 08:30/31, కామారెడ్డి 10:00/02, నిజామాబాద్ 11:00/02, బాసర 12:00/02, ధర్మాబాద్ 12:00/02, ధర్మాబాద్ 12:20/21, నాందేడ్ 02:00/10, పూర్ణాకు బుధవారం మధ్యాహ్నం 03:10 గటలకు చేరుకుంటుంది.

# ప్రపంచదేశాల్లో 67.48 కోట్లకు చేరిన కరోనా కేసులు

## 67.59 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జనవరి 29:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి ఇప్పటికీ ఎక్కడా తగ్గలేదు. చిన్నచిన్న దేశాల్లో వెలుగులోకి వస్తున్న ఉపవేరియంట్లు మరింత భయపెడుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.48 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.59 లక్షలమంది చనిపోయారు. మరో 42,237 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.61కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.11కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.47 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.04 లక్షలమంది చనిపోయారు. మరో 6556 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.03కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.89 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.32 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.95 లక్షలమందిచనిపోయారు. మరో 8796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.81 కోట్లకుపైగా నమోదుకాగామరో 34.87లక్షలమందిఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.25 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 15.27 లక్షలమందిచనిపోయారు. మరో 16,022 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.70 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.47 లక్షలమందిచనిపోయారు. మరో 10,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.18 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తంకరోనా కేసులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,487 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,55,808 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.38 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 25,205 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,47,485 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు పంపించాయి.

# పాకిస్థాన్‌లో ఘాటెక్కిన ఉల్లి

## కరాచీలో కిలో ధర రూ.250



**కరాచీ, జనవరి 29:** పాకిస్థాన్‌లో ఉల్లిధర ఘాటెక్కింది. కరాచీలో ఉల్లిగడ్డలు కిలో ధర రూ.250కి చేరింది. దేశంలోని మిగతా ప్రాంతాల్లో ఉల్లి కిలో ధర రూ. 200 నుంచి రూ.320 వరకూ ఉన్నదని ఆ దేశ మీడియా కథనంలో పేర్కొన్నారు. సింధు, బలూచిస్తాన్ నుంచి సరఫరాలు తగ్గిపోవడం, దిగుమతి చేసుకునే ఉల్లిగడ్డలపై పన్నుల భారం అధికంకావడం వల్లే ఉల్లిధర అనూహ్యంగా పెరిగిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. అక్కడి సెన్సిటివ్ ప్రైస్ ఇండెక్స్ డేటా ప్రకారం జనవర్ 26తో ముగిసిన వారంలో ఉల్లి కిలో ధర జాతీయసగటు రూ.200 నుంచి 320. జనవరి 5తో ముగిసిన వారంలో సగటు ధర రూ.180 నుంచి రూ.280గా నమోదైంది. ఇస్లామాబాద్‌లో ఈ ధర రూ.260 నుంచి రూ.320గా నమోదైంది.దిగుమతి చేసుకునే ఉల్లిగడ్డలపై గతేడాది డిసెంబర్ 31 వరకూ ఎలాంటి పన్నులూ లేవని, ఇప్పుడు కిలోకు రూ.18 నుంచి రూ.20 వరకు పన్ను రూపంలోనే చెల్లించాల్సి వస్తోందని పాకిస్థాన్ ఎక్స్‌పోర్టర్స్, ఇంపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వహీద్ అహ్మద్ తెలిపారు.పంట దిగుబడి తగినంత లేకపోవడంతో అఫ్ఘానిస్థాన్, ఇరాన్‌ల నుంచి ఉల్లి సరఫరాలు నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈజిప్ట, టర్కీ,చైనా, దుబాయ్ నుంచి వచ్చే ఉల్లి దిగుమతులపై ఆధారప డుతున్నామని ఆయన తెలిపారు. జాతీయ డిమాండ్ నెలకు 150,000 టన్నులు కాగా, బలూచిస్థాన్, సింధు రాష్ట్రాల నుంచి 25,000 నుంచి 30,000 టన్నులమేరకే ఉల్లి దిగుమతి అవుతోందని ఆయన తెలిపారు. ధర తగ్గాలంటే కనీసం నెలకు లక్ష టన్నుల ఉల్లి సరఫరా జరగాలని ఆయన పేర్కొన్నారు.

# ఎల్ఎసి సమీపంలో వ్యూహాత్మక రహదారి నిర్మాణం ప్రారంభం

## రెండేళ్లలో పూర్తి కానున్న ప్రాజెక్ట్

**న్యూఢిల్లీ, జనవరి 29:** చైనాతో సరిహద్దుగా భావించే వాస్తవాధీన రేఖ(ఎల్ఎసి) సమీపంలోని తూర్పు లద్దాఖ్ ప్రాంతంలో భారత్ సరికొత్త రహదారి నిర్మాణం చేపట్టింది. ఈ రహదారి నిర్మాణంతో పాంగాంగ్ సరస్సు దక్షిణ ప్రాంతంలోని చుషల్‌కు, తూర్పు లద్దాఖ్‌లోని దెమ్‌చోక్‌కూ మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్ని కలిపే 135 కిలోమీటర్ల రహదారిని నిర్మించనున్నారు. ఇది టిబెట్ నుంచి వచ్చే శరణార్థులు మన దేశానికి చేరుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇటీవల ప్రారంభమైన ఈ రహదారి నిర్మాణ పనులు రెండేళ్లలో పూర్తి కానున్నాయి. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ దీని నిర్మాణ పనులను చేపట్టింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా లోమా ప్రాంతంలోని సింధూ నదిపై ఉన్న ఇనుప వంతెనను తొలగించి కాంక్రీట్ వంతెన నిర్మించనున్నారు. చైనాతో సరిహద్దు వివాదం జరిగిన ప్రాంతానికి భారీ ట్యాంకులను ఈ రహదారి ద్వారా తరలించే అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం చుషూల్ నుంచి ఉన్న రోడ్డు లోమా వంతెన మీదుగా వెళ్తుంది. అయితే, ఈ మార్గం తరచూ మట్టి లేదా ఇసుకలో కూరుకుపోతుంది. దాంతో,దాదాపు మట్టిరోడ్డుపైనే ప్రయాణించాల్సి ఉంటుంది. ఇప్పుడు చేపట్టిన రహదారి పనులు పూర్తయితే చుషూల్..దెమ్‌చోక్ మార్గంలో ఎల్ఎసి వెంట మౌలిక వసతులు మెరుగవుతాయని లద్దాఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్ తాషీ గ్యాల్సన్ తెలిపారు.

# 2025లో అమెరికా..చైనా మధ్య యుద్ధం?

## అమెరికా సీనియర్ సైనికాధికారి జనరల్ మైక్‌మినిహాన్

**వాషింగ్టన్, జనవరి 29:** అమెరికా, చైనా మధ్య 2025లో యుద్ధం తలెత్తే అవకాశమున్నదని యుఎస్ ఎయిర్ మొబిలిటీ కమాండ్(ఎఎంసి) చీఫ్ జనరల్ మైక్ మినిహాన్ అంచనా వేశారు. ఎఎంసిలో 50,000మంది సిబ్బంది పని చేస్తున్నారు. 500 విమానాలున్నాయి. సైనిక దళాలకు సంబంధించిన రవాణా, ఇంధన సరఫరాను ఈ కమాండ్ పర్యవేక్షిస్తుంది. ఇండో..పసిఫిక్ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ రెండు దేశాలు ఇటీవల ఒకరికొకరు హెచ్చరికలు జారీ చేసుకున్న విషయం తెలిసిందే. తైవాన్ విషయంలో తరచూ ఈ రెండు దేశాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల పరిస్థితిని చూశాం. తైవాన్‌ను తమ దేశంలో ఒక భాగంగా చైనా చెబుతోంది. తైవాన్‌ను తమ నుంచి ఎవరూ వేరు చేయలేరంటూ పరోక్షంగా అమెరికాను హెచ్చరిస్తూ వస్తోంది. తైవాన్‌లో 2024లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే 2025లో అమెరికా, చైనా మధ్య యుద్ధం జరిగే అవకాశమున్నదని జనరల్ మైక్ మినిహాన్ అంచనా వేసి ఉంటారు. తైవాన్ విషయంలో ముందుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇప్పటికే తమ సైన్యాన్ని ఆదేశించారు. ఆ దిశగా తీసుకుంటున్న చర్యల్ని తనకు ఫిబ్రవరి 28 వరకెల్లా నివేదించాలని జిన్‌పింగ్ ఆదేశించారు. చైనా సన్నద్ధతపై అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ గత నెల స్పందించారు. తైవాన్ జలసంధి వద్ద చైనా తమ సైనిక కార్యకలాపాలను ముమ్మరం చేస్తోందని తాము అనుమానిస్తున్నామన్నారు. తైవాన్ ఆక్రమణకు చైనా సిద్ధమవుతోందనడానికి దానిని ఓ సంకేతంగా భావిస్తామన్నారు. అయితే, అమెరికా, చైనాల మధ్య యుద్ధం విషయంలో తన అంచనాలు తప్పయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని జనరల్ మైక్ మినిహాన్ అన్నారు. మరోవైపు మినిహాన్ వ్యాఖ్యల్ని అమెరికా రక్షణశాఖ అభిప్రాయంగా తీసుకోవద్దని ఆ దేశ ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు.

# పాకిస్థాన్‌లో భారీ భూకంపం

## 6.3 తీవ్రత, పలు ప్రాంతాల్లో ప్రకంపనలు



**ఇస్లామాబాద్, జనవరి 29:** పాకిస్థాన్‌ను భారీ భూకంపం కుదిపేసింది. దేశ రాజధాని ఇస్లామాబాద్‌తోపాటు పంజాబ్ ప్రావిన్స్‌లోని కొన్ని ప్రాంతాలు భూకంపం ధాటికి కదిలిపోయాయి. భూకంపలేఖినిపై దీని తీవ్రత 6.3గా నమోదైంది. తజకిస్థాన్ సమీపంలో 150 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ తెలిపింది. ఆదివారం మధ్యాహ్నం 12.54 నిమిషాలకు భూప్రకంపనలు మొదలయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ఈ భూకంపం ప్రభావం రావల్పిండి, ముర్రీ, ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వా, పెషావర్‌లలో కనిపించిందని పాక్ మీడియా పేర్కొంది. ఈ భూకంపం ప్రభావం ఇరాన్, భారత్‌లోని సరిహద్దు ప్రాంతాల్లోనూ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రాణ, ఆస్తి నష్టం గురించి సమాచారం తెలియా ల్సి ఉంది. 2005లో పాక్‌ను భారీ భూకంపం కుదిపేయగా దాదాపు 74వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

# జాతీయస్థాయి నేతలొస్తున్నారు.. సౌకర్యాలపై శ్రద్ధ పెట్టండి

## ● నాందేడ్ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5న నిర్వహించనున్న బిఆర్‌ఎస్ పార్టీ బహిరంగ సభ పనులను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్, బోధన్ ఎమ్మెల్యే షకీల్, టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు, పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సభాస్థలితోపాటు పార్కింగ్ ప్రదేశాలు, బారీకేడ్లు, ఇతర పనుల ప్రగతిని పర్యవేక్షిం చారు. సిఎం కెసిఆర్‌తోపాటు జాతీయస్థాయి నేతలు వస్తున్నందున ఎవరికి ఎలాంటి అసౌ కర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సభా ప్రాంగణానికి చేరుకునే మార్గాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చాలా మంది బిఆర్‌ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతు న్నారన్నారు. ఫిబ్రవరి 5న నిర్వహించనున్న సభలో సిఎం కెసిఆర్ సమక్షంలో మహారాష్ట్రకు చెందిన రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన వారు బిఆర్‌ఎస్ పార్టీలో చేరను న్నట్లు సూచనప్రాయంగా వెల్లడించారు. అదేవిధంగా మహారాష్ట్ర ప్రజలకు సైతం తెలంగాణ మోడల్ తరహా పాలన కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో రానున్న రోజుల్లో జరగబోయే ఎన్నికలకు తమ పార్టీ సమాయత్తం అవుతుందన్నారు. భావసారూప్యత కలిగిన వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు, బిఆర్‌ఎస్ జాతీయ అధ్యక్షులు, సిఎం కెసిఆర్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు.

## థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు రూ.4,854 కోట్ల లాభం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) 4,854.36 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని సంపాదించింది. ఈ డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఈ నికర లాభం ఆర్జించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. క్రితం సంవత్సరంతో పోలిస్తే ఇది దాదాపు 5 శాతం ఎక్కువ. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 4,626.11 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో ఎన్టీపీసీకి వచ్చిన మొత్తం ఆదాయం 33,783.62 కోట్ల రూపాయల నుండి 44,989.21 కోట్ల రూపాయలకు పెరిగింది. కాగా 2022 సంవత్సరం ఏప్రిల్ నుండి డిసెంబరు నెల వరకూ కంపెనీ సగటు విద్యుత్ టారిఫ్ ఏడాది క్రితం యూనిట్‌కు 3.95 రూపాయలతో పోలిస్తే 4.96 రూపాయలుగా ఉంది.



## శ్రీనగర్‌లో భారత్ జోడోయాత్ర.. పాల్గొన్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి శ్రీనగర్ వెళ్లారు. భారత్ జోడో పాదయాత్ర ముగింపు సందర్భంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్ వద్ద భారత్ జూడో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రేవంత్‌రెడ్డితోపాటు సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే సీతక్క, టిపిసిసి నాయకులు చామల కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు. దీంతోపాటు సోమవారం ఉదయం గాంధీభవన్‌లో సైతం పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. గాంధీభవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణతోపాటు మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మాగాంధీకి నివాళులు అర్పించనున్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో మార్కుల అంశంపై

## ప్రభుత్వ సానుకూల నిర్ణయం.. బిజెవైఎం పోరాట విజయం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్


**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో మల్టిపుల్ జవాబులున్న ప్రశ్నలకు మార్కులు కలపాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇది బిజెవైఎం కార్యకర్తలు, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల పోరాట విజయం అన్నారు. హైకోర్టు ఆదేశాల అమలు కోసం పోరాడితే తప్ప స్పందించని నియంత ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగడం దురదృష్టకరం అన్నారు. 317 జిఓను సైతం సవరించి స్థానికత ఆధారంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇవ్వా లన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లున్న స్కూల్ అసిస్టెంట్‌లకు మాత్రమే స్పౌజ్ బదలీలను వర్తింపచేయడం అన్యాయం అన్నారు. స్కూల్ అసిస్టెంట్‌లతో పాటు ఎస్‌జిటి టీచర్లకు సైతం స్పౌజ్ బదిలీల్లో అవకాశం కల్పించాలన్నారు.

## తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండదండలు

ఎన్ఎయుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూరి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో అవక తవకలపై అభ్యర్థులు పోరాటానికి ఎన్ఎస్‌యుఐ అండగా నిలిచిందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూరి అన్నారు. తమ పోరాటానికి ప్రభుత్వం దిగి వచ్చిన టిఎస్ఎల్ పిఆర్‌బి మార్కులు కలిపిం దన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై అభ్యర్థుల న్యాయపోరాటానికి దిగివచ్చిన టిఎస్ఎల్‌పిఆర్‌బి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. తమ పోరాటం ఆగేది లేదన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షల్లో జరిగిన అవకతవ కలపై ముఖ్యంగా లాంగ్‌జంప్ విషయంలో అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

## ఆటోను ఢీకొన్న కారు.. ఒకరు మృతి



ప్రమాదం జరిగిన స్థలంలో బోల్తాపడిన ఆటో

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** నేరడిగొండ మండలంలోని బోరిగాం రోడ్డువద్ద గల జాతీయ రహదారిపై ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందారు. మరో ఇద్దరు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడి గొండ నుంచి వాంకిడి గ్రామానికి వెళ్తున్న ఆటో ను వెనక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. ఆటోలో ఉన్న షేక్ ఇర్ఫాన్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కూతురు ఉన్నారు. ఆటోలో ఉన్న మరో ఇద్దరు ప్రయాణీకులు రాజ్‌కుమార్, ఈశ్వర్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానిక ఎస్సై సాయ న్న సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాయ పడ్డవారిని చికిత్సనిమిత్తం నిర్మల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి అనీల్ జాదవ్ అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## విద్యుత్ కోతలతో రైతుల మెరుపు ధర్నా

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్‌ను కోతలు పెడుతుండడంతో సాగు నీరు అందక పంటలు ఎండి పోతున్నాయని వివిధ జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం వరంగల్ జిల్లాలోని రైతులు మెరుపు ధర్నాకు దిగారు. జిల్లాలోని నెక్కొండ మండలం అలంఖాని పేట గ్రామంలో వ్యవసాయానికి సరఫరా చేస్తున్న కరెంటును ఇష్టారాజ్యంగా కోతలు పెడుతున్నారని ఆగ్రహించిన రైతులు విద్యుత్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వం 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నామని చెబుతున్నా, అధికారులు వాటిని అమలు చేయడం లేదని మండిపడ్డారు. గ్రామంలో కనీసం 10 నిముషాలకు ఒకసారి కరెంట్ పోతోందని, ఇందువల్ల పంటల పొలాలకు తడులు అందక ఎండిపోతుండగా, మరోపక్క మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ధర్నాతో కేసముద్రం-నెక్కండ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

ప్రతిపౌరుడు దేశభక్తితోపాటు

# సనాతన ధర్మాన్ని ఆచరించాలి

## ● నమో మిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరిక సురేష్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ప్రతి పౌరుడు దేశభక్తితోపాటు సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని నమోమిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరిక సురేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు అలవరుచుకుని సర్వేజనా సుఖినోభవంతు అనే ఉపనిషత్తు వ్యాఖ్యలను ఆచరణలో పెట్టాలని అఖిల భారత హిందూ మహాసభ పిలుపునిచ్చిందని తెలిపారు. అఖిల భారత హిందూ మహాసభ ఆధ్వర్యంలో జరిగిన పీఠాధిపతుల సమావేశంలో నిర్ణయించిన తీర్మానా లను సురేష్ వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో విదేశీ, పాశ్చాత్య వ్యామోహంతో హిందు వులలో ఏర్పడిన నిర్లక్ష్యవైఖరితో హిందూ ధర్మానికి విఘాతం కలుగుతోందని మహాసభ అభిప్రాయం వ్యక్తం చేసిందన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, గుడిగోపురాలను, నాగరికతను కాపాడుకోవడంతో రోజురోజుకు వెనుకబడుతున్నామని ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ధర్మాని రక్షించండి ధర్మం మిమ్మల్ని రక్షిస్తుం దన్నది విస్తృతంగా ప్రచారం చేయాల న్నారు. మన సంస్కృతికి మూలాధారమైన గుడిగోపురాలు ధర్మరక్షణ కోసం అనేక కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ మహాసభ ధర్మచార్య సంస్థాన్ ప్రధాన కార్యదర్శి శ్రీయోగి పీఠం యోగి అతిధ్వేశ్వరానంద పర్వత స్వామీజి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రిదండి శ్రీనివాసవ్రతధార జీయర్, రామాయణం దాసస్వామిజీ, త్రిదండి కరపత్రి మహారాజ్‌తోపాటు దేశవ్యాప్తంగా వివిద రాష్ట్రాల పీఠాధిపతులు పాల్గొన్నారు.

# సాగుకు ప్రాధాన్యత ఇవ్వని బ్యాంకులు

**అన్ని రుణాలు రూ.6,43,750 కోట్లు**
**యాసంగిలో ఇచ్చింది రూ.13 వేల కోట్లే**
**రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నివేదిక**

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయానికి బ్యాంకులు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అభివృద్ధి పనులకే ఎక్కువ రుణాలు ఇస్తుండగా, వ్యవసాయానికి తక్కువగా ఉంది. జిల్లాలన్నింటిలో వివిధ రంగాలకు అన్ని బ్యాంకులు ఇచ్చిన రుణాల మొత్తం 6,43,750 కోట్ల రూపాయలుగా లెక్క తేలింది. అయితే యాసంగి సీజనులో 21 వేల కోట్ల రూపాయల మేర పంట రుణాలు ఇవ్వాలనే లక్ష్యానికి గాను దాదాపు 90 శాతంకు పైగా ఈ సీజనులో సాగు కాగా, రైతులకు బ్యాంకులు ఇచ్చింది మాత్రం 13 వేల కోట్ల రూపాయలుగానే ఉన్నాయి. అయితే రాష్ట్రంలో పరిశ్రమలు, స్వయం ఉపాధి యూనిట్లు, వ్యాపార, వాణిజ్య సంస్థలకు రుణాల పంపిణీ ఎక్కువగా ఉంది. ఈ మేరకు ప్రస్తుత యాసంగి సీజనుతో పాటు, 2022-23 ఆర్థిక సంవత్సరంలోని తొలి త్రైమాసికానికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నివేదికను తాజాగా ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం రుణాలు డిపాజిట్ల నిష్పత్తి రాష్ట్ర సగటు తెలంగాణలో 100 శాతంగా నమోదైంది. జాతీయ సగటుకు ఇది 74 శాతంగా ఉంది. కానీ జాతీయ సగటు కన్నా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో తక్కువగా రుణాలు పంపిణీ చేశాయి. రంగారెడ్డి జిల్లాలో 68 శాతం, మేడ్చల్‌లో 70 శాతం తక్కువగా రుణాలు పంపిణీ చేసినట్లు నివేదికలో వెల్లడైంది. రాష్ట్రంలో కెల్లా అత్యధికంగా సూర్యాపేట్ జిల్లాలో డిపాజిట్లతో రుణాలు పోల్చితే 222 శాతం, మహబూబాబాద్ జిల్లాలో 194 శాతం, నల్లగొండ జిల్లాలో 189 శాతం మేర అధికంగా రుణాలు ఇచ్చాయి. ఇదే సమయంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా రంగారెడ్డి జిల్లాలో 35,496 కోట్ల రూపాయల మేర జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో డిపాజిట్లు ఉండగా, రుణాలు మాత్రం 68 శాతం చొప్పున 23,984 కోట్ల రూపాయలుగా ఉంది. అదేవిధంగా సొమ్ము ఎంత ఉందనే లెక్కలను పరిశీలిస్తే అత్యల్పంగా ములుగు జిల్లాలో 27 బ్యాంకుల్లో 861 కోట్ల రూపాయల డిపాజిట్లుగా ఉండగా, 1,025 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చారు. అత్యధికంగా హైదరాబాద్‌లోని 1,210 బ్యాంకుల్లో 3,70,356 కోట్ల రూపాయల మేర డిపాజిట్లు ఉండగా, అంతకన్నా ఎక్కువగా 3,79,026 కోట్ల రూపాయలను రుణా లుగా పంపిణీ చేశాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లలో 63 శాతం కేవలం 3 జిల్లాల్లోనే ఉండటం విశేషం. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లోని బ్యాంకుల్లో భారీగా డిపాజిట్లు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,582 వివిధ బ్యాంకు శాఖలు ఉండగా, వీటిల్లో డిపాజిట్లుగా 6,40,566 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఈ డిపాజిట్లలో కేవలం ఈ మూడు జిల్లాల్లోనే 63.7 శాతం డిపాజిట్ల సొమ్ము ఉండటం గమనార్హం.

# వైద్యం అందని రోగుల అవస్థలు మీకు కనిపించడం లేదా?

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుపై**
**వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజం**

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్య అందక రోగులు పడుతున్న అవస్థలు, ఆర్తనాదాలు మీకు కనిపించడం లేదా? అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండి పడ్డారు. ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ అన్నట్లు ఉందని ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు విడుదల చేసిన హెల్త్ రిపోర్టు అన్నారు. అబద్దాలు అతికినట్లు చెప్పినా అవి నిజాలు అయిపోవు మంత్రి అన్నారు. పరికరాలు సమకూర్చినం, భవనాలు కట్టినం అన్ని గొప్పలు చెప్తే సరిపోతుందా అన్నారు. పిహెచ్‌సి నుంచి జిల్లా ఆసుపత్రి వరకు వస్తున్న రోగుల సంఖ్య ఎంత? వారికి వైద్య అందిస్తున్న సిబ్బంది ఎంత అన్నారు. వైద్యం అందక రోగుల ఆర్థనాదాలు మీకు కనిపించవు అన్నారు. సర్కారు దవాఖానాలో వైద్యం అందక చచ్చే చావులు కనిపించవు అన్నారు. మెటర్నిటీ మరణాలను ఆపలేని మీ ప్రభుత్వం, మెరుగైన వైద్యంలో తెలంగాణ నెంబర్ వన్ చెప్పడం సిగ్గు చేటు అనిపించడం లేదా అన్నారు. ఆసుపత్రుల్లో నర్సులు ఉంటే డాక్టర్ ఉండరు, డాక్టర్ ఉంటే ఇతర సిబ్బంది ఉండరన్నారు. ఎక్స్ రే, సిటీ స్కాన్, టీఫా స్కాన్ లాంటి యంత్రాలకు టెక్నిషియన్‌లు లేక ఎన్నో ఆసుపత్రులు మూలకుపడ్డాయన్నారు. జిల్లా ఆసుపత్రిలో 300 మంది సిబ్బంది ఉండాల్సిన చోట 30 మందితో వైద్య అందించడం అభివృద్ధి అంటారా అటూ ప్రశ్నించారు. మహానేత హయాంలో అద్భుతంగా అమలయిన ఆరోగ్యశ్రీని పథకాన్ని డెత్‌బెడ్ ఎక్కించా రన్నారు. రూ.800కోట్ల బకాయిలు పెట్టారు. మీరు బిల్లులు ఇవ్వడంలో కార్పోరేట్ దవాఖనాలు కేసులు తీసుకోవడం మానేసినట్లు తెలిపారు. 108ని కోమాలో, 104ను మాయం చేశారన్నారు. మొత్తం మీదరు చెప్పిన ఆరోగ్యశ్రీ ప్రగతిని మసిపూసి మారేడు కాయ చేసినట్లుగానే ఉందన్నారు.

# వీరశైవ లింగాయత్‌లను ఒబిసి జాబితాలో చేర్చాలి

బిసి సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29, ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్, లింగ బలిజలను వెంటనే ఓబీసీ జాబితాలో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ, బలిజ సంఘం అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా డైరీని ఆవిష్క రించిన అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ వీరశైవ లింగాయత్‌లకు రూ.500 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు నిధులను కూడా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరశైవ లింగాయత్‌లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి, పంచాయత్, అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని అన్నారు వెన్నె ఈశ్వరప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ జాబితాలో తామున్నామని, ఉన్నామని, ఈ పార్లమెంట్‌లోనే తమను ఎంబీసీ జాబితాలో చేర్చే విధంగా తీసుకోవాలన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లతో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏర్పాటు చేసే కార్పొరేషన్ ద్వారా ఈ వర్గాల కోసం 85శాతం మార్జిన్‌మనీతో రుణాలు మంజూరు చేయాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక భవనాలను నిర్మించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో సుమారు 25లక్షల మంది జనాభా ఉన్న తామ సంక్షేమం విషయంలో విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తాము బీసీ జాబితాలో ఉన్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా వీరశైవ లింగాయత్, లింగ బలిజలను ఓబీసీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.



సంఘీభావం తెలుపుతున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, చిత్రంలో తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ, బలిజ సంఘం అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో తమ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఐదెకరాల స్థలాన్ని కేటాయించి సంక్షేమ భవనాన్ని నిర్మించి రుణాలు మంజూరు చేయాలన్నారు. గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల సంఘమేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి శివకుమార్, కోశాధికారి జి.దినేష్ పాటిల్, సంఘం జిహెచ్ఎంసి విభాగం అధ్య క్షుడు పి.శివశరణ్, యువజన అధ్యక్షుడు కె.రాజప్ప, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు లక్ష్మీ సోమశేఖర్, అధ్యక్షురాలు శెట్టి మంజుల, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పి.భరత్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనవనరుల దోపిడీపై ఢిల్లీలో నేడు టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం దీక్ష

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** విభజన హామీలు, కృష్ణానదీ జలాల సమస్యలపై ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం మౌనదీక్ష చేపడుతున్నారు. సోమవారం ఢిల్లీలో జంతర్ మంతర్‌వద్ద దీక్ష చేపడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న జలవనరుల దోపిడిపై ఈ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 31న కాన్సిట్యూషన్ క్లబ్‌లో కెసిఆర్ పాలనపై సెమినార్ ఉంటుందన్నారు. యోగేంద్ర యాదవ్ వంటి వక్తలు కెసిఆర్ పాలనపై మిగిల్చిన నష్టంపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తారన్నారు. పబ్లిక్ రంగ సంస్థలు, రాష్ట్ర స్థాయి సంస్థల విభజన ఇంకా జరగలేదని, విభజన చట్టంలోని 10వ షెడ్యూల్‌లో కీలక అంశాలు ఉన్నాయన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా వాటిపై దృష్టి పెట్టలేదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు, పారిశ్రామిక రాయితీలను రాష్ట్ర ప్రభుత్వం అడగకపోవడంతో కేంద్రం పట్టించుకోలేదన్నారు. రెండు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ఏ అంశం కూడా అమలు కాలేదని కోదండరాం అన్నారు. కృష్ణానదీ జలాల్లో 170 టిఎంసిల నీరు మాత్రమే తెలంగాణకు దక్కిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటి వాటాతో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం అసాధ్యం అన్నారు.

## సర్కారు ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**పార్టీని బలోపేతం చేయాలి**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి

గురువారెడ్డి భవన్‌లో ఆదివారం నిర్వహించిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.అర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ మేధావులపైన కుట్ర కేసులు పెడుతుందన్నారు. బిజెపి హయాంలో ప్రాథమిక హక్కులు కూడా దక్కకుండా పోతున్నాయన్నారు. దేశ సంపదను కొంత మంది గుప్పెట్లో ప్రధాని మోడీ దాచిపెడుతుండడంతో కార్పోరేట్ రంగం నిర్వీర్యమై 20 కోట్ల మంది వలస కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దేశంలో కోట్లా మంది ప్రజలు ఉపాధి కరువై, విద్య వైద్యం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కెసిఅర్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. పేదల ఇండ్ల స్థలాల కోసం సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాన్నారు. పాలక ప్రభుత్వాలపై ఎప్పటికప్పుడు పోరాటలు చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే సీపీఐ ధ్యేయ మన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్య వర్గ సభ్యులు వెల్పుల బాలమల్లు, యెడల వనేష్, కనుకంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 29:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,41,494పాజిటీవ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 2504 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,92,747మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,363మంది కోలుకోగా (99.51 శాతం) ఆదివారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 20కు చేరింది. ఆదివారం జిహెచ్ఎంసి పరిధిలో ఒక్క పాజిటీవ్ కేసు నమోదు అయ్యింది.

## వ్యవసాయం అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ అధ్యక్షుడు సత్యబాబుబోస్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29, ప్రభాతార్త:** వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని అఃలభారత కిసాన్‌సభ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ కన్వీనర్ బిడిఎ సత్యబాబుబోస్ డిమాండ్ చేశారు. ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో తెలంగాణ అగ్రి నెట్వర్క్, సిబిజిఎ సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో హాజరై ప్రసంగించారు. తెలంగాణ అగ్రి నెట్‌వర్క్, సీబీజీఏ రాష్ట్ర సమన్వయకర్త సురుపంగ శివలింగం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 10శాతంకుపైగా కేటాయించాలని, కనీస మద్దతు ధర అమలుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పూర్తి సబ్సిడీతో విత్తనాలు అందించాలని, తదనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్, కెవిపిఎస్ రాష్ట్రకార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సీబీజీఏ ప్రతినిధి సోమశేఖర్, పిఎంసి నేతలు శ్రీనివాసులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ సమావేశాలకు మంత్రి కెటిఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ, జలనవరుల సమావేశాల్లో కీలకోపన్యాసం చేయాలని ఐటి, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావును అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ నేతృత్వంలోని పర్యావరణ-నీటి వనరుల సంస్థ ఆహ్వానించింది. అమెరికా హెండర్స్‌న్‌లో ఫిబ్రవరి 21-25 తేదీల మధ్య ఈ సమావేశాలు జరుగుతాయి. ఆరుసంవత్సరాల క్రితం 2017 మే 22న అమెరికాలోని శాక్రమెంటోలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. అప్పుడు ముఖ్యోపన్యాసం చేసి కెటిఆర్, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాతీయ వంటి పలు సాగునీటి ప్రాజెక్టులు, నీటి సంరక్షణ కార్యక్రమాలను వివరించారు. ఈ భారీ నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సిఎం కెసిఆర్ నిర్దేశించిన సాహసోపేతమైన, ప్రతిష్టాత్మక లక్ష్యాలను ఆ నాటి సమావేశంలో మంత్రి కెటిఆర్ ఆవిష్కరించారు.
అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ పర్యావర-నీటి వనరుల సంస్థ మేనేజింగ్ డైరక్టర్ బ్రియాన్ పార్సన్స్‌తో పాటు అధ్యక్షుడిగా ఎన్నికైన షిర్డీ క్లార్క్ నాయత్వంలో ఓ ప్రతినిధి బృందం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు పరిధి-సామర్థ్యంతో పాటు నిర్మాణంలో చూపించిన అద్భుతమైన వేగానికి ఆ ప్రతినిధి బృందం ఆశ్చర్యపోయింది. అంతేకాకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ మొదలు పెట్టిన పలు నీటి పారుదల ప్రాజెక్టులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కలిగిన సామాజిక, ఆర్థిక సమనత్వాన్ని ప్రశంసించింది. మంత్రి కెటిఆర్ కలిసిన సదరు ప్రతినిది బృందం, ఒక బృహత్ సంకల్పాన్ని అతి తక్కువ సమయంలోనే వాస్తవంగా మార్చినందుకు అభినందనలు తెలిపారు. ఈ మెగా ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన విధానాలతో పాటు సస్యశ్యామల మాగాణంగా తెలంగాణ మారిన క్రమాన్ని సమావేశాల్లో వివరించాలని మంత్రి కెటిఆర్‌కు పంపిన ఆహ్వాన లేఖలో అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ పర్యావరణ నీటి వనరుల సంస్థ కోరింది. 177 దేశాలకు చెందిన 1,50,000 కంటే ఎక్కువ మంది సివిల్ ఇంజనీర్లు అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్‌లో సభ్యులుగా ఉన్నారు.



కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్న బండి సంజయ్

## రాష్ట్రంలో వచ్చేది పేదల సంక్షేమ రామరాజ్యమే

### కొండగట్టు అంజన్నను దర్శించుకున్న బిజెపి చీఫ్ బండి సంజయ్

**మల్యాల, ప్రభాతవార్త:** పేద, అమాయక ప్రజలను మోసం చేస్తూ కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏలు తున్నారని, రాబోయేది పేదల సంక్షేమ రామ రాజ్య ప్రభుత్వమేనని రాష్ట్ర బిజెపి అద్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అన్నారు. ఆదివారం ఆయన జగిత్యాల జిల్లాలోని మల్యాల మండల పరిధిలో గల కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతించి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగిన అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో హామీలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్న కేసీఆర్ బండారం ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని, ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామ న్నామన్నా కేసీఆర్ ప్రభుత్వం కొండగట్టుకు ఏమాత్రం నిధులు ఇవ్వకుండా మోసగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న మొన్న జగిత్యాలలో ప్రకటించిన సిఎం కొండగట్టుకు ఇప్పటికే ఒక్క రూపాయి కూడా కేటాయించింది లేదని, ఆయన మాటలకు చేతులకు తేడా ఉందని బండి విమర్శించారు. రాబోయేది పేదల రామ రాజ్యామేనని ఈ సందర్భంగా బండి సంజయ్ పేర్కొన్నారు. కాగా కొండగట్టు దిగువ ప్రాంతంలో పలువురు బిజెపిలో చేరగా వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జాతి సమగ్రతను నిలబెట్టేందుకే జీవితాన్ని అర్పించిన గాంధీజీ

### మహాత్ముడి వర్ధంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 29:** కుల మత వర్గాలకు అతీతంగా సర్వజనుల హితమే తన మతమని చాటిన మహాత్మాగాంధీ ఆదర్శాలు భారత దేశానికి తక్షణావసరమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి(అమరవీరుల దినోత్సవం) సందర్భంగా సిఎం కెసిఆర్ ఆయనను స్మరిం చుకున్నారు. జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు తన జీవితాన్ని అర్పించిన మహాత్మా గాంధీ ఈ దేశ పురోగమానికి సదా ఓ దిక్సూచీలా నిలుస్తారని సిఎం పేర్కొన్నారు. నమ్మిన లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎదురయ్యే ఆటంకాలను లెక్క చేయకుండా వొక్కొక్కటిగా అధిగమిస్తూ విజయతీరాలకు చేరాలని స్ఫూర్తిని, గాంధీ జీవితం నుంచి ప్రతి వొక్కరూ నేర్చుకోవాల్సి ఉందన్నారు. గాంధీజీ ఆశయాల వెలుగులో ముందుకు సాగుతామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

## ఇంటర్‌లో ఆన్‌లైన్ మూల్యాంకనం శుభపరిణామం

● బోర్డుకు అనవసరపు ఖర్చులు తగ్గుతాయి ● ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల జవాబుపత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం ప్రారంభించడం శుభపరిణామమని తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి పేర్కొంది. ఇంటర్మీడియట్ విద్యలో ఆన్‌లైన్ మూల్యాంకనం చేయడం వలన బోర్డుకు అనవసరపు ఖర్చులు తగ్గుతాయని ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ మాచర్ల రామకృష్ణ గౌడ్, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, రాష్ట్ర సమన్వయకర్త మైలారం జంగయ్య నాయకులు లక్ష్మయ్య, మంజునాయక్, పరుశురాములు, సైదులు, చంద్రయ్య, వస్కుల శ్రీనివాస్ తెలిపారు. ఇంటర్ విద్యలో ఆన్‌లైన్ మూల్యాంకనంలో మొదటగా లాంగ్వేజ్‌లు, మరియు హ్యూమానిటీస్ విద్యార్థులపై ప్రయోగాత్మకంగా చేయడానికి బోర్డు మీటింగ్‌లో తీర్మానం చేసి అందుకు అనుగుణంగా పనులు ప్రారంభించడం శుభపరిణామం అని అన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ మూల్యాంకనం టెక్నికల్ విద్యలో విజయవంతంగా అమలవుతూ మంచి ఫలితాలను ఇస్తోందని గుర్తు చేశారు. ఆన్‌లైన్ మూల్యాంకనంతో విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు.
అయితే ఆన్‌లైన్ మూల్యాంకనంపై ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా లెక్చరర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఆన్‌లైన్ మూల్యాంకనంతో ఫలితాలు సాధ్యమైనంత త్వరగా ఫలితాలను ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు వారి జవాబుపత్రాలను త్వరగా డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశముంటుందని వారు తెలిపారు.

## నా జీతంలో కోత విధించండి!

### గూగుల్ సిఇఒ సుందర్‌పిచాయ్ కీలక నిర్ణయం

**వాషింగ్టన్, జనవరి 29:** మాంద్యం భయాల నేపథ్యంలో సిబ్బందిని తొలగిస్తున్న కార్పొరేట్ కంపెనీలు తమ కీలక ఉద్యోగుల జీతభత్యాలను తగ్గించేందుకూ సిద్ధమయ్యాయి. గత వారం 12 వేలమంది ఉద్యోగులకు తొలగిస్తూ గూగుల్



సంస్థ లేఆఫ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆ సంస్థ నిర్వహించిన కీలక సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఆపైస్థాయి ఉద్యోగుల జీతాల్లో కోత ఉంటుందని సుందర్‌పిచాయ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో తన విషయంలోనూ సుందర్‌పిచాయ్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తన జీతంలో కోత విధించాలని సిబ్బందికి సూచించినట్లు తెలుస్తోంది. అయితే, కోత ఎంత అనే దానిపై ఇంకా స్పష్టత ఇవ్వలేదు.
ఓ ఇ మెయిల్ సందేశం ద్వారా 12 వేలమందిని తొలగిస్తున్నట్లు సుందర్‌పిచాయ్ వెల్లడించడం పట్ల గూగుల్ నుంచి తొలగింపునకు గురైన ఉద్యోగులు ఆయనను తీవ్రంగా తప్పుపట్టారు. యాజమాన్యానికి తమ వాదన వినిపించుకునే అవకాశం కూడా ఇవ్వకుండా ఉన్నపళంగా తొలగించడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులను తొలగించే బదులు కంపెనీలోని ఉన్నతస్థాయి ఉద్యోగులు తమ జీతాలను తగ్గించుకోవాలని సూచించారు. ఇటీవలే యాపిల్ సిఇఒ టిమ్‌కుక్ తన జీతంలో 40 శాతం కోత విధించాలని కోరిన విషయాన్ని వారు ఉదహరించారు. ఈ నేపథ్యంలో సుందర్‌పిచాయ్ కూడా తన జీతం తగ్గించుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం.
2020నాటికి సుందర్‌పిచాయ్ రెండు మిలియన్ డాలర్లు జీతంగా తీసుకున్నట్లు సమాచారం. జీతానికి అదనంగా కంపెనీ షేర్లు కూడా ఉంటాయి. సుందర్‌పిచాయ్ నికర సంపద విలువ ప్రస్తుతం 20 శాతం తగ్గి రూ.5300 కోట్లుగా ఉన్నట్లు ఓ అంచనా.

## పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం బహిష్కరణ

≫ లక్షల కోట్ల రూపాయలు వొక్క రోజులోనే నష్టపోతున్న వాస్తవాన్ని దేశం గమనిస్తున్నదని తెలిపారు. వారి లాభాలు సంపదంతా నీటి బుడగలేనని స్పష్టమైతున్నదని, ఇటువంటి ఆర్థిక అవకతవకలకు దోహదం చేసే విధంగా దేశ సంపదనంతా ప్రైవేటుపరం చేస్తూ కేంద్రం తీరని నష్టం చేస్తున్నదని తెలిపారు. లాభాలను ప్రైవేటుపరం చేస్తూ... నష్టాలను దేశ ప్రజల మీద రుద్దుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రమాదకర ఆర్థిక విధానాల మీద పార్లమెంటు ఉభయ సభల్లో గొంతెత్తాలి,దేశ ప్రజల ప్రయోజనాలకు తూట్లు పొడుస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరిని బిఆర్‌ఎస్ ఎంపీలుగా తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. అదే సందర్భంలో... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ రాష్ట్రాలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నదని,దీనిపైనా పార్లమెంట్‌లో నిలదీయాలని పేర్కొన్నారు. ప్రగతి పథంలో నడుస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రానికి ఆర్థికంగా అనేక రకాలుగా ఆటంకాలు సృష్టిస్తూ ప్రగతిని అడ్డుకుంటున్న కారణమేందో జాతికి చెప్పాలని కేంద్రాన్ని నిలదీయాల్సి ఉన్నదన్నారు. అక్కడితో ఆగకుండా గవర్నర్ల వ్యవస్థను కూడా కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని వివరించారు. రాష్ట్రాలను నిర్వీర్యపరిచే దిశగా గవర్నర్లను కేంద్రం తమ చెప్పుచేతుల్లో పెట్టుకోవడం అప్రజాస్వామికమని,రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వర్తిస్తూ కేంద్ర రాష్ట్రాల నడుమ సంధానకర్తలుగా ఉండాల్సిన గవర్నర్ల వ్యవస్థను తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్న దుర్మార విధానాలను బిఆర్‌ఎస్ ఎంపీలుగా మీరు ఉభయ సభల్లో తీవ్రంగా వ్యతిరేకించాలని ఆదేశించారు. రాష్ట్ర కేబినెట్ సహా, అత్యున్నత సభలైన శాసనసభ,శాసనమండలి తీసుకున్న నిర్ణయాలను సైతం ఉద్దేశపూర్వకంగా పెండింగ్‌లో పెడుతూ గవర్నర్లు బేఖాతరు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును ప్రభావితం చేయాలని, అభివృద్ధిని పాలనను అడ్డుకోవాలని చూస్తున్న గవర్నర్ల అప్రజాస్వామిక విధానాలను,కేంద్ర వైఖరిని మీరు పార్లమెంటు సాక్షిగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు.
దేశ భవిష్యత్తు కోసం, ప్రజాసమస్యల మీద పార్లమెంట్‌లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మీద పోరాటానికి మనతో కలిసివచ్చే ప్రతి వొక్క పార్టీ ఎంపీని కలుపుకుని పోండీ, పెట్రోల్ డిజీల్ సహా వంట గ్యాస్ తదితర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నయని తెలిపారు. సామాన్యుడి బతుకు పెరుగుతున్న ధరలతో రోజురోజుకూ భారమైపోతున్నా కేంద్రానికి ఏ మాత్రం పట్టింపు లేదన్నారు. దేశ వ్యాప్తంగా సామాన్య ప్రజలు అనుభవిస్తున్న బాధలను కష్టాలను పార్లమెంట్ ఉభయ సభల ద్వారా దేశ ప్రజల దృష్టికి తీసుకుపోవాలె అని బిఆర్‌ఎస్ ఎంపీలకు సిఎం కెసిఆర్ దిశానిర్దేశం చేశారు. రోజురోజుకూ దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నదని,దేశ యువతను ఏమాత్రం పట్టించుకోకుండా,వారికి ఉద్యోగ భద్రత కల్పించకుండా,ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరిస్తూ తీరని నష్టం చేస్తున్నదని తెలిపారు. తెలంగాణకు రావాల్సిన అనేక హక్కులను రాబట్టే దిశగా పార్లమెంట్‌లో గొంతు వినిపించాలని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

**సిఎం వద్ద సమావేశంలో పాల్గొన్న ఎంపీలు**

సిఎం వద్ద జరిగిన సమావేశంలో పార్లమెంటరీ పార్టీ నేతలు కె.కేశవరావు (రాజ్యసభ),నామా నాగేశ్వర్‌రావు(లోక్‌సభ),ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్,కెఆర్ సురేష్‌రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్,వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి,దీవకొండ దామోదర్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీబీ పాటిల్, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాలోత్ కవితా నాయక్, పసునూరి దయాకర్, బొర్లకుంట వెంకటేశ్,పోతుగంటి రాములు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదలీలకు 27,668 దరఖాస్తులు

### ఫిబ్రవరి 1 వరకు అవకాశమివ్వాలి: ప్రభుత్వానికి టిఎస్ యుటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల వరకు 27,668 దరఖాస్తులు వచ్చినట్టు పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారి తెలిపారు. ఉపాధ్యాయుల నుంచి బదలీల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 28 నుంచి అవకాశమిచ్చిన సంగతి తెలిసిందే. దరఖాస్తుల ప్రక్రియ నేటి(సోమవారం(30))తో ముగియనుంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు ఎక్కువ మంది బదలీల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నిస్తుండటంతో సాఫ్ట్‌వేర్ సమస్యలు తలెత్తుతున్నాయని కాబట్టి ఉపాధ్యాయులు బదలీల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి 1 వరకు అవకాశం ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణకు విజ్ఞప్తి చేసినట్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. బదలీల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి 1 వరకు అవకాశమివ్వాలని మిగిలిన షెడ్యూల్‌లో ఎటువంటి మార్పు చేయాల్సిన అవసరం ఉండదని కార్యదర్శికి సూచించారు. ఉపాధ్యాయుల బదలీలకు సంబంధించి హార్డ్ కాపీలను సమర్పించడానికి ఫిబ్రవరి 2వ తేది సరిపోతుందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

## మహాశివరాత్రి ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి, జనవరి 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఫిబ్రవరి 13 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నేప ధ్యంలో అధికారులు పరుగులు తీస్తూ కార్యక్రమాలు రూపొందించుకొని ఆచరిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయంలో ఆహ్వాన పత్రికలను ఆలయ కార్యనిర్వహణాధికారి వి కె సాగర్‌బాబు, కొందరు ధర్మకర్తల మండలి సభ్యులు హాజరుకాగా ఆవిష్క రించారు. సాధారణంగా ఈ కార్యక్రమాలను హంగా మాగా గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా నిర్వ హించటం ఆనవాయితి. గత ఏడాది శివరాత్రికి ముందు ధర్మకర్తల మండలి లేదు. దాంతో శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ఆవిష్కరించారు.ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఉంది. అయితే ఇప్పటికే ఆలస్యం అయ్యిందని ఆహ్వాన పత్రికలను దూర ప్రాంతా ల్లోని వారికి అందజేయాలని శాసనసభ్యుడు కానీ ధర్మకర్తల మండలి ఛైర్మన్ లేకుండానే నిరాడం బరంగా అదికారులు ఆవిష్కరించారు.

## మహాత్ముడి హత్యపై అనేక ప్రశ్నలకు 'గాంధీజీ హంతకుడు' సమాధానంగా నిలుస్తుంది!

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు గాంధీజీ హత్యకు సంబంధించిన అనేక ప్రశ్నలకు 'గాంధీజీ హంతకుడు(తెలుగు) పుస్తకం సమాధానంగా నిలుస్తుందని ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు, ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ తిరుమలి అభిప్రాయపడ్డారు. ప్రముఖ రచయిత ధీరజ్ కె.ఝా రచించిన ఈ పుస్తకాన్ని ఎస్వీకే కార్యదర్శి ఎస్.వినయ్‌కుమార్ అనువాదం చేసిన 'గాంధీజీ హంత కుడు' పుస్తకావిష్కరణ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. కె.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫె సర్ తిరుమలి ఆవిష్కరించి ప్రసంగించారు.



పుస్తకాన్ని ఆవిష్కరించిన దృశ్యం

'గాంధీజీ హంతకుడు' పుస్తకం ప్రతి ఒక్కరు చదవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పుస్తకా న్ని ఆంగ్లంలో రచించిన రచయిత ధీరజ్ కె.ఝా ఆన్‌లైన్ ద్వారా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పుస్తక అనువాధకులు ఎస్.వినయ్‌కుమార్, గుడిపూడి విజయరావు, ప్రముఖ రచయిత కొండూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ తిరుమలి మాట్లాడుతూ దక్షిణభారత దేశంలో జాతీయవాదులుగా భావిస్తున్న వారు పీష్వాల పాలనకు ప్రభావితులై అఖండభారత్‌ను ఏర్పాటు చేయాలని భావించారని, అయితే దేశ విభజన క్రమంలో పాకిస్తాన్ విభజనకు గాంధీజీ సహకరించడం, గాంధీజీపై ద్వేషం పెంచుకున్న సావర్కర్ కోటరీ గాంధీజీ హత్యకు ప్రణాళిక రచించారని, ఈ విషయం ఆనాడు హోంమంత్రిగా ఉన్న సర్దార్‌వల్లభాయ్ పటేల్‌కు ముందుగా తెలిసినప్పటికీ గాంధీజీకి తగిన రక్షణ కల్పించలేదని పేర్కొన్నారు. గాంధీజీని హత్యచేసేందుకు గాడ్సే కంటే ముందుగా ఇద్దరు వ్యక్తులు నిరాకరించారని, ఈ క్రమంలో ఆప్టేతో కలిసి గాడ్సే హత్యకు ఉపక్రమిం చారని అన్నారు. ఒక వేళ గాడ్సే విఫల మైతే ఆ సమయంలో ఆప్టే కాల్చేందుకు సిద్దంగా ఉన్నట్లు వివరించారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

### ఉత్తరభారత దేశ కల్కిభక్తులతో కిట కిట



**శ్రీకాళహస్తి, జనవరి 29 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. ఓ వైపు ఆదివారం మరో వైపు శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని కల్కి ఆశ్రమంలో కల్కి, అమ్మాభగవాన్ దర్శనం అవకాశం (ఉత్తర భారత దేశం) కల్పించటంతో కిటకిట లాడారు. పక్కనే సోమవారం కావటంతో కావటంతో పూజలు చేయించుకోవటానికి భక్తులు కిటకిట లాడారు. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిటకిట లాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు సూచనలతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది ల్లేకుండా ఏర్పాటు చేసారు. ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటు మరోవైపు ఉత్సవాలు ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు. అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వ రాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం సుమారు 25 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా.
ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్ణాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్త జనంతో కిటకిటలాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ మోహన్ వారిసహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆయనే స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.ఆదివారం ఇఓ ఎఇఓ విశాఖపట్టణానికి వెళ్లగా ఇక్కడ టెంపుల్ ఇన్స్‌పెక్టర్లకు బాధ్యతలు అప్పగించారు.

**భక్తుల ఇక్కట్లు:**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణం దారులు విచ్చల విడిగా దోపిడిచేస్తున్నారు. ఆలయంలో అడుగుపెట్టినప్పటి నుంచి దళారులు జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్నారు. దళారి వ్యవస్థను కట్టడి చేసే పరిస్థితిలేదు. ఇక్కడి దళారులు రాజకీయ నాయకుల నీడలో ఉండటంతో అధికారులు స్పందించే పరిస్థితిలేదు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీ సుల అదుపులేదు. ఎవరికి తోచిన విధంగావారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు.దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృతప్రచారంఉన్నా భక్తులు గుర్తించలేకున్నారు. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్లాలనే తపనతో దళారు లను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్య వేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నట్లు మారింది.

## రూ.120కోట్లతో ఎస్వీ మ్యూజియంలో 3డి ప్రదర్శన



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం, ఆనందనిలయంలో కొలువైన మూడునామాల శ్రీవేంకటేశ్వరుని లక్షలాదిమంది భక్తులు వీక్షించినంత అనుభూతి కలిగేలా తిరుమలలోని పురాతన ఎస్వీ మ్యూజియం అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మ్యూజియంలో వడ్డీకాసుల వేంకటేశ్వరుడి వైభవాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపేందుకు టాటా సంస్థ సహకారంతో 120కోట్ల అంచనాలతో అభివృద్ధి పనులు మొదలయ్యాయి. పురాతనకాలం నాటి కళాకృతులు, యుద్ధసామాగ్రి, పాత్రలు, దేవదేవుడికి అలంకరించి కొంతకాలంగా భద్రపరిచిన ఆభరణాలను 3డి విధానంలో వీక్షించి అనుభూతిచెందేలా ఎంతగానో తీర్చిదిద్దుతున్నారు. శ్రీవారి ఆభరణాల విశిష్టత తెలిపేలా ఎస్వీ మ్యూజియాన్ని టిటిడి సరికొత్తగా తీర్చిదిద్దుతోంది. తిరుమలలోని ఎస్వీ మ్యూజియంలో వేలాది పురాతన కళాకృతులు ఉన్నాయి. వీటన్నింటినీ గురించి భక్తులకు తెలిపేందుకు వీలుగా కంటెంట్‌ను టాటా సంస్థకు అప్పగించారు. తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులు ఇష్టదైవం వెంకన్న దర్శనానంతరం ఖచ్చితంగా మ్యూజియం సందర్శించేలా తీర్చిదిద్దుతున్నారు. మ్యూజియంలో గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి,రెండవ అంతస్థుల్లో కళాకృతులు ప్రదర్శనకు ఉంచనున్నారు. ఇప్పటికే ఈ పనులు విషయంపై పూర్వ టిటిడి ఇఒలు అనిల్‌కుమార్‌సింఘాల్, డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పూర్వ జెఇఒ కెఎస్ శ్రీనివాసరాజు,ప్రస్తుత ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులు మరింత వేగవంతంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు. మ్యూజియంలో కొన్ని వందల సంవత్సరాలక్రిందటి పురాతన విలువైన వస్తువులు ఉండటంతో వీటిని భవిష్యత్ తరాలవారికి తతెలిసేలా భద్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. నిత్యం ఏడుకొండల వేంకటేశ్వర స్వామినిఆనందనిలయంలో దర్శించుకున్న భక్తులకు అదే అనుభూతి కలిగించేలా మ్యూజియం అభివృద్ధి చేయడం వల్ల ఆలయంలో చిన్నచిన్న అసౌకర్యానికి గురైన భక్తులకు ఆ లోటు కనిపించకుండా అనుభూతి చెందేలా మ్యూజియం ఉండేలా చూస్తున్నారు. దాదాపు నాలుగువేలవరకు పురాతన వస్తువులు మ్యూజియంలో ఉన్నాయి.
వీటన్నిటినీ ఎనిమిది గ్యాలరీల్లో ఉంచి ప్రదర్శనకు సిద్దం చేస్తున్నారు. ఏడుకొండలవాడికి రాజులకాలం నుంచి బ్రిటీష్ ప్రభువులు ,భక్తులు పలురకాలుగా కానుకలుగా సమర్పించుకున్న బంగారు,వజ్ర ఆభరణాలను కూడా మ్యూజియంలో 3డి విధానంలో ప్రదర్శించనుండటం ప్రత్యేకతగా నిలవనుంది. దశావతారాల ప్రతిరూపాలు కూడా ఇందులో పొందు పరుస్తున్నారు. ప్రస్తుతం ఎస్వీమ్యూజియాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నారు. ప్రతిరోజూ కూడా స్వామివారి ఆభరణాల 3డి ఇమేజ్ ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. మరి రానున్న వెంకన్న బ్రహ్మోత్సవాలకు ఈ మ్యూజియంను అధునాతనంగా తీర్చిదిద్దే పనులు పూర్తిచేయడానికి కృషి చేస్తున్నారు.

# గుండెల మీద చెయ్యేసుకుని వచ్చేయచ్చు ఈసినిమాకు: విశ్వక్‌సేన్

vaartha.com

## వినరో భాగ్యము విష్ణుకథ లిరికల్ సాంగ్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరోభాగ్యము విష్ణు కథ.. బన్నీవాసు నిర్మాత.. తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈచిత్రంతో మురళీ కిషోర్ అబ్బురు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్నారు.. ఈసినిమాలో కిరణ్ సరసన కశ్మీర పర్దేశీ నటిస్తోంది. ఇదివరకే




విడుదల చేసిన పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి దర్శన సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రానికి సహనిర్మాతగా బాబు వ్యవహరిస్తున్నారు.. సత్యగమిడి, శరత్ చంద్రనాయుడు ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. ఫిబ్రవరి 17న విడుదల కానుంది.

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓవైపు భారీ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూనే మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ చిన్న సినిమాలతో పెద్దవిజయాలను అందుకుంటుంది.. దానికి ఉత్తమ ఉదాహరణ డీజే టిల్లు.. గత ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన ఈచిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే.. ఈ ఏడాది కూడ ఆ స్థాయిలో అలరించటాఇకి సితార సంస్థ రెడీ అవుతోంది.. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఫీల్‌గుడ్ రూరల్ డ్రామా 'బుట్టబొమ్మ'.. సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య నిర్మాతలు.. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్‌దాస్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన వినోదంలో కథేముందో పాటకు ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది.. యువత ఈసిఇమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది.. ఈనేపథ్యంలో ఇప్పటికే ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్న యూనిట్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది.. హైదరాబాద్‌లోని ఎఎంబి మాల్‌లో జరిగిన ట్రైలర్ లాంచ్ వేడకకు యువసంచలనం విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆయన చేతులమీదుగా విడుదలైన ట్రైలర్, టైటిల్‌కు తగ్గట్టే అందంగా ప్రేక్షకులను మెప్పించేలా ఉంది. బుట్టబొమ్మ కథ అరకు ప్రాంతంలో జరుగుతుంది.. అరకులోని అందమైన లొకేషన్స్‌ను చూపిసూఇ ట్రైలర్ ఆహ్లాదకరంగా ప్రారంభమైంది.. ఇందులో అనిఖా సురేంద్రన్ ఒక సాధారణ మధ్యతరగతి యువతిగా కన్పిస్తోంది.. చిన్నచిన్న కోరికలు , కొన్ని బాధ్యతలు, వయసొచ్చిన ఆడపిల్ల ఉన్న తండ్రి పడే ఆందోళన మధ్య ఆమె పాత్ర పరిచయమైంది.. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, నిజానికి ఈ చిత్రంలో తాను నటించాల్సి ఉందన్నారు. కానీ డేట్స్ కుదరకపోవటంతో చేయలేకపోయానని అన్నారు. ఇది నాకు



చాలా ఇష్టమైన కథ అన్నారు. గుండెల మీద చేయివేసుకుని వచ్చేయొచ్చు ఈసినిమాకు అంత బాగుంటుందని అన్నారు. అనిఖా, సూర్యలకు మొదటి సినిమాకే సితార బ్యానర్‌లో వంశీగారి నిర్మాణంలో నటించే అవకాశం రావటం అదృష్టమని అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, ఇది ఒక మంచి పల్లెటూరి కథ అన్నారు. అయిదేళ్ల క్రితం ఉయ్యాల జంపాల అనే సినిమా చూశామని, అలాంటి సినిమాలో సస్పెన్స్‌లు, ట్విస్టులు ఉంటే ఎలా ఉంటుందో అలా ఉంటుందన్నారు. ఈ సినిమా ఈ మధ్య చిరంజీవి గారి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణగారి వీరసింహారెడ్డి ఇలా ఎక్కువగా మాస్ చిత్రాలు చూశామని, ఇపుడు క్లాస్ సినిమా చూస్తారన్నారు. సస్పెన్స్‌తో కూడిన ఒక విలేజ్ లవ్‌స్టోరీ అన్నారు. కార్యక్రమంలో అనిఖా సురేంద్రన్, , సూర్య వశిష్ట, నటి నవ్యస్వామి మాట్లాడారు.

## మాస్ మహారాజా రవితేజ 'రావణాసుర' స్పెషల్ సాంగ్ రిలీజ్ డేట్



మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ హై ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర.. షూటింగ్ శరవేగం గా జరుగుతోంది.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నాయి.. అభిషేక్ నామా, రవితేజ నిర్మాతలు. ఫస్ట్, స్పెషల్ ట్రాక్ గురించి అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ కలిసి సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలోని మొదటి పాటను భీమ్‌స కలిసి సంగీతం అందిస్తున్న ఈచిత్రంలోని మొదటి పాటను పాపులర్ మ్యూజిక్ వేదిక్ బ్యాండ్ శాంతి పీపుల్ చేతుల మీదుగా ఫిబ్రవరి 5న హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. రవితేజ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. సుధీర్ వర్మ ఈసినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హై యాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. శ్రీకాంత్ విస్సా ఈచిత్రానికి సరికొత్త కథను అందించారు. సుధీర్‌వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈచిత్రాన్ని కథనంలో ఊహించని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు. సుశాంత్ కీలక పాత్ర పోషిస్తున్న ఈచిత్రం లో అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగర్కార్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఏప్రిల్ 7న వేసవికి రావణాసుర ను థియేటర్లలో విడుదల చేయనున్నారు.

## హీరో అరవింద్ కొత్త చిత్రం ఎస్.ఐ.టి ఫస్ట్‌లుక్

అరవింద్ కృష్ణ రతజ్ రామన్ హీరోలుగా నటాషా దోషి ప్రధానపాత్రలో నటించిన చిత్రం ఎస్ఐటి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఎస్ఎన్ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ వైజాగ్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై అరవింద్ కృష్ణరజత్ రాఘవ హీరోలుగా నటాషా దోషి ప్రధానపాత్రలో నటిస్తున్నారు..



విబిఆర్ దర్శకత్వం వహిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందనుంది.. స్క్రీన్‌ప్లే హైలెట్‌గా నిర్మితం అవుతోంది.. కౌశిక్ మేకల అనిల్ రాథోడ్,రుచిత సాదినేని ముఖ్యపాత్రలు పోషించారు.. ఇప్పటికే విడుదలైన ఈ సిసిమా టైటిల్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.. షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.




## వైరల్ అవుతున్న 'మా పెరటి జాంచెట్టు పళ్లన్నీ' కవర్‌సాంగ్

పెళ్లిసందడి సినిమాలోని మా పెరటి జాంచెట్టు పళ్లన్నీ... అనే పాట ఎంత పాపులర్ అయ్యిందో తెలిసిందే. వేటూరి రచన, కీరవాణి సంగీతంలో చిత్ర ఆలపించగా, అప్పట్లో కె.రాఘవేంద్రరావు అద్భుతంగా తెరకెక్కించారు. అప్పటి హీరోయిన్ రవళి అందంతోపాటు తన అభినయాన్ని కూడ




అద్భుతంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు.. దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఇదే పాటను మళ్లీ వర్ధమాన నటి రేఖా భోజ్ రీక్రియేట్ చేశారు.. అంతేకాకుండా ఈ కవర్ సాంగ్‌ను రాఘవేంద్రరావు చేతులమీదుగానే లాంచ్ చేయగా, యూట్యూబ్‌లో విడుదలైంది.. ఆ పాట పాట ఫ్లేవర్ ఎక్కడా పోకుండా చాలా అందంగా చిత్రీకరించిన ఈ పాటలో నటి రేఖా భోజ్ అభినయం , అందం హైలెట్‌గా నిలిచాయని నెటిజన్లు అంటున్నారు. స్వల్ప వ్యవధిలోనే ఈ పాట సోషల్‌మీడియాలో వైరల్‌గామారింది..

## ఓపెన్ ఫీల్డ్ మీడియా నిర్మాణ సంస్థ బంపర్ ఆఫర్

ఓపెన్ ఫీల్డ్ మీడియా నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న దహనం అనే సినిమా మార్చి రెండో వారంలో విడుదలకు సిద్ధమైంది.. ఒక నాలుగు దశాబ్దాల క్రితం జరిగిన కొన్ని యదార్థ సంఘటనలు ఆధారంగా నిర్మించబడిన ఈచిత్రం ఇప్పటికే ఆరు అంతర్జాతీయ ఫిల్మ్‌ఫేర్ అవార్డులను అందకుంది.. ఈచిత్రంలోని గరళం తాగినోడు గంగమ్మ మొగుడు అనే పాట పాట మంచి సాహిత్య విలువలతో ఆలోచింపజేసేలా ఉంది.. ఈ పాటను రిలీజ్ చేస్తూ పాడితే లక్ష, ఆడితే లక్ష మరియు తదుపరి



చిత్రంలో అవకాశం అనే పోటీని నిర్వహిస్తున్నట్టు నిర్మాత డాక్టర్ సతీష్ తెలిపారు. ఈ పాట ఒఎఫ్ఎం యూట్యూబ్ ఛానల్‌లో ఉంచటం జరిగింది.. ఈపాటను డౌన్‌లోడ్‌చేసుకుని తమదైన బాణీలో పాడి లేదామంచి డ్యాన్స్ కంపోజ్ చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉందన్నారు.. ఎవరి పోస్ట్‌కు ఎక్కువ వ్యూస్ వస్తే వారిని విజేతలుగా ప్రకటిస్తామన్నారు.. హైదరాబాద్ ఫిల్మ్‌ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో వివరాలు వెల్లడించారు.. ఫిబ్రవరి 28 వరకు పోటీ దారులు వారి పాటను పంపొచ్చని అన్నారు. కార్యక్రమంలో హీరో ఆదిత్యఓం. డైరెక్టర్ మూర్తిసాయి పాల్గొన్నారు.

## చెడ్డిగ్యాంగ్ తమాషా.. సంగతులు



అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి, శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాతగా, వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం చెడ్డి గ్యాంగ్ తమాషా. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ కానుంది.. ఈసినిమా టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ విడుదల చేశారు. నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, మా మూవీ టైటిల్ పోస్టర్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి, టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ , టీజర్‌ను దర్శకుడు నాగ్‌అశ్విన్ , ట్రైలర్‌ను హాస్యబ్రహ్మ బ్రహ్మానందం రిలీజ్ చేశారని తెలిపారు. టీజర్ ట్రైలర్‌తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. బిజినెస్ పరంగా కూడ చాలా హ్యాపీగా ఉన్నామన్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకన్న ఈసినిమాను ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

# వీళ్లు.. ఫోన్ మానేదెలా ?



ఎక్కువ సేపు ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికారాలు వాడటం అన్నది పిల్లలు అమ్మానాన్నల నుంచే నేర్చుకుంటారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల శారీరక, మానసిక అనారోగ్యాలు వస్తాయంటున్నారు. దాన్నుంచి వారిని ఎలా తప్పించాలో సూచిస్తున్నారు.

అనారోగ్య సమస్యలు... మొబైల్స్, కంప్యూటర్లు, టివిలతో ఇంటిల్లపాదీ ఎక్కువ సమయాన్ని గడుపుతున్నారు. తెరని నిరంతరాయంగా, ఏకాగ్రతతో చూడ్డం వల్ల తలనొప్పి, కళ్లు అలసిపోవడం, పొడారి పోవడం, ఎర్రబడి నీరు కారడం వంటివి మొదలవుతాయి. అవే నేత్ర సమస్యలుగా పరిణమిస్తున్నాయి. వీటి వెలుతురు వల్ల నిద్రలేమికి గురవుతున్నారు. వాటి ధ్యాసలో పడి వేళకు తినకపోవడం, లేదా పిజ్జా, బర్గర్ వంటి చిరుతిళ్లకు అలవడటంతో జీవక్రియలు అదుపు తప్పుతున్నాయి. తద్వారా వయోభేదం లేకుండా అధిక బరువు, మధుమేహం వంటి అనారోగ్యాలు వస్తున్నాయి. పెద్ద వారిని అనుసరిస్తూ పిల్లలు కూడా వీటి బారిన పడుతున్నారు.

జాగ్రత్తలు .. ఎక్కువ సేపు ఫోన్లు, కంప్యూటర్లు వాడే అమ్మానాన్నను చూసి పిల్లలూ అదే నేర్చుకుంటారు. పిల్లలు ఉన్నత లక్ష్యాలను సాధించాలని మీకుంటే మీరూ వారికి స్ఫూర్తినిచ్చేలా ప్రవర్తించాలి. పెద్దవాళ్లు వీలైనంత తక్కువ సమయాన్ని ఫోన్లు/గాడ్జెట్లకు కేటాయిస్తే చిన్నారులు కూడా అలాగే నడుచుకుంటారు. మారిన వృత్తి ఉద్యోగాల పరిస్థితుల వల్ల పరికరాల వినియోగం పెరిగింది. కానీ అది కాలక్షేపం కాదని పిల్లలకు అర్థం అయ్యేలా చెప్పాలి. మిగిలిన పనులకు నియమిత సమయమంటూ నిర్దేశించుకుంటే పిల్లలనూ అదే మార్గంలో నడిపించొచ్చు. మీతోపాటు నడకకో వ్యాయామాలకో తీసుకెళ్లడం, కథలు చెప్పడం, మంచి మంచి పుస్తకాలను చదివి వినిపిస్తూ, ఆడించడం చేయాలి. పిల్లలతో సమయం గడపాలి. అలా వారి దృష్టి మళ్లించగలిగితే అలవాట్లూ మారతాయి. ❑

# మురికివాడల మహిళలకు ఆరోగ్య పాఠాలు..

చిన్న వయసులోనే పెళ్లి.. ఆ వెంటనే పిల్లలు..అయినా జీవితం హాయిగానే సాగుతున్నా.. ఏళ్లు గడిచేకొద్దీ ఏదో కోల్పోతున్నాననే భావన ఆమెను తొలిచేసేది. అందుకే మూడు పదుల వయసులో మళ్లీ చదువు మొదలు పెట్టారామె.ప్రయోగానీ ఔపోసన పట్టారు అయినా సంతృప్తి కలుగలేదు. తన విద్య నలుగురికీ ఉపయోగపడాలనుకున్నారు. మురికివాడల మహిళలకు ఆరోగ్య పాఠాలు చెబుతూ, పోషక ఆహారాన్ని అందిస్తున్నారు. ఆమే హనుమకొండకు చెందిన కంచేటి శోభారాణి.



ఆస్తులు పోతే తిరిగి సంపాదించుకోవచ్చు. ఆరోగ్యం పోతే తిరిగి రాదు. డబ్బున్న వాళ్లైతే చికిత్సలు చేయించుకుంటారు. మరి పేదలు? దీనికి పరిష్కారం.. వారిలో ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించడం. ఈ ఆలోచనలే నన్ను యోగా గురువుగా మార్చాయి. సేవా మార్గం పట్టించాయి. మాది వరంగల్ జిల్లా సంగెం మండలం గాంధీనగర్. 17 ఏళ్లకే పెళ్లిచేశారు. పదేళ్లు ఊళ్లోనే వ్యవసాయం చేశాం. ఇద్దరమ్మాయిలు. వాళ్ల చదువుల కోసం హనుమకొండకు వచ్చేశాం. మా వారు వెంకటేశ్వరరావు, వ్యాపారి, పిల్లలు కాస్త పెద్ద చదువులకు వచ్చే వరకూ తీరిక లేకుండా గడిచిపోయింది. తర్వాత జీవితం అంటే ఇంతేనా? పెళ్లి, పిల్లలు, ఇల్లు, నా పాత్ర ఇంత వరకే పరిమితమా? అని అనిపించేది. ఇంకా ఏదో చేయాలని ఆరాటపడేదాన్ని. అందుకే 30 ఏళ్ల వయసులో ఓపెన్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ, తర్వాత ఎమ్మే చేశా. అప్పుడు నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. తర్వాత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా నేర్చుకున్నా.

**మార్పు కోసం..** ఎప్పుడూ మన గురించి మనం ఆలోచించుకోవడమే కాదు.. చుట్టూ ఉన్న వారినీ పట్టించుకోవాలనే తత్వం నాది. అందుకే 'ఏకం', 'లోక' వంటి స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేయడం మొదలుపెట్టా. అందులో భాగంగా ఓ మురికివాడకు వెళ్తే అక్కడి మహిళలు శారీరంగా, మానసికంగా ఎంత బలహీనంగా ఉన్నారో అర్థమయ్యింది. ఇలాంటి వారికోసం ప్రత్యేకంగా ఏదైనా చేయాలనుకున్నా. 'ప్రేరణ' సంస్థతో కలిసి వారికి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించా. నేరుగా ఉపన్యాసం ఇచ్చినట్లు చెబితే వినరు. అందుకే కొన్ని మీడియోలు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్ తయారు చేశాం. వాటి సాయంతో ఎడ్యూ అండ్ ఎంటర్‌టైన్ పేరుతో శారీరక, మానసిక ఆరోగ్యంపై తరగతులు నిర్వహిస్తున్నాం. వారికి యోగా, ధ్యానం కూడా నేర్పిస్తున్నా. ఇలా ఓరుగల్లు నగరంలోని అంబేద్కర్‌నగర్, సూర్జిత్‌నగర్, శాయంపేట.. ఇలా ఇప్పటికి 50 మురికి వాడల్లోని వేల మంది మహిళలకు యోగా నేర్పించడంతో పాటు తినడానికి కొన్నాళ్ల పౌష్టికాహారాన్ని అందిస్తున్నా. ఇలా ప్రతి మురికివాడలోనూ ప్రతి నెలా మూడేసి రోజులు చేస్తున్నాం. వీళ్లకి కుటుంబ పోషణే పెద్ద సమస్య. మరి యోగా, ధాన్యం చేస్తారా అంటే.. ఒకేసారి అలవాటు కాదు. ముందు ఆరోగ్యం, ఆహారంపై అవగాహన కలుగుతుంది. మెల్లగా చేయడం ప్రారంభిస్తారు. ఇప్పుడిప్పుడే మార్పు కనిపిస్తోంది. శుభ్రంగా ఉంటున్నారు. పోషక విలువల పట్ల కాస్తో కూస్తో అవగాహన కలగడంతో ఉన్నంతలో మంచి ఆహారం తింటున్నారు. పిల్లలనూ క్రమం తప్పకుండా బడికి పంపిస్తున్నారు. నా కార్యక్రమాల గురించి వెళ్లలేను కాబట్టి ఓ ఏడాది పబ్లిక్‌గార్డెన్స్‌లో మహిళలకు ఉచితంగా యోగా, ధాన్యం నేర్పాను. కాలేజీ విద్యార్థులకూ, జువైనల్ హోంలోని బాలలకూ కౌన్సెలింగ్ కూడా నిర్వహిస్తున్నా. మా పెద్దమ్మాయి రవళి అమెరికాలో ఎం.ఎస్ చదివి అక్కడే ఉద్యోగం చేస్తోంది. చిన్నమ్మాయి రష్మిత ఉస్మానియాలో హౌస్‌సర్జన్. నేను సంతోషంగా ఉంటే చాలదు.. నలుగురూ బాగుండాలన్న తపనతో చేస్తోన్న ఈ పనులకు మించిన సంతృప్తి ఏముంటుంది. అందుకే నా సేవల్ని మరింత విస్తరించాలని అనుకుంటున్నా. ❑

# బ్యూటీ ప్రయోగాలతో..



ఏ రంగు చర్మం ఉన్న వారైనా కొన్ని చిట్కాలు పాటిస్తే అందం రెట్టింపవుతుంది. వంటింట్లో చేసే చిన్న చిన్న బ్యూటీ ప్రయోగాలే చర్మాన్ని నిగనిగలాడేలా చేస్తాయి. పైగా రసాయనాల బాధ కూడా ఉండదు. ఎలాగో చూద్దాం..

- మేడిపండు, కొబ్బరినూనె మిశ్రమాన్ని పెదవులపై రాసుకుంటే బాగా మెరుస్తాయి. అంతేకాదు ఏ కాలమైనా పెదవులు పగలవు.
- పొడి చర్మం ఉన్నవాళ్లు ఉదయం లేచిన వెంటనే కొబ్బరినీళ్లు తాగితే పుచ్చకాయ, కమలాఫలం, ఆవకాడో వంటి పండ్లు తింటే చర్మానికి కావలసినంత నీరు అందుతుంది.
- బొప్పాయి మాస్క్ చర్మం మీది మృతకణాలను పోగొట్టి చర్మాన్ని రింత మెరిపిస్తుంది. పావు కప్పు బొప్పాయి గుజ్జు లేదా బొప్పాయి ముక్కలకు టేబుల్ స్పూన్ తాజా పైనాపిల్ గుజ్జు కలిపి మెత్తగా చేసి ముఖానికి రాసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీళ్లతో ముఖం కడుక్కోవాలి. ఇలా చేస్తే చర్మం మృదువుగా తయారవుతుంది.
- చక్కెర వినియోగాన్ని తగ్గిస్తే చర్మం పట్టులా మృదువుగా ఉంటుంది.
- చక్కెర వినియోగాన్ని తగ్గిస్తే చర్మం మృదువుగా తయారవుతుంది. డైట్ నుంచి పది రోజులపాటు చక్కెరను దూరం పెడితే చర్మ సౌందర్యం రెట్టింపవుతుంది.
- చర్మానికి బాదం నూనె రాస్తే ఎంతో పరిశుభ్రంగా ఉంటుంది.
- సూక్ష్మ పోషకపదార్థాలు, తృణధాన్యాలను నిత్యం తీసుకుంటే చర్మం సహజసిద్ధమైన మెరుపులు చిందిస్తుంది.
- గ్రీన్ టిని టోనర్‌గా వాడడం వల్ల కాంతి విహీనంగా ఉన్న చర్మం మెరుపులీనుతుంది.
- పాలిపోయినట్టుగా ఉన్న చర్మంపై ఛమోమిలి టీ ఐస్ క్యూబ్స్‌తో రాస్తే తాజాగా మారుతుంది. ❑

# ఈ దువ్వెనతో పేలు మాయం

బడికి వెళ్లే పిల్లలను ఆదివారం. సెలవు రోజుల్లో ముందు కూర్చోబెట్టుకుని పేలు చూడటం, పేల దువ్వెనతో దూయటం చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ కనిపించే దృశ్యమే. సాధారణంగా కొంతమంది చిన్నారులు, మహిళలు తల్లో పేలతో ఇబ్బందులు పడుతుంటారు. ఇవి ఒక పట్టాన వదలవు. పేల దువ్వెనతో దువ్వినప్పుడు కాస్త తగ్గుతాయి కానీ, వాటి గుడ్ల మళ్లీ కొన్ని రోజులకే పేలుగా మారతాయి. వీటిని పూర్తిగా నిర్మూలించడానికి మార్కెటర్‌లో షాంపూలు లభ్యమవుతున్నా వాటి వల్ల దుష్ప్రభావాలూ ఉంటాయి. వీటన్నింటనీ పూర్తి తొలగిస్తుందీ పరికరం. వి-కోంబ్ పిలుస్తారు. సాంకేతికంగా అభివృద్ధి చేసిన ఈ కొత్తరకం పేన్ల దువ్వెన పేలు, వాటి గుడ్లు.. అన్నింటిని తీసేస్తుంది. దీన్ని పిల్లలు, మహిళలు.. అందరూ సులవుగా వాడుకోవచ్చు. రీయూజబుల్ కూడా. దువ్వెనలా ఉండే దీనిని స్టెయిన్‌లెస్ స్టీల్ పళ్లుంటాయి. వీటి సాయంతో పేలు, వాటి గుడ్లను పూర్తి తీసేయొచ్చు. చూడటానికి ట్రిమ్మర్‌లా ఉంటుంది. ఈ దువ్వెన దూసిన పేలన్నీ ఫిల్టర్‌లోకి వెళ్లిపోతాయి. ఆ తర్వాత వీటిని తీసేసి కిట్‌ను శుభ్రం చేసి పెట్టుకుంటే సరి. కాస్త ధర ఎక్కువనిపించి నా పేల ఇబ్బందితో పోల్చుకుంటే అధికంగా అనిపించదు. మీరూ ఈ ఇబ్బందితో బాధపడు తుంటే ఓ సారి చూసేయండి మరి.. ❑



# అందంగా..సౌఖ్యంగా..

నాలుగు జీన్సులుండే చాలు



బిందాస్‌గా బతికేయొచ్చు.. అవి గనుక స్కిన్నీ జీన్స్ అయితే ఇక చెప్పాల్సిందేముంది. ఓహో గ్లామర్ క్వీన్స్‌మే. అంటున్నారు ఈ తరం అమ్మాయిలు. ఇంతకీ స్కిన్నీ జీన్స్ ప్రత్యేకత ఏంటంటే వదులు గా ఉండవు. ముడతలు పడవు. కాళ్లకు అతికినట్టుగా ఉండి సొగసును పెంచు తాయి. స్కిన్నీ జీన్స్‌కు చాలానే పేర్లున్నాయండోయ్! స్లిమ్ ఫిట్ ప్యాంట్లు, డ్రెయిన్‌పైప్స్, స్టవ్‌పైప్స్, సిగరెట్ ప్యాంట్స్, పెన్సిల్ ప్యాంట్స్, టైట్ ప్యాంట్స్, టైట్ ప్యాంట్స్, స్కిన్నీస్.. ఇలా ఎవరికి నచ్చినట్టు వాళ్లు పిల్చుకుంటు న్నారు. వీటికి కింద వైపు వెడల్పు తక్కువ. అందు వల్ల వేసుకునేటప్పుడు ఇబ్బంది లేకుండా పాదాల దగ్గర జిప్పర్స్ పెడుతున్నారు. స్ట్రెచ్ డెనిమ్ క్లాత్ కనుక సాగే గుణంతో ధరించినప్పుడు సౌకర్యంగా ఉంటుంది. స్కిన్నీస్ మీద స్టైలిష్ వెస్ట్రన్ టాప్స్, ట్రెడిషనల్ కుర్తీలు ఏది వేసినా అదుర్స్. అందుకే పిల్లలూ పెద్దలూ కూడా వీటి పట్ల మక్కువ చూపిస్తున్నారు. ఆఫీస్‌వేర్ గానూ, పార్టీవేర్ గానూ కూడా మన్ననలు అందుకుంటు న్నాయి. సింపుల్‌గా ఉంటూ నే సూపర్ అనిపిచడం, అందుబాటు ధరలో దొరుకుతూ ఆకర్ష ణీయం గా కనిపించడం వీటి ప్రత్యేకత. ఒక మాటలో చెప్పాలంటే కంఫర్ట్‌కి ఇంకో పేరు స్కిన్నీ జీన్స్ ❑

# బరువు తగ్గేందుకు చిట్కాలు



ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఉదయం వెళ్తే సాయంత్రం వరకు ఆఫీసులో కుస్తీ పడుతూ పని భారంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ తీరిక లేని జీవితంలో సమయానికి తినక పోవడం, జంక్ ఫుడ్ తినడం లాంటివి చేస్తున్నారు. ఫలితంగా నేటి యువతలో చాలా మంది స్థూలకాయులుగా మారుతున్నారు. మళ్లీ ఆ చెడు కొవ్వును కరిగించేందుకుజిమ్‌లో ఆప సోపాలు పడుతున్నారు. అవును ఇది నిజమే.. తగ్గేందుకు కొన్ని చిట్కాలు..

**రోజూ వ్యాయామం చేయాలి :** వ్యాయామానికి ఒక్కరోజు కూడా విరామం ఇవ్వ కూడదు. ఎందుకంటే చెమట చిందిస్తేనే మీరనుకున్నది సాధించగలరు. క్రమశిక్షణగా జిమ్‌కు వెళ్తూ కసరత్తులు చేయడం ద్వారా క్రమంగా బరువు తగ్గుతారు. మీ మనసులో ఫిట్ నెస్ అనేది ముందు వరుసలో ఉండాలి.

**వారానికి సరిపడా డైట్ ఛార్ట్ పెట్టుకోండి :** సరైన సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలి. పోషకాలుండే ఆహారమేంటో పక్కాగా వారానికిసరిపడా ఛార్ట్‌ను తయారు చేసుకోవాలి. అందుకు సరిపడా ముడి సురుకులను వారానికి సరిపడా తెచ్చుకుంటే మంచిది.

**కోరికలను నియంత్రించు కోండి :** ఆకలిని పూర్తిగా నియంత్రించుకో మనిచెప్పం.మీ కిష్టమైన జంక్ ఫుడ్, కొలెస్ట్రాల్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తినే సమయంలో కొంచెం కోరికలు కంట్రోల్ చేసుకోండి. అన్నిసార్లూ అవే తినే బదులు కొన్నిసార్లు తింటే చాలు అని అనుకొని మిమ్మల్ని మీరు స్థిమిత పరచుకోండి.

**మీకు మీరు బహుమతి ఇచ్చుకోండి :** మీరు ఏదైనా కోరుకుంటే దాన్ని మీకు మీరు బహుమతిగా ఇచ్చుకోండి. మీకు నచ్చిన దుస్తులు లేదా ఎక్స్ బాక్స్ మిషన్నుకొనుక్కోండి. అయితే ఈ విధంగా ఎప్పుడు చేయాలంటే మీ శరీరంలో బరువు తగ్గినట్లు మీకు అనిపిం చినపుడు మాత్రమే చేయండి. అప్పుడే మీకు ప్రేరణ కలుగుతుంది.

**రాత్రి త్వరగా తినండి:** ఎంతో మంది నిపుణులు మొదటగా చెప్పేది రాత్రుళ్లు త్వరగా తినమని. అంతేకాకుండా త్వరగా నిద్రించాలని కూడా చెబుతారు. అవును డిన్నర్‌ను త్వరగా పూర్తిచేస్తే జీర్ణం త్వరగా అవుతుంది. అంతేకాకుండా రాత్రుళ్లు మంచి నిద్ర కూడా పడుతుంది.

**ఉదయాన్నే ఇలా చేయండి :** దయాన్నే చేయాల్సిన మొదటి పని వేడి నీటిలో నిమ్మరసం కలిపి ఆ ద్రావణాన్ని తాగడం అలవర్చుకోండి ఇది జీవక్రియ ను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే కాఫీకి దూరంగా ఉంటే మంచిది. ❑

# అయ్యప్ప జననం

చైత్రమాసము, ఉత్తరా నక్షత్రం, చతుర్దశి- సోమవారంనాడు జన్మించారు. జ్యోతి రూపంగా అంర్థానమయిన రోజు-మకరసంక్రాంతి క్షీరసాగరమదనం అనంతరం దేవతలకు, రాక్షసుకలు అమృతం పంచేందుకు విష్ణువు మోహినిగా అవతారం ధరించి కార్యం నిర్వహిస్తాడు. తరువాత అదేరూపంలో విహరిస్తున్న మోహిని చూసి శివుడు ఆమె పట్ల ఆకర్షింపబడతాడు. వారి కలయికతో శివకేశవుల తేజస్సుతో ధనుర్మాసము, 30వ రోజు శనివారం , పంచమి తిథి, ఉత్తారా నక్షత్రం వృశ్చికా లగ్నమందు అయ్యప్ప జన్మించాడు. ఇతడు శైవులకు, వైష్ణవులకు ఆరాధ్య దైవం. తండ్రియూజ జగత్పత్తి అజ్ఞ ప్రకారము పంపా సరోవర తీరప్రాంతంలో మెడలో మణిమాలతో శిశురూపంలో అవతరించాడు. ధర్మశాస్త్ర, అయ్యప్పస్వామి ధర్మప్రవర్తన, దర్మనిష్ఠ లోకానికి ఆశ్చర్యాన్ని కలిగించింది. తన భక్తులు ఏయే ధర్మాలని పాటించాలో, ఏ నియమనిష్ఠలతో వుండాలో కిన్ని మార్గదర్శక సూత్రాలను ప్రతిపాదించారు. అప్పటి నుండి ఆయన 'ధర్మశాస్త్ర'గా ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. అందకే ఆయనకి 'ధర్మశాస్త్ర' అనే పేరు కూడా ఉంది. అదే సమయంలో దైవ ప్రేరణవలన వేట నిమిత్తం అటుగా వస్తాడు. పందళ దేశాదేశుడు. గొప్ప శివభక్తుడు అయిన రాజశేఖరరుడు. సంతానం లేక అల్లాడిపోతున్న తనను కరుణించి ఈశ్వరుడే ఆ శిశువును ప్రసాదించాడని తలంచిన రాజశేఖరుడు ఆనందంతో ఆ బిడ్డను అంతఃపురమునకు తీసుకువెళ్తాడు. ఆ శిశువును చూసి అతని రాణి కూడా ఎంతగానో ఆనందిస్తుంది. అయ్యప్ప అంతఃపురంలో అడుగుపెట్టిన వేళా విశేషము వలన ఏడాది తిరిగే సరికి రాజశేఖరుని భార్య మగబిడ్డను ప్రసవిస్తుంది. మణికంఠుని సాత్విక గుణాలవల్ల కొందరు 'అయ్యా అని మరికొందరు' అప్పా అని మరికొందరు రెండు పేర్లూ కలిపి 'అయ్యప్ప' అని పిలిచేవారు. తగిన వయసురాగానే మహారాజు కొడుకుల్దిర్నీ గురుకులానికి పంపిస్తాడు. రాజ గురువు అయ్యప్పను అవతారపురుషునిగా గుర్తిస్తాడు. అయినా అయ్యప్ప కోరిక మేరకు కాదనలేక అరణ్య ప్రయాణానికి కావలసిన సామాగ్రిని సిద్ధం చేయిస్తాడు. గురుకులంలో విద్యసభ్యసించి వెనుకకు వచ్చిన అయ్యప్పకు రాజ్యపట్టాభిషేకం జరపాలని అను కుంటాడు తండ్రి, తల్లికి అది ఇష్టం లేక తలనొప్పి అని నాటకమాడి వైద్యులతో వ్యాధి తగ్గుటకు పులిపాలు కావాలని చెప్పి స్తుంది. నేవెళ్ళీ తీసుకు వస్తానని చెప్పి బయలుదేరు తాడు అయ్యప్ప. ❑

ఆధ్యాత్మికం

# పోషకాల రాజ్మాతో వెరైటీలు

## రాజ్మా సూప్



**కావలసిన పదార్థాలు:** రాజ్మా గింజలు -ఒక కప్పు, సన్నగా తరిగిన ఉల్లిముక్కలు -పావుకప్పు,పచ్చిమిర్చి తరుగు-ఒక టేబుల్ స్పూన్,వెల్లుల్లి పేస్ట్-ఒక టీ స్పూన్, టమాటా పేస్ట్- పావు కప్పు,నూనె- రెండు టీ స్పూన్లు,ఉప్పు- తగినంత

**తయారు చేసే విధానం:** రాజ్మా గింజలను 6 గంటల పాటు నానబెట్టండి. తర్వాత తగినన్ని నీళ్ల జతచేసి ప్రెషర్ కుక్కర్లో మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించండి. ఉడికిన రాజా ్మను మిక్సీలో వేసి కచ్చాపచ్చాగా గ్రైండ్ చేయండి. ఒక గిన్నెలో నూనె వేడిచేసి ఉల్లిముక్కలు, పచ్చిమిచ్చి తరుగు, వెల్లుల్లి పేస్ట్ వేసి వేగించండి. రెండు నిమిషాల తర్వాత టమాటా పేస్ట్ కలపండి. టమాటా పచ్చివాసన పోయాక రాజ్మాపేస్ట్, ఉప్పు కలిపి మరో ఐదు నిమిషాలు ఉడికించండి. సూప్ వడ్డించినప్పుడు పైన కొద్దిగా తరిగిన చీజ్ లేదా క్రీమ్ వేసి సర్వ్ చేయవచ్చు.

## రాజ్మా టిక్కీ

**కావలసిన పదార్థాలు:** ఉడికించిన రాజ్మా-ఒక కప్పు, ఉడికించిన బంగాళాదుంప-చిన్నది,కార్న్ ఫ్లోర్- రెండు టీ స్పూన్లు, పచ్చిమిర్చి తరుగు- ఒక టేబుల్ స్పూన్, చాట్ మసాలా- 1/2టీ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్- ఒక టీ స్పూన్, ఉప్పు- రుచికి సరిపడా, నూనె- తగినంత.

**తయారుచేసే విధానం:** ఉడికించిన రాజ్మా, బంగాళదుంప మెదిపి ముద్దగా చేసి రెండూ కలపండి. ఈ మిశ్రమానికి పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, చాట్ మసాలా, కార్న్‌ఫ్లోర్ కలిపి చిన్నచిన్న టిక్కీలుగా చేయండి. పెనంలో కొద్దిగా నూనె వేసి టిక్కీలు ఒకదాని పక్కనొకటి ఉంచి రెండు వైపులా కాల్చండి. వీటిని వేడివేడిగా ఉన్నప్పుడే టమాటా సాస్‌తో గానీ స్వీట్ చట్నీతో గానీ తీసుకుంటే బాగుంటుంది. టిక్కీలు పెనంపై కాకుండా డీప్‌ఫ్రై కూడా చేసుకోవచ్చు. లేదా, ఒవెన్లో కూడా బేక్ చేసుకోవచ్చు. ❑



# పులిగోరు లాకెట్ నగలు

**పులిగోరు** మెడలో వేసుకోవడం అనేది కొత్త విషయమేం కాదు. బంగారంలో పులిగోరును పొదిగి లాకెట్ రూపంలో మెళ్లో వేసుకోవడం తరాల నుంచీ చూస్తున్నదీ. మొద ట్లో జమీందార్ల లాంటివాళ్లు వీటిని ధరించినా తర్వాత తర్వాత అబ్బాయిలందరి గొలుసు



లకూ సొంపుగా వేలాడాయి. అయితే, వజ్రరత్న వైఢూర్యాల జిలుగులన్నీ ఉన్నాయి కానీ మెడకు హుందా తనాన్ని తెచ్చిపెట్టే పులి గోరు మాత్రం మన నగల్లోకి ఎందుకు చేరకూడదు, ఆ అందాన్ని కూడా మా సౌందర్యానికి ఎందుకు జోడించకూడదు. అన్న అతివల ఆలోచనే అంకురంలా సరికొత్త నగల ట్రెండ్‌కి తెరతీశారు నగల డిజైనర్లు. అందుకే, ఇప్పుడు 'పులిగోరు మోడల్ నగలున్నాయా' అని జ్యువెలరీ షాపుల్లో ఆడవాళ్లు ఆరా తీసేంత అందంగా సరికొత్త రకాలు వస్తున్నాయి. అప్పట్లో పులిగోలి వేసుకుంటే హుందాతనానికీ, అంతస్తుకీ గుర్తుగా భావించేవారు.



ఇప్పుడు మాత్రం అలాంటి నగలు వేసుకున్న అమ్మాయి లు కనిపిస్తే ట్రెండ్ ఫాలోవర్ అని గుర్తుపట్టాలి. ఎప్పటికప్పుడు మారిపోయే ఫ్యాషన్లు ఆడవాళ్లను ఆకట్టుకున్నంతగా ఎవరినీ ఆకట్టుకో లేవు. అంతేకాదు వాటిని అమ్మాయిలు ఫాలో అయినంతగా ఇంకెవరూ ఫాలో అవలేరు కూడా. అప్పట్లో పులిగోరు లాకెట్ అనగానే రెండు గోళ్లు అటూఇటూ తిరిగి ఉండి మధ్యలో బంగారంతో కనిపించేది. అవేగోళ్లు, అడవాళ్ల నగల్లోకి చేరి పోయేసరికి వాటి చుట్టూ కూడా తీగలూ పూలు పచ్చలూ, కెంపులూ, వజ్రాలూ, సీజెడ్‌లూ ఇలా రంగు రంగుల సౌత్‌సీ ముత్యాలూ జోడవుతున్నాయి. మొత్తానికి పులిగోరు అచ్చంగా అమ్మాయి ల ఆభరణమే అనేంత అర చేయంత ఉండే వాటిదాకా రకరకాల లాకెట్లు వీటితో చెయిన్ల లోనూ ఈ తరహావి



వాడుతున్నారు. ఇక అచ్చంగా తయారవుతు న్నాయి. హారాల్లోనూ, లాంగ్ చెయిన్లలోనూ ఈ తరహావి వాడుతున్నారు.ఇక అచ్చంగా తయారవు తున్నాయి. హారాల్లోనూ ఇవి దర్శనమిస్తున్నాయి. మొత్తాని కి అతివ అలంకారం లోకి పులిగోరు రూపంలో కొంగొత్త సొగసులు అమరాయి. ఇక నుంచీ ఒక కెంపుల నెక్లె స్సూ, ఒక పచ్చల దండా, ఒక పులిగోరు హారం..అం టూ మగువలు తమ ఆభరణాల చిట్టాలో దీన్ని చేర్చేసుకో బోతున్నారన్నమాట. ❑

ఆట

# భారత్ స్పిన్నర్ల ధాటికి కివీస్‌కు వణుకు



## 99 పరుగులకే ఆలౌట్ అయిన న్యూజిలాండ్‌జట్టు

### ఆరు వికెట్ల తేడాతో భారత్ విక్టరీ

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్‌యాదవ్

**లక్నో:** న్యూజిలాండ్‌తోజరిగిన కీలక రెండో టి20 మ్యాచ్‌లో ఆదివారం భారత బౌలర్లు ఈసారి సత్తాచూపించారు. న్యూజిలాండ్ బ్యాటర్లు మొత్తంచేతులెత్తేసారు. భారత్ స్పిన్ ఉచ్చులో చిక్కుకుని విలవిలలాడారు. దాంతోముందుగా బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 99 పరుగులు మాత్రమేచేసి చెత్తరికార్డు తమపేరిట రాసుకుంది. టి20 ఫార్మాట్‌లో న్యూజిలాండ్‌కు ఇది అతితక్కువ స్కోరు. న్యూజిలాండ్ బ్యాటర్లలో కెప్టెన్ మిచేల్‌శాంట్నర్ 19 నాటౌట్‌గా నిలిచాడు. ఒక్కడే టాప్‌స్కోరరుగా నిలిచాడు. భారత బౌలర్లలో అర్షదీప్‌సింగ్ రెండు వికెట్లు తీయగా హార్థిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, యుజ్వేంద్రచాహల్, దీపక్‌హుడా, కుల్దీప్‌యాదవ్ తలోవికెట్‌తీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. పిచ్‌స్పిన్‌కు అనుకూలంగా ఉండటంతో రెండో ఓవర్‌లోనే స్పిన్నర్‌ను రంగంలోకి దింపిన హార్థిక్ పాండ్యా ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో డేంజరస్‌ఫిన్ అలెన్‌ను యుజ్వేంద్రచాహల్ క్లీన్‌బౌల్డ్‌చేయగా మరుసటిఓవర్‌లో సుందర్‌సూపర్‌ఫామ్‌లో ఉన్న డెవాన్‌కాన్వే 11 పరుగులకే క్యాచౌట్‌గా క్రీజును వీడేలాచేసాడు. దాంతో పవర్‌ప్లేలో న్యూజిలాండ్ 2 వికెట్లనష్టానికి 33 పరుగులేచేసింది. పవర్‌ప్లే తర్వాత దీప్‌హుడా స్టన్నింగ్ డెలివరీతో గ్లేన్‌ఫిలిప్స్ ఐదు పరుగులకే క్లీన్‌బౌల్డ్‌చేసాడు. బౌండరీతో జోరుచూపించిన డారిల్ మిచెల్‌ను కుల్దీప్‌యాదవ్ సూపర్‌స్పిన్‌తో విడదీసాడు డారిల్‌మిచెల్‌ఙు ఎనిమిదిపరుగులవద్దనే ఔట్‌చేసాడు. ఈ వికెట్ ఈమ్యాచ్‌కే హైలైట్ అని చెప్పాలి. ఈక్రమంలో ఆత్మరక్షణగా ఆడిన చాప్‌మాన్ 14ను కుల్దీప్ సూపర్‌ఫీల్డింగ్‌తో రనౌట్‌చేసాడు. ఈక్రమంలో నిదానంగా ఆడుతున్న బ్రేస్‌వెల్ 14ను పాండ్యా పెవిలియన్‌చేర్చగా అర్షదీప్‌సింగ్ తన 18వ ఓవర్‌లో సోదీ ఒకటి, ఫెర్గూసన్ లను పరుగులులేకుండానే పెవిలియన్‌కు పంపించాడు. 19వ ఓవర్‌లో జకోబ్ బౌండరీబాదడంతో 11పరుగులురాగా చివరి ఓవర్‌ను కట్టడిగా వేసిన అర్షదీప్‌సింగ్ ఐదు పరుగులు మాత్రమే ఇచ్చి కివీస్‌ను స్వల్పస్కోరుకు పరిమితంచేసారు. ఈమ్యాచ్‌లో 13 ఓవర్లు వేసిన భారత స్పిన్నర్లు 55 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లుతీసారు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్‌యాదవ్ నిలిచాడు. రెండోమ్యాచ్ భారత్ విజయంతో టి20 సిరీస్ సమం అయింది. మూడో నిర్ణయాత్మక టి20 ఫిబ్రవరి ఒకటవ తేదీ అహ్మదాబాద్ వేదికగాజరుగుతుంది. 100 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగినభారత్ 17 పరుగు లవద్ద గిల్ వికెట్‌ను కోల్పోయింది. రాహుల్ త్రిపాఠితోకలిసి మరో ఓపెనర్ ఇషాన్‌కిషన్ 32 బంతుల్లో 19 పరుగులుచేసి మెరుగుపరిచాడు. కానీ జట్టు స్కోరు 46 పరుగులవద్ద ఇషాన్ రనౌట్ అయ్యాడు. కాసేపటికే ఇష్‌సోదీ బౌలింగ్‌లో రాహుల్‌త్రిపాఠి స్వీప్‌షాట్‌కు యత్నించి బౌండరీలైన్‌దగ్గరున్న గ్లెన్‌ఫిలిప్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ 10.4ఓవర్లలో 50 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. బ్రాస్‌వెల్‌వేసిన 13వ ఓవర్ చివరిబంతికి సూర్యకుమార్‌యాదవ్ ఇచ్చిన క్యాచ్‌ను ఫీల్డర్ అందుకోవడంలో విఫలం అయ్యాడు. గ్లెన్‌ఫిలిప్స్ వేసిన మరుసటి ఓవర్‌లోడ్రామా చోటుచేసుకుంది. సూర్య రివర్స్ స్వీప్‌షాట్‌ఆడేందుకు యత్నించి విఫలం కాగా న్యూజిలాండ్ ఫీల్డర్లు అప్పీలుచేసారు. కానీ సూర్య సింగిల్‌కోసం పరుగెత్తి నాన్‌స్ట్రయికర్ ఎండ్‌లో ఉన్న వాషింగ్టన్‌సుందర్ వారించాడు. కానీ సూర్యపరిగెత్తుకుంట రావడంతో సుందర్ తన వికెట్ వదిలేసుకున్నాడు. దీనంతో భారత్ 70 పరుగులవద్ద నాలుగోవికెట్‌నష్టపోయింది. తర్వాత సూర్య 31 బంతుల్లో 26 నాటౌట్, హార్థిక్20 బంతుల్లో 15 నాటౌట్‌గా నిలిచారు. ఎలాంటి రిస్క్‌లేకుండా ఇద్దరూ ఐదో వికెట్‌కు 31పరుగులు జోడించారు. ఇక చివరి రెండు ఓవర్లలో టీమిండియా విజయానికి 13 పరుగులు అవసరం అయ్యాయి. ఫెర్గుసన్ వేసిన 19వ ఓవర్‌లో హార్థిక్ బౌండరీ బాదాడు. 47 బంతులతర్వాత ఫోర్‌రావడం ఇదే తొలిసారి. చివరిలో టీమిండియా విజయానికి ఆరుపరుగులు కావాల్సి వచ్చింది. 193.వ ఓవర్‌లోసూర్య ఇచ్చిన రిటర్న్‌క్యాచ్‌ను బౌలర్ టిక్నర్ అందుకోలేకపోవడంతో సింగిల్‌వచ్చింది. దీనితో భారత్ విజయానికి 3 బంతుల్లో నాలుగుపరుగులు అవసరం అయ్యాయి. తర్వాత బంతికి సింగిల్‌రావడంతో రెండు బంతుల్లో మూడు పరుగులుగా మారింది. మిడాఫ్‌మీదుగా ఫోర్‌కొట్టిన సూర్య జట్టును గెలిపించాడు. ఈ మ్యాచ్‌లో సూర్య బాదిన ఏకైక బౌండరీ ఇదేకావడం గమనార్హం.



## అండర్19 మహిళల టి-20

# ప్రపంచకప్ విజేతగా భారత్

### 68 పరుగులకే కుప్పకూలిన ఇంగ్లండ్

### భారత్ ఉమన్ బౌలర్ల సంచలన ప్రదర్శన

**పోచెఫ్స్‌రూమ్:** అండర్19 మహిళల టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సంచలన ప్రదర్శనలతో టైటిల్‌దిశగా అడుగులు వేసింది. ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో భారత బౌలర్లు విజృంభించడంతో తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 17.4 ఓవర్లలో కేవలం 68 పరుగులకే కుప్పకూలింది. మ్యాచ్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్‌లో ఏడు వికెట్ల తేడాతో గెలిచి ప్రపంచకప్‌ను ముద్దాడారు. 14.1 ఓవర్లలోనే ఛేదించి విజయం సాధించారు. దీనితో మొట్టమొదటి అండర్19 టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టించింది. టిటాస్ సాధు, అర్చనాదేవి, పర్శవిచోప్రా తలో రెండు వికెట్లుతీసి ఇంగ్లండ్ వెన్ను విరిచేసారు. మన్నత్ కశ్యప్, షెపాలివర్మ, సోనమ్ యాదవ్ చెరోవికెట్‌తీసి తమ పాత్రలకు న్యాయంచేసారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో నియామ్ హోలాండ్ 10, ర్యానా మెక్‌డొనాల్డ్‌గే 19, అలెక్సా స్టోన్‌హౌస్ 11, సోఫీ స్మేల్ 11 మాత్రమే రెండంకెల స్కోరుచేసారు. అనంతరం సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన టీమిండియా కూడా ఆరంభంలోనే తడబడుతోంది. 3.4 ఓవర్లలోనే భారత జట్టు ఫామ్‌లో ఉన్న ఓపెనర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఐదు ఓవర్ల తర్వాత టీమిండియా స్కోరు 27/2గా ఉంది. షెపాలి వర్మ శ్వేత్‌సెహ్రావత్ ఐదు తక్కువస్కోర్లకే పవిలియన్‌చేరారు. తెలుగు అమ్మాయి గొంగడి త్రిషతో కలిసి మూడో నంబర్ బ్యాటర్ సైమ్యతివారి స్కోరుబోర్డును ముందుకుతీసుకెళ్లారు. పదిఓవర్లు ముగిసేసరికి రెండు వికెట్లనష్టానికి 48 పరుగులుచేసిన భారత్ విజయానికి చేరువయింది. ఆరంభంలో అప్రమత్తంగా బ్యాటింగ్‌చేసిన త్రిష జట్టును సురక్షిత స్థితిలో నిలిపాక బ్యాట్‌ఝుళిపించింది. 29 బంతుల్లో 24 పరుగులుచేసిన త్రిష విజయానికి మూడు పరుగుల దూరంలో ఔట్ అయింది. ప్రిశిత బసుతోకలిసి సౌమ్య తివారి 37 బంతుల్లో 24 నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌ను గెలిపించారు. ఇంగ్లండ్ జట్టులో హన్నా బేకర్, కెప్టెన్‌గ్రేస్ స్కీవెన్స్ తలోవికెట్‌తీసారు.

# ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా నొవాక్ జకోవిచ్



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా సెర్బియన్ టెన్నిస్‌స్టార్ నొవాక్ జకోవిచ్ నిలిచాడు. గ్రీస్‌కు చెందినమూడో సీడ్ సిట్సిపాస్‌తో ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో 6:3, 7:6, 7:6తేడాతో జకోవిచ్ వరుస సెట్లలో గెలుపొందాడు. దీనితో రికార్డుస్థాయిలో పదోసారి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను గెలుపొందాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సాధించిన ఆటగాడిగా రఫెల్ నాదల్(22) రికార్డును జకోవిచ్ సమం చేసాడు. ఆస్ట్రేలియాఓపెన్ గెలవడంద్వారా జోకర్‌మరోసారి టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకోనున్నాడు. మెల్‌బోర్న్‌లో జరిగిన ఫైనల్‌లో 35 ఏళ్ల జకోవిచ్ తన అనుభవాన్ని రంగరించి ఆడాడు. మూడోసెట్‌లోను ప్రత్యర్థిపై ఆధిక్యాన్ని కనబరిచాడు. 2021 ఫ్రెంచ్‌ఓపెన్‌ఫైనల్‌లో సిట్సిపాస్‌ను ఓడించిన జకోవిచ్ ఆస్ట్రేలియా ఓపెన్‌లోనూ అదేఫలితాన్ని పునరావృతంచేసాడు. దీనితో సిట్సిపాక్‌పై తన విజయాల రికార్డును జకోవిచ్ 11:2కు మార్చుకోగలిగాడు. ఆసీస్ ఓపెన్ ఫైనల్‌లో గెలవగానే జకోవిచ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లోజకోవిచ్‌వరుసగా 28 మ్యాచ్‌లు గెలుపొందాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్స్ గెలిచిన ఆటగాల్లపరంగాచూస్తే 22 టైటిళ్లతో నాదల్ తొలిస్థానంలో ఉన్నాడు. జకోవిచ్ ఇపుడు ఆతడినిసమం చేసాడు. రోజర్ ఫెదరర్ 20 గ్రాండ్‌స్లామ్ విజయాలతో మూడోస్థానంలో ఉన్నాడు. కరోనా వ్యాక్సిన్ వేయించుకోలేదన్న కారణంతోయుఎస్ ఓపెన్‌కు దూరం అయ్యాడు. కొవిడ్ వ్యాక్సిన్ వేయించుకుని జకోవిచ్‌ను అమెరికా దేశంలోకి అనుమతించలేదు. దాంతో తాను యుఎస్ ఓపెన్‌లో ఆడలేకపోతున్నట్లు జకోవిచ్ తెలిపాడు. జకోవిచ్ యుఎస్ ఓపెన్‌టైటిల్‌ఙు మూడుసార్లు గెలిచాడు. ఆరుసార్లు రన్నరప్‌గా నిలిచాడు.

# వన్డే ప్రపంచకప్ ఈ సారి భారత్‌దే

### బిసిసిఐ మాజీ ఛీఫ్ గంగూలీ ధీమా



**న్యూఢిల్లీ, జనవరి 29:** స్వదేశంలో ఈ ఏడాది జరగనున్న వన్డేప్రపంచకప్‌ను భారత్‌కచ్చితంగా గెలుచుకుంటుందని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అభిప్రాయ పడ్డారు. భారత జట్టుకు అన్ని విభాగాల్లో సమంగా ఉందని ప్రపంచకప్‌లోకూడా అదరగొడుతుందని గంగూలీ జోస్యం చెప్పాడు. కాగా 2013లోఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటినుంచి ఒక్క ఐసిసి టైటిల్‌ను కూడా టీమిం డియా సొంతంచేసుకోలేకపోయింది. ఈ క్రమంలో వన్డేప్ర పంచకప్‌ను గెలిచి పదేళ్లనిరీక్షణకు తెరదించాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ప్రపంచ క్రికెట్‌లో భారతజట్టు ఎప్పటికీ బలమైన జట్టుగానే ఉంటుంది. భారత్‌వద్ద ఎంతోమందిప్రతిభ ఉన్న ఆటగాళ్లు ఉన్నారు. ఎప్పటికీ టీమిండియా బలమైన జట్టుగారాదు. ప్రస్తుతం చాలామందిఆటగాళ్లకు ఆడేఅవకాశంకూడా రావడంలేదు. రాహుల్‌ద్రవిడ్, రోహిత్‌శర్మ, సెలక్టర్లకు నేను ఒకే సలహా ఇవ్వాల నిభావస్తున్నట్లు గంగూలీ చెప్పాడు. ప్రపంచ కప్‌వ రకూ అదే జట్టును కొనసాగించాలని, ప్రపంచకప్‌లాంటి మార్క్యూ ఇవెంట్‌లో ధైర్యంగా ఆడాలని, ట్రోఫీని గెలిచిన ఆటడినా ఫియర్‌లెస్‌క్రికెట్ కావాలని శుభ్‌మన్‌గిల్, రోహి త్‌శర్మ, విరాట్‌కోహ్లి, సూర్యకుమార్‌యాదవ్; హార్థిక్ పాం డ్యావంటిస్టార్ ఆటగాళ్లప్రస్తుతం భారత జట్టులో ఉన్నా రని, బుమ్రా జడేజా కూడా తిరిగి జట్టులో చేరుతున్నా రని కాబటి భారత జట్టుకు తిరుగుండదని గంగూలీ వెల్ల డించాడు. కాగా వన్డే, టి20ల్లో టీమిండియా నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# వచ్చే నెల నుంచి కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, జనవరి 29:** 2023 సంవత్సరం మొదటి నెల ముగియబోతోంది. ఆ తర్వాత కొత్త నెల కొత్త మార్పులతో ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి 1 నుంచి అనేక నియమాలు మార బోతున్నాయి. వీటి ప్రభావం సామాన్య ప్రజలపై కూడా ఉంటుంది. దీనితో పాటు ఆర్థిక మంత్రి




నిర్మలా సీతారామన్ కూడా ఇదే రోజు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇందులో అనేక ప్రకటనలు ఉండవచ్చు. కొన్ని నియమాలు కూడా మార వచ్చు. నివేదిక ప్రకారం జనవరి 31 నుంచి ట్రాఫిక్, ప్యాకేజింగ్, గేమింగ్, ఆదాయపు పన్ను శాఖ, వేతనానికి సంబంధించిన కొన్ని నిబంధనలు ప్రారంభమవుతాయి. ముందస్తుగా కొన్ని నిబంధనలు తెలుసుకోవడం ముఖ్యం. ఎందుకంటే ప్రతి నెల కొత్త క్తొ రూల్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు, వాహనాలు, ఆదాయానికి సంబంధించి ట్యాక్స్ విషయంలో నిబంధనలు మారుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ట్రాఫిక్ నిబంధనలు మరింత కఠినతరంకానున్నాయి. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు జరిమానాలు నేరుగా ఖాతా నుంచి తీసివేయబడతాయి. రూ.10వేల వరకు జరిమానా విధించవచ్చు. లేన్ వెలుపల డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ అయ్యే అవకాశం ఉంది. దీంతో వాహనదారుల జేబులకు చిల్లులుపడే అవకాశం ఉండడంతో పాటు కేసులు కూడా నమోదయ్యే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీ కోసం కొత్త నిబంధనలు ముసాయిదాను విడుదలచేసింది. ఈ కొత్త నిబంధనలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దీని ప్రకారం స్వీయ నియంత్రణ సంస్థతో నమోదు చేసుకున్న అన్ని ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు రిజిస్ట్రేషన్ సైన్ తప్పనిసరి. దీనితోపాటు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో నమోదు చేసుకోవడం కూడా అవసరం. గేమ్‌లో పాల్గొన్న గేమర్‌ల ఉపసంహరణలు, రీఫండ్‌లు, ఫీజుల గురించిన సమాచారం కూడా ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 నుంచి కొత్త ప్యాకే జింగ్ నిబంధనలుఅమలు చేయనుంది. కొత్త నిబంధనల వల్ల ప్రజలకు కూడా ప్రయోజనం ఉంటుంది. ఎడిబుల్ ఆయిల్, మైదా, బిస్కెట్లు, పాలు, నీళ్లు, బేబీ ఫుడ్, సిమెంట్ బ్యాగులు, డిటర్జెంట్లు, బ్రెడ్, పప్పులు, తృణ ధాన్యాలు వంటి 19 రకాల వస్తువుల ప్యాకింగ్‌పై సమాచారం అందించడం తప్పనిసరి. ఇందులో మూలం దేశం, తయారీ తేదీ, బరువు ఉంటాయి. జనవరి 31 తర్వాత ఆదాయపు పన్ను శాఖలోని అనేక నిబంధనలు మారవచ్చు. 2023-24 బడ్జెట్‌లో ప్రకటించవచ్చు. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80సి కింద ప్రభుత్వ పథకాలపై పన్నుమినహాయింపు సౌకర్యం అందుబాటులో ఉంది. ఇందులో కూడా మార్పులు ఉండ వచ్చు. 2014 సంవత్సరం నుంచి, మినహాయింపు గరిష్టపరిపతి రూ.1.5 లక్షలు. కానీ నివేదిక ప్రకారం, దీని పరిమితి రూ.2.5 లక్షల వరకు పెరుగుతుంది. ఇది కాకుండా, గృహరుణ మినహాయింపును కూడా పెంచాలని భావిస్తున్నారు. 2023బడ్జెట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త అందించనున్నట్లుతెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల జీతం ఫిట్‌మెంట్‌ఫ్యాక్టర్‌లో పెరుగుదలఉండవచ్చు. ప్రస్తుతం రూ.18వేలుగా ఉన్న కనీస వేతనం రూ. 26వేలకు పెంచ వచ్చు.

**ముంబై, జనవరి 29:** గత కొంత కాలంగా పెరుగుతూ వస్తున్న గోధుమల ధరను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ఇందులో భాగంగా క్వింటాల్ గోధుమలకు రూ.2,350 రిజర్వ్‌ధరతో పాటు రవాణా ఖర్చుతో పాటు ఫిబ్రవరి 1 నుంచి వారం ప్రకటించింది. ఈ గోధుమలతో చేసిన పిండిని కిలో రూ.29.50-30 కంటే ఎక్కువ ధరకు విక్రయించారు. ప్రస్తుతం కిలో పిండిధర రూ.36 -38గా ఉంది. ఈ కోణంలో చూస్తే పిండి రూ.6 నుంచి రూ.8 వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ 30లక్షల టన్నులలో ఎఫ్‌సిఐ 25 లక్షల టన్నుల గోధుమలను ఇ-వేలం ద్వారా పిండి మిల్లుల వంటి బల్క్ వినియోగదారులకు అమ్మనుంది. గోధుమలను పిండిగా మార్చేందుకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతా నిర్వహిస్తామని, మార్చి 15 వరకు కొనసాగుతుందని తెలిపారు. క్వింటాల్‌కు రూ.2,350 రిజర్వ్ ధరతో పాటు సరుకు రవాణా ఛార్జీలతో గోధుమలను అందిస్తామని చెప్పారు. మధ్యప్రదేశ్, పంజాబ్‌లలో సుమారు 5లక్షల టన్నులు,

## దిగిరానున్న గోధుమ పిండి ధర..

వారీ ఇ-వేలాన్ని ప్రారంభిస్తామని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) తెలిపింది. దీని కింద 25 లక్షల టన్నుల గోధుమలను బల్క్ వినియోగదారులకు విక్రయించాలని ఎఫ్‌సిఐ భావిస్తోంది. పెరుగుతున్న గోధుమలు, గోధుమ పిండి ధరలను నియంత్రించడానికి ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ కింద బహిరంగ మార్కెట్ లో తన బఫర్ స్టాక్ నుంచి మూడు మిలియన్‌టన్నుల గోధుమలను విక్రయిస్తామని ప్రభుత్వం



లకు 2లక్షల టన్నులు, ఇతర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు 3 లక్షల టన్నులు సబ్సిడీపై ఇవ్వనున్నారు. ఇలా తీసుకున్న వారు కిలో రూ.29.50 కంటే ఎక్కువ ధరకు విక్రయించకూడదు. నేడో రేపో టెండర్లు పూర్తవుతాయని, బుధవారం ఇ-వేలం నిర్వహిస్తామని ఎఫ్‌సిఐ చైర్మన్ తెలిపారు. ఫిబ్రవరి 1న తొలి వేలం

మహారాష్ట్రలో 4 లక్షల టన్నులు, రాజస్థాన్‌లో 2.5 లక్షల టన్నులు, బీహార్‌లో 1.55 లక్షల టన్నులు, పశ్చిమ బెంగాల్‌లో 1.25 లక్షల టన్నులు, హర్యానాలో లక్ష టన్నులు గోధుమలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. గోధుమలకు నిర్ణయించిన రిజర్వ్ ధర సముపార్జన ధరకు సమానమని, క్వింటాల్‌కు ఆర్థిక వ్యయం రూ.2,654 కంటే తక్కువగా ఉంటుందన్నారు.

# 19 సంస్థలకు సెబి ఝలక్

**ముంబై, జనవరి 29:** సుపీరియర్ ఫిన్‌లీస్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) షేర్లలో మోసపూరిత ట్రేడింగ్‌కు పాల్పడినందుకు కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి 19 సంస్థలను సెక్యూరిటీల మార్కెట్ నుంచి నిషేధించింది. చట్టవిరుద్ధంగా రూ.3.89 కోట్ల లాభాలను సొంతం చేసుకున్న విషయం సెబిదర్యాప్తు చేసింది. బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్‌లు, వాణిజ్య వివరాలు, కాల్ డేటా రికార్డులు, వాట్సాప్ చాట్‌లు, ఆడియో కాల్ రికార్డింగ్‌ల ఆధారంగా నిషేధం విధించింది. ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లు మొదట మార్కెట్ ప్లాట్‌ఫారమ్ నుంచి కొనుగోలు చేశారు. తర్వాత టెలిగ్రామ్ ఛానెల్‌లను నిర్వహించే వ్యక్తుల సహాయంతో, ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లను కొనుగోలు చేయాలని తప్పుడు ప్రచారం చేయించారు. ఇది నమ్మిన చాలా మంది ఎస్‌ఎఫ్‌ఎల్ షేర్లు కొనుగోలు చేశారు. దీంతో




స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. దీంతో వారు ప్రాఫిట్ బుక్ చేసుకున్నారని సెబి దర్యాప్తులో తేలింది. "మిలియన్ల మంది ప్రజలు ఉపయోగిస్తున్న టెలిగ్రామ్, వాట్సాప్ మొదలైన సోషల్ మీడియా మెసేజింగ్ అప్లికేషన్‌లనుఉపయోగించడం ద్వారా ఎవరైనా తప్పుడు ప్రచారం చేయడం వల్ల రిటైల్ పెట్టుబడిదారులు నష్టపోతారని సెబి పేర్కొంది. రెగ్యులేటర్, ప్రైమా ఫేసీ, 14 ఎంటిటీల ఖాతాలకు పెద్ద మొత్తంలో చట్టవిరుద్ధమైన లాభాలు వచ్చినట్లు సెబి కనుగొంది. మిగిలిన ఐదు ఎంటిటీలు వారి ట్రేడింగ్ ఖాతాలలో చట్టవిరుద్ధమైన లాభాలను పొందేందుకు వీలు కల్పించాయని తెలిపింది.

# వాణిజ్యం

**వాషింగ్టన్, జనవరి 29:** ఇప్పటి వరకు స్మార్ట్‌ఫోన్ల ద్వారా ఇంటర్‌నెట్‌లో ఏమైనా సమాచారం వెతకాలంటే డీఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా గూగుల్ ఉంటోంది. కానీ ఇప్పుడు ఏ సర్వీస్ ద్వారా సమాచారం శోధించాలనేది పూర్తిగా వినియోగదారుని ఐచ్ఛికం కానుంది. ప్రస్తుతం ఈ అవకాశం ఉన్నా, వినియోగించుకోవాలంటే సెట్టింగ్స్ లోపలికి వెళ్లి పలు మార్పులు చేయాల్సి ఉంది. గూగుల్ ఫే స్టోర్ ఇన్‌స్టాల్ చేయడానికి గూగుల్ మొబైల్ సర్వీసెస్ (జిఎంఎస్) లైసెన్స్ తప్పదు. ఇప్పటి

## గూగుల్ ఆండ్రాయిడ్ ఫోన్లలో మార్పులు

ఈ తరహా మార్పులను యూరప్ దేశాల్లో ఇప్పటికే గూగుల్ అమలుచేస్తోంది. ఈ మార్పు ద్వారా ఫోన్ తయారీదారులు ఆమోదించబడిన ఆండ్రాయిడ్ ఫోర్క్‌డ్ వెర్షన్‌లను రూపొందించే వెసులుబాటు లభిస్తుంది. తద్వారా భారత్‌లో స్థానికంగా తయారు చేయబడిన బార్‌ఒఎస్ ఇన్‌స్టాల్ చేసుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. అంటే ఆపరేటింగ్ సిస్టమ్స్ రూపొందించే మార్కెట్‌లో భారీ పోటీకి తెరతీసినట్లే. ఆండ్రాయిడ్ ఓపెన్ సోర్స్ అయినా, యాంటీ-ఫ్రాగ్మెంటేషన్ ఒప్పందాలు (ఎఎఫ్‌ఎ) అమలు చేయాలని గూగుల్ ఇప్పటి వరకు స్మార్ట్ ఫోన్ల తయారీదారులపై ఒత్తిడి తెచ్చేది. అంటే ఎఎఫ్‌ఎ మీద సంతకం చేస్తే గూగుల్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిందే. దేశంలోని స్మార్ట్‌ఫోన్ తయారీదారులు ఇప్పుడు వ్యక్తిగత గూగుల్ యాప్‌లకు లైసెన్స్ ఇవ్వగలరు. గతంలో జిమెయిల్, గూగుల్ మ్యాప్స్, నుంచి గంపగుత్తగా అనవసరమైన యాప్‌అన్నీ ఇన్‌స్టాల్ చేయకుండా, కావాల్సిన వాటికి మాత్రమే లైసెన్స్ ఇవ్వచ్చు. జిఎంఎస్ లైసెన్సింగ్ ఫీజు తగ్గడం వల్ల చౌక ధరలకే ఫోన్లను




అందించే అవకాశం లభిస్తుంది. యాప్ స్టోర్‌లో కొనుగోళ్లు చేసేటప్పుడు దేశంలోని వినియోగదారులు గూగుల్ పే కాకుండా ఇతర బిల్లింగ్ సిస్టమ్‌ను ఎంచుకోవడానికి గూగుల్ అనుమతిస్తుంది. లాభాల్లో ఎక్కువ వాటాను పొందేందుకు యాప్, గేమ్ డెవలపర్‌లకు ఇది ప్రయోజనం చేకూరుస్తుంది. సేవా రుసుమును మాత్రమే గూగుల్ వసూలు చేస్తుంది.

# హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలోనూ ఉద్యోగుల కోత!

**ముంబై, జనవరి 29:** దేశంలో అనేక కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే చాలా కంపెనీలు తమ ఉద్యోగాలను తొలగించగా, అదే దారిలో మరి కొన్ని కంపెనీలు వస్తున్నాయి. దానితో పాటు ఆ ఉద్యోగులకు మరో పెద్ద సమస్య రాబోతోంది. ఈ ఉద్యోగులను కంపెనీ అందించిన పర్సనల్ హెల్త్ కవరేజ్ ప్లాన్ ఇప్పుడు మూసివేసి అవకాశాలున్నాయి. ఉద్యోగం మానేసిన తర్వాత అటువంటి సమయంలో ఉద్యోగుల కోసం వ్యక్తిగత ఆరోగ్య కవరేజీ ప్రణాళిక గతంలో కంటే చాలా ముఖ్యమైనది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, షేర్‌చాట్, స్విగ్గితో సహా అనేక పెద్ద కంపెనీలలో తొలగింపులు జరుగుతున్నాయి. కంపెనీలు వేలాది మందిని ఉద్యోగాల నుంచి దూరం చేశాయి. మీడియా నివేదికల ప్రకారం, ఈ రిట్రెంచ్‌మెంట్‌లో తొలగించబడిన ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయారు. అలాగే యజమాని అందించే ఆరోగ్య బీమాను కూడా కోల్పోయారు. ఈ పరిస్థితులలో తొలగించబడిన ఉద్యోగులకు వ్యక్తిగత ఆరోగ్య కవరేజీ గతంలో కంటే చాలా ముఖ్యమైనదిగా మారింది. కరోనా మహమ్మారి కాలంలో ఆరోగ్య బీమా అనేది ముఖ్యమైనదిగా మారిపోయింది.




కోవిడ్ తర్వాత చాలా మంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకుంటున్నారు. ఇంతకుముందు వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీ సహాయంతో ఏదైనా తీవ్రమైన అనారోగ్యం లేదా ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు ఆర్థిక భద్రతను పొందుతారు. వ్యక్తిగత ఆరోగ్య బీమా అవసరం. వ్యక్తిగత ఆరోగ్య బీమా కవరేజీ లేకుండా ఏదైనా వైద్య ఖర్చుల భారాన్ని వారు స్వయంగా భరించాలి. మెటా, అమెజాన్, గూగుల్, ఐబిఎం, మైక్రోసాఫ్ట్ వంటి పలు టెక్ కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటించడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణంపై నలుగురిలో ముగ్గురు ఉద్యోగులు కోల్పోవాల్సి వస్తోందని నివేదికలు వెలువడుతున్నాయి. నలుగురు భారతీయులలో ముగ్గురు ఉద్యోగాలు కోల్పోతామనే భయంతో ఉన్నారు. ఇందులో ధనిక వర్గాల్లో 32 శాతం, 36-55 యేళ్లలోపు 30శాతం, జీత భత్యాల తరగతిలో 30శాతం ఉద్యోగాలున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.